



22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

శనివారం 18-07-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 103 రూ॥ 6.00

# “నిజాం” భయమే నిజమైందా




## ఈ నగరానికేమైంది కాకుల జాడ కరువైంది!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- నగరంలో కాకుల అలికిడి లేకుండా ఎందుకు పోతోంది.
- కాకుల గుంపు ఎందుకు కనిపించడం లేదు!
- హైదరాబాద్ లో కావు కావు అనే శబ్దం వినిపించడం లేదు.
- ఇళ్లపై కాకులు వాలడం లేదు.
- చెట్లమీద గూడులు పెట్టుకోవడం లేదు.
- కాకులు కనపడకుండా పోతున్నాయి!
- హైదరాబాద్ ను విడిచి దూరంగా ఎందుకు పారిపోతున్నాయి.
- ఒకప్పుడు పల్లె, పట్నం అనే తేడా పక్షుల్లో కనిపించేది కాదు.
- ఇప్పుడు పల్లెల్లో కూడా కాకులు అంతగా కనిపించడం లేదు.
- కాకి జాతి అంతరించి పోతుందా.
- జనావాసాల నుంచి కాకి దూరంగా పారిపోతుందా.
- జనం చుట్టూ కదలాడే కాకి కనిపించడం లేదు.
- గుడుల వద్ద విపరీతంగా కాకులు కనిపించేవి.




- త్వరలో కాకి సంతతి నగరానికి దూరంగాఔతుందని “నిజాం రాజు” గ్రహించారా?
- అందుకే “సలీమ్ అలీ”ని పిలిపించి పక్షి జాతుల మీద అధ్యయనం చేయించారా!
- నిజాం భయమే ఇప్పుడు నిజమైందా?
- హైదరాబాద్ లో పర్యావరణం దెబ్బతినిపోయిందా!

హైదరాబాద్, నేటిధాత్రి:

ఏ కాకి, ఏకాకి కాదని సంఘ జీవనం చూపించిన పక్షి కాకి అని పెద్దలు చెబుతారు. కాకి ఎంతో చైతన్యవంతమైన జీవి అంటారు. జ్ఞాన జీవి కూడా చెబుతుంటారు. పురాణాలలో కూడా కాకుల ప్రస్తావన వుంటుంది. ముఖ్యంగా మన హైందవ సంస్కృతీ సంప్రదాయాలలో మనిషి మరణాన్ని కూడా కాకులు సూచిస్తాయంటారు. కాకిని పితృదేవతల సాక్షిగా కూడా కాకిని నమ్ముతుంటారు. పితృదేవతలను ప్రసన్నం చేసుకోవడానికి పిండాల రూపంలో వాటికి భోజనం పెడుతుంటారు. ఇలా అనేక నమ్మకాలు హైందర సంస్కృతిలో చెప్పబడ్డాయి. అయితే పియ్యి తినేడి కాకి పితరులెట్లాయేరా? అని వేమన కూడా సమాజాన్ని చైతన్యం పర్చేందుకు పద్యం రాశారు. ఏది ఏమైనా ప్రకృతి సమతుల్యతలో కాకి పాత్ర మాత్రం గొప్పదని పర్యావరణ శాస్త్ర వేత్తలు చెబుతున్నారు. మన సమాజంలో రకరకాల పురుగులు పుట్టుకొస్తుంటాయి. వాటి వల్ల మానవ మనుగడకు నష్టం కలగకుండా కాకులు వాటిని తిని జీవ సంరక్షణ చేస్తాయని కూడా శాస్త్రవేత్తలు చెబుతుంటారు. అలా అనేక భిన్నమైన అంశాలు కాకి జీవితంలో వున్నాయి. మనిషి మనుగడతో మిలితమైపోయాయి. సహజంగా కాకులు ఇంటి మీదనో, పెరట్లో వుండే చెట్ల మీదనో వాలి అరిస్తే చుట్టాలొస్తారనే సంకేతాన్ని పంపినట్లు అని కూడా పూర్వం చెప్పుకునే వారు. అయితే మనిషి జీవితానికి, కాకి జీవితానికి కొన్ని పోలికలు వుంటాయని కూడా అంటుంటారు. అవి ఎంత వరకు నిజమన్నది మాత్రం తెలియదు. శాస్త్ర పరంగా నిరూపణ కాలేదు. కాని పెద్దలు కాకి జీవితాన్ని తరచి చూసినట్లు చెప్పే అంశాలు సమాజంలో చర్చలో వున్నాయి. కాని సూర్యోదయానికి ముందే స్నానం చేస్తుందని అంటుంటారు. అంటే సూర్యోదయానికి ముందే ఒకప్పుడు మనుషులు కూడా స్నానమాచరించేవారు. ఇప్పటికీ గుళ్లు, గోపురాలు సందర్శించేవాళ్లు ఈ పద్దతిని ఆచరిస్తుంటారు. దైవ దర్శనం చేసుకునేవాళ్లు తప్పని సరిగా సూర్యోదయానికి ముందే స్నానం ఆచిస్తారు. నిత్య జీవితంలో కూడా చాలా మంది అనుసరిస్తారు. సూర్యాస్తమయ్యే సరికి కాకి తన గూటికి చేరుకుంటుంది. సూర్యాస్తమయం తర్వాత కాకి ఎలాంటి ఆహరం తీసుకోదని అంటారు. అదే మనుషులు కూడా పూర్వ కాలంలో ఆచరించేవారని తెలుస్తోంది. పక్షిజాతి నుంచి మనుషులు నేర్చుకున్న గొప్ప జ్ఞానమని పెద్దలు అంటుంటారు. అలాగే కాకి సంబోగం అనేది అత్యంత రహస్యమని కూడా పెద్దలు చెబుతుంటారు. కాకి సంఘమాన్ని ఎవరూ చూసింది లేదని అంటారు. ఎందుకంటే మనుషులుగాని, ఇతర జంతువులు గాని చూడనంత రహస్య ప్రదేశంలోనే కాకులు మైధనం చేపడతాయని అంటారు. ఆ తర్వాత కూడా స్నానమాచరించే ఏకైక పక్షి అని కూడా కాకి గురించి చెబుతుంటారు. ఇక ఏదైనా కాకి చనిపోతే, దానిని మనుషుల్లాగానే కణనం చేస్తాయని, సామూహిక స్నానాలు ఆచరిస్తాయని అంటారు. ఏదైనా కాకికి ఆహారం కనిపిస్తే కాకులన్నింటికీ పిలిచి వాటికి కూడా ఆహారం అందిస్తాయని అంటారు. ఇన్ని గొప్ప గుణాలు కనిపించే ఏకైక పక్షిగా కాకిని గుర్తిస్తారు.

అలాంటి కాకి తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో కనిపించడం లేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. కాకులు కనిపించకుండా పోతున్నాయన్న ఆందోళన కూడా వ్యక్తమౌతోంది. శాస్త్రీయ పరంగా కాకులు కేవలం పది నుంచి పదిహేను సంవత్సరాలు బతుకుతాయని అంటారు. కాని పురాణాలల్లో మాత్రం కాకి వందేళ్లు బతుకుతుందని, వెయ్యేళ్లు కూడా బతుకుతుందని అంటుంటారు. ఎలాంటి ప్రమాదాలు జరక్కపోతే కాకి వందల ఏళ్లు బతుకుతుందని అంటారు. అందుకే కాకిలాగా కలకాలం బతకడం కన్నా, హంసలాగా కన్నేళ్లు బతికితే చాలని అంటుంటారు. అది రంగు విషయంలో చెప్పారో, గుణం విషయంలో చెప్పారో ఎవరికీ అర్ధం కాదు. కాని కాకి జీవితం మాత్రం మనిషికి దగ్గరగా వుంటుందనేది మాత్రం అంగీకరిస్తుంటారు. అలాంటి కాకుల సంతతి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కనిపంచడం లేదు? అందుకు రకరకాల కారణాలు చెబుతున్నారు. నగరంలో కొంత కాలంగా కాకుల అలికిడి వినిపించడం లేదని నగర వాసులు కూడా వాపోతున్నారు. కాకుల గుంపులు ఎందుకు కనిపించడం లేదన్న చర్చలు కూడ కొనసాగుతున్నాయి. ఒకప్పుడు తెల్లారితే చాలు ఇళ్లపై కావు, కావు మని కాకుల అరుపులు వినిపించేవి. వాటిని భరించలేక వాటిని వెల్లగొట్టేవారు. కాని ఇప్పుడు విందామన్నా కాకుల శబ్దం వినిపించడం లేదు. పల్లెల్లో, పట్టణాలలో ఎక్కడ చూసినా ఇళ్ల మధ్య వుండే పెద్ద పెద్ద చెట్ల మీద కాకుల గూడులు కనిపించేవి. ఇళ్ల మధ్య పెద్ద వేప, చింత చెట్లు ఒకప్పుడు విరివిగా వుండేది. వాటిపై కాకులు ఎక్కువగా గూళ్లు కట్టుకునేవి. అలాగే హైదరాబాద్ నగరంలో కూడా పెద్దఎత్తున ఇళ్ల మధ్యలో కూడా చెట్లు వుండేది. ఇప్పుడు ఆ పాతకాలపు ఇండ్లు కనుమరుగైపోయాయి. వాటి స్థానాల్లో పెద్ద పెద్ద భవంతులు వచ్చేశాయి. ఆ ఇండ్ల మధ్యలో వుండే పెద్ద పెద్ద చెట్లు కూడా కొట్టేశారు. గజం స్థలం కూడా వదలకుండా బంగ్లాలు, అప్పార్టుమెంట్లు నిర్మాణం చేశారు. ఇంటికి, ఇంటి మధ్య కనీసం గజం దూరం కూడా లేకుండా నిర్మాణాలు చేశారు. హైదరాబాద్ చుట్టూ దట్టమైన అడువులు వుండేవి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మణికొండ, కోకాపేట, షేక్ పేటలలో ఒకప్పుడు పల్లె వాతారవణం వుండేది. పెద్ద పెద్ద కొండలు, ఆ కొండల్లో దట్టమైన అటవీ ప్రాంతం వుండేది. అక్కడ అనేక పక్షి, జంతు జాలం నివాసం వుండేది. ఇప్పుడు ఆ ప్రాంతాలన్నీ కాంక్రీట్ మయమైపోయాయి. కొండలన్నీ తుడుకుపోయాయి. నేల మట్టమయ్యాయి. వాటి మీద అంతస్దుల మీద అంతస్తుల నిర్మాణాలు వచ్చేశాయి. చెరువులు, కుంటలు అన్నీ మాయమైపోయాయి.

ఇక పక్షిజాలం నివసించే స్దలమే లేకుండాపోయింది. అలా నగరమంతా బిల్డింగులు వెలిశాయి. ఒకప్పుడున్న వృక్ష జాతి కూడా కనుమరుగైతపోయింది. అందం కోసమో, ఆకర్షణ కోసమో చిన్న చిన్న చెట్లు పెంచుకుంటున్నారు. వాటిని కూడా కుండీలలో పెట్టుకుంటున్నారు. ఇక పక్షులకు గూడేది. వాటి నివాసానికి చోటేది. అయితే మిగతా పక్షులు కొన్ని చిన్న చిన్న చెట్ల మీద కూడా బతికేందుకు అవకాశం వుంది. కాని కాకి మాత్రం చిన్న చిన్న చెట్ల మీద నివసించవు. గూడులు ఏర్పాటు చేసుకోవు. వాటి జీవనం విభిన్నమైంది. ప్రత్యేకమైందని ముందే చెప్పుకున్నాం. అది కూడా కొన్ని ఆచరించే పద్దతులు నగర జీవితానికి సరిపోవు. కాకులు కనీసం గూడు ఏర్పాటు చేసుకునే వీలే లేకుండాపోయింది. అలాంటప్పుడు కాకులు కనీసం స్నానం చేసే పరిస్థితులు లేవు. వాటి సంతతి పెంచుకునే అవకాశానికి అసలే దిక్కులేదు. ఏ జీవి అయినా తన సంతతి అంతరించి పోవాలని అనుకోదు. అందుకు అనువైన ప్రాంతాలను ఎంచుకునేందుకు ఎంత దూరమైనా వెళ్తాయి. సహజంగా కొన్ని పక్షులు తమ జీవనం కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తాయి. కాని కాకులు తమ జీవనం కోసం కాకుండా, సంతతిని కాపాడుకునే ప్రయత్నంలో దూరంగా వెళ్లిపోతున్నాయనే విషయం తెలిస్తోంది. ఇక్కడ ప్రస్తావించుకోవాల్సిన విషయం మరొకటి వుంది. కాకుల సంతతి నిజాం కాలంలోనే అంతరించిపోవడం మొదలైనట్లు నిజాం ఆరో రాజు నిజాం అలీఖాన్ గుర్తించారు. దాంతో అప్పటి గొప్ప పక్షి శాస్త్రవేత సలీమ్ అలీని నిజాం రాజ్యానికి పిలిపించుకున్నారు. హైదరాబాద్ రాజ్యంలో ఎన్ని పక్షి జాతులున్నాయి. గతంలో ఎన్ని రకాలు వుండేది. ఇప్పుడు ఎన్ని మనుగడలో వున్నాయి. వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి? అని తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఎందుకంటే నగరం సుమారు 400 సంవత్సరాల కాలం నుంచే పెరుగుతూ వస్తోంది. ఆ సమయంలో నగరం చుట్టూ వున్న జంతువులు జనావాల్లో వస్తూ వుండేవి. అందుకే ఆ రోజుల్లోనూ జూ పార్క్ ఏర్పాటు చేసి, కొన్ని వందల ఎకరాల్లో నిజాం జూను ఏర్పాటు చేశారు. పులులు, సింహాలు, ఎలుగుబంట్లుతోపాటు, పక్షి జాతి కూడా అ ంతరించిపోకుండా కాపాడే ప్రతయ్నం చేశారు. కాని తర్వాత పాలకులు ఆ జాగ్రత్తలు పెద్దగా తీసుకోవడం మర్చిపోయారు. రాజకీయాల్లో పడి పర్యావరణంపై శ్రద్దను వదిలేశారు. దాని పర్యవసానమే ఈ దుస్తికి కారణమని పర్యావరణ వేత్తలు, పక్షి శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

- కాకి బతకలేనంత దుర్భర వాతావరణం హైదరాబాద్ లో ఉందా!
- కాకులు దూరని కారడవి నగరం లో మాయమైపోయిందా!
- పక్షి జాతిలో కాకి అత్యంత తెలివైందని ఎందుకంటారు!
- మనిషి జీవితానికి, కాకి జీవితానికి దగ్గర పోలికలు ఉన్నాయా!
- పక్షి శాస్త్రం ఏమని చెబుతోంది.
- కాకి లేని మానవ మనుగడ సాధ్యమవుతుందా!
- పర్యావరణ సమ తుల్యతలో కాకి పాత్ర తెలుసా!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చెయ్యండి




నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణం

# నేటిధాత్రి®
తెలుగు వార్తా పత్రిక

22ND ANNIVERSARY

శనివారం 18-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 103 రూ॥ 6.00



# వ్యూహాలు సిద్ధం..
## సభలో హోరాహోరీ ఖాయం!

"సభలో సమరం షురూ...
అధికార-విపక్షాల మధ్య వ్యూహాలకు పదును!"



- జూలై 20 నుంచి వర్షాకాల సమావేశాల ప్రారంభం
- డీలిమిటేషన్, రామమందిర విరాళాలు, నీట్ లీక్‌లపై కేంద్రాన్ని నిలదీయనున్న కాంగ్రెస్
- ధరల పెరుగుదల, విదేశాంగం, అవినీతి, రాజ్యాంగ సంస్థల బలహీనతపై దాడికి సిద్ధమైన విపక్షాలు
- వన్ నేషన్-వన్ ఎలక్షన్, రాజ్యాంగ సవరణ బిల్లులకు కాంగ్రెస్ తీవ్ర వ్యతిరేకత
- అఖిలపక్ష సమావేశంపై మళ్లీ రాజకీయ వేడి
- ఎన్డీయే-ఇండియా కూటమి మధ్య మాటల యుద్ధానికి సభ వేదిక
- ప్రభుత్వం కీలక బిల్లులతో.. ప్రతిపక్షాలు ప్రజా సమస్యలతో సభలో సమరం

### ఈ సమావేశాల్లో హాట్ టాపిక్స్

- డీలిమిటేషన్ బిల్లు
- నీట్ ప్రశ్నాపత్రాల లీక్
- రామమందిర విరాళాల వివాదం
- ధరల పెరుగుదల
- వన్ నేషన్-వన్ ఎలక్షన్
- మహిళా రిజర్వేషన్
- రాజ్యాంగ సవరణ బిల్లులు
- విదేశాంగ విధానం
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల అంశాలు

డెస్క్, నేటిధాత్రి:
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు సమయం ఆసన్నమైంది. ఈ సమావేశాలు అత్యంత

12 లో

# భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి



- హైడ్రోజన్ రైలుతో నూతన శకం ఆరంభం
- తొలి రైలును జెండా ఊపి ప్రారంభించిన మోదీ
- అనేక ప్రత్యేకతలతో పర్యావరణహితంగా తయారీ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి చేరింది. భారత రైల్వే చరిత్రలో నూతన శకం ఆరంభమైందనే చెప్పాలి. రైల్వే రంగంలో పర్యావరణహిత విధానాలను ప్రవేశపెట్టే దిశగా కీలక ముందడుగు పడింది. దేశంలోనే తొలిసారిగా హైడ్రోజన్‌తో నడిచే రైలు శుక్రవారం పట్టాలెక్కింది.
హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. హరియాణాలోని జింద్--సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలు ప్రయాణించనుంది.



ఉత్తర రైల్వేలో ప్రయోగాత్మక ప్రాజెక్టుగా దీనిని ప్రవేశపెట్టారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సాంకేతికతను రైల్వేలో వినియోగిస్తున్నారు.

12 లో



# 60 శాతం ఎస్ఐఆర్ డిజిటైజేషన్ పూర్తి

- గ్రామీణ ప్రాంతాల్లో 80%, పట్టణాల్లో 45 శాతం ప్రక్రియ పూర్తయింది
- ఎస్ఐఆర్ శిబిరాలను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల్ల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి



05 లో

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో ప్రత్యేక ఓటరు జాబితా

# నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు ఘన స్వాగతం

- అమరావతి నుంచి నరసరావుపేటకు సంయుక్త పర్యటన
- మెగా క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, కేంద్ర మంత్రి



అమరావతి, నేటిధాత్రి:
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అమరావతిలోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్న నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఘన స్వాగతం పలికారు. భేటీ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కలిసి పల్నాడు జిల్లా నరసరావుపేటకు బయలుదేరారు. అక్కడ వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రెడిట్ అవుట్‌రీచ్ (రుణ వితరణ) కార్యక్రమంలో ఇద్దరూ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల కింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించిన అంబులెన్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. వివిధ రంగాలకు చెందిన లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు అందజేస్తూ మెగా రుణ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బ్యాంకు అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త



- నగదురహిత వైద్య సేవలకు శ్రీకారం
- హెల్త్ ట్రస్ట్ పథకాన్ని ప్రారంభించిన మంత్రులు
- 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత

హైదరాబాద్, నేటిదాత్రి:
తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నగదురహిత వైద్య సేవల పథకాన్ని శుక్రవారం ప్రారంభించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, ట్రస్ట్ డీడ్‌ను ఆవిష్కరించారు.
ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 17.88 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత కల్పించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో నగదురహిత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం తదితర కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ చికిత్స పొందే అవకాశం కల్పించారు.
మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం పరిధిలో అమలు చేయనున్నారు. ప్రీ-ఆథరైజేషన్ నుంచి క్లెయిమ్ సెటిల్‌మెంట్ వరకు మొత్తం ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల భాగస్వామ్యంతో ఏర్పాటైన ట్రస్ట్ ద్వారా ఈ పథకాన్ని అమలు చేయనుండగా, ఉద్యోగుల చందాకు సమానంగా ప్రభుత్వం కూడా తన వాటా చెల్లించనుంది.
రాష్ట్రంలో ప్రస్తుతం 12 వెల్‌నెస్ సెంటర్లు పనిచేస్తుండగా, త్వరలో మరో 24 వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి వెల్‌నెస్ సెంటర్‌ను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రితో అనుసంధానం చేయనున్నారు. ఈ చర్యతో ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన, పారదర్శకమైన, సుస్థిర వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# కేంద్ర నిధులతోనే తెలంగాణ అభివృద్ధి!



- అభివృద్ధి నిధులను జీతాలు, కరెంట్ బిల్లులకు మళ్లిస్తే ఊరుకోం
- అవసరమైతే కేంద్ర నిధులు నేరుగా పంచాయతీ ఖాతాల్లోనే జమ చేస్తాం
- అమృత్ పనులు గడువులోగా పూర్తి చేయకుంటే కఠిన చర్యలు
- రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



సిరిసిల్ల, నేటిధాత్రి:
తెలంగాణలో గ్రామాలు, పట్టణాల్లో కనిపిస్తున్న అభివృద్ధిలో అత్యధిక భాగం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధుల ద్వారానే

05 లో

# బిల్లుల పాస్ కోసం బీజేపీ వ్యూహం



- విపక్ష పార్టీలను బుట్టలో వేసుకునే యత్నం
- ఈసారి రాజ్యాంగ సవరణ వీగిపోతే బీజేపీ పరువు పోయినట్లే

12 లో

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
గత పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులు వీగిపోవడంతో బీజేపీ మరింత పట్టుదలగా అడుగులు వేస్తోంది. బిల్లులను

# నేడు బీఆర్ఎస్ యువ సంగ్రామ సభ

- సరూర్‌నగర్ స్టేడియంలో సభకు హైకోర్టు అనుమతి
- పోలీసుల షరతులతో సభ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ‘బీఆర్ఎస్ యువ సంగ్రామ సభ’కు తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చింది. శనివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో సభ నిర్వహించుకోవచ్చని షరతులతో కూడిన ఉత్తర్వులు జారీ చేసింది.
సభ సందర్భంగా హైవేలను బ్లాక్ చేయరాదని, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని హైకోర్టు స్పష్టం చేసింది. పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించింది.
హైకోర్టు అనుమతితో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని బీఆర్ఎస్ యువజన విభాగం ఆరోపిస్తోంది. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీల
అమలుపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ సభ ఉద్దేశమని పేర్కొంది. పోలీసులు తొలుత అనుమతి నిరాకరించడంతో పార్టీ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా కోర్టు అనుమతి ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరుకావాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

# ఉప్పరపల్లి పరువు హత్యపై రాజకీయ మౌనం..!

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్.. స్పందించని ప్రజాప్రతినిధులపై ఆగ్రహం



- భాస్కర్ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మార్పీఎస్ నాయకులు
- వర్ధన్నపేటలో అధికార, ప్రతిపక్ష నేతల తీరుపై ప్రశ్నల వర్షం

12 లో

వర్ధన్నపేట, నేటిధాత్రి:
వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు చిన్నపిల్లి

# సీఎం రేవంత్ రెడ్డి కుట్ర విఫలమైంది: కేటీఆర్




హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు తెలంగాణ హైకోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. ‘నేడు (జూలై 18) సరూర్‌నగర్ స్టేడియంలో జరగబోయే యువ సంగ్రామ సదస్సును అడ్డుకొని, నిరుద్యోగ యువత గొంతు నొక్కుదామని ప్రయత్నించిన రేవంత్ రెడ్డి కుట్ర

05 లో

# యువ సంగ్రామ సదస్సు ఎట్టి పరిస్థితిలో ఆగదు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, నేటిధాత్రి:
యూత్ డిక్లరేషన్ పేరిట యువతను వంచించిన కాంగ్రెస్ పార్టీని ఎండగట్టడానికి బీఆర్ఎస్ పార్టీ రేపు తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు అనుమతులు ఇవ్వకుండా రేవంత్ సర్కార్ వేధిస్తున్నది. రేపు సరూర్ నగర్‌లో జరిగే సదస్సు కోసం ఇప్పటికే బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాలు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాయి. అయితే ఈ సభకు ఆటంకం కలిగించేందుకు పోలీసులు విశ్వ ప్రయత్నాలు




చేస్తున్నట్లు తెలిసింది.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సు ఎట్టి పరిస్థితిలో ఆగదని స్పష్టం చేశారు. పోలీసులు దయచేసి రేవంత్ రెడ్డి అక్రమ ఆదేశాలు పాటించకండి.. చట్ట ప్రకారం నడుచుకోండని హితవు పలికారు. చట్ట ప్రకారం అన్నీ పాటిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# ఎంపీ వద్దిరాజు యువతకు పిలుపు

- యువత గొంతుకకు ‘యువ సంగ్రామ సదస్సు’
- హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియానికి భారీగా తరలిరావాలి: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపు



- విద్యార్థి-యువజన వ్యతిరేక విధానాలపై పోరాటానికి పిలుపు
- సరూర్‌నగర్ స్టేడియంలో నేడు ‘యువ సంగ్రామ సదస్సు’
- హైకోర్టు అనుమతితో సదస్సుకు గ్రీన్ సిగ్నల్
- ఉదయం 10 గంటలకల్లా భారీగా తరలిరావాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపు

12 లో

హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శనివారం (జూలై 18) హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో



22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 18-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 103 రూ॥ 6.00


# సర్ ప్రక్రియకు గుదిబండగా మారిన 2002 సర్ లింకు

- ఆధార్‌ను 12వ ఆధారంగా పరిగణించవచ్చునని గతంలో సుప్రీంకోర్టు ఆదేశం
- ఆధార్ ఐరిస్ పరీక్షతో నిజమైన ఓటర్ల గుర్తింపు సులభం
- బ్యాంకులు అనుసరించే కేవైసీ పద్ధతిని కూడా పాటించవచ్చు
- 24ఏళ్ల క్రితం సమాచారంతో లింక్ చేయడం ప్రస్తుత గందరగోళానికి కారణం
- ఏఐ సహాయంతో క్షణాల్లో అయిపోయే పనిని సంక్లిష్టం చేసిన ఈసీఐ
- సగటు ఓటర్లకు, బీఎల్ ఓలకు పెద్ద తలనొప్పిగా మారిన ప్రక్రియ
- గ్రామీణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ పూర్తి
- పట్టణాలకు వలస వచ్చిన వారికి చుక్కలు చూపుతున్న ప్రక్రియ
- ఐటీ క్యారిడార్, గేటెడ్ కమ్యూనిటీల్లో ఎవరికీ పట్టని సర్ ప్రక్రియ




# ఆధార్, ఓటర్ ఐడీ లింక్‌తో సమస్యకు పరిష్కారం




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) గడువును కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 3 వరకు పొడిగించింది. క్షేత్రస్థాయిలో దాదాపు 50 శాతం మంది ఓటర్లు ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించకపోవడం, హైదరాబాద్ వంటి నగరాల్లో దాదాపు పావు వంతు మంది ఓటర్లు 'చిరునామా మారినట్లు' లేదా 'మరణించినట్లు' ప్రాథమికంగా తేలడం ఈ నిర్ణయానికి దారితీసింది. అయితే, ఈ గడువు పెంపు కేవలం సాంకేతిక ప్రక్రి య మాత్రమేనా? లేక దీని వెనుక పెను రాజకీయ, సామాజిక సమీకరణాలు దాగున్నాయా? అనే ప్రశ్నలకు సమాధానాలు ఇక్కడ కీలకం.
ఎన్నికల సంఘం ఎన్ని రకాలుగా ప్రచారం కల్పించినప్పటికీ, గడువు ముగిసే సమయానికి కేవలం 50 శాతం దరఖాస్తులు మాత్రమే బూత్ లెవెల్ అధికారులకు (బీఎల్ ఓలకు) అందాయి. గ్రామీణ ప్రాంతాల్లో 'సర్' ఫారాలపై సరైన అవగాహన లేకపోవడం ప్రధాన అడ్డంకిగా మారిం ది. ఉపాధి కోసం హైదరాబాద్ లేదా ఇతర నగరాలకు వలస వచ్చిన వారు, తమ ఓటు స్వగ్రా మంలో ఉంచుకోవాలా లేక ఇక్కడ మార్చుకోవాలా అనే సందిగ్ధంలో ఫారాలు సమర్పించలేదు. సంక్షేమ పథకాలు వర్సెస్ ఓటు హక్కు మధ్య వలసదారులు అయోమయంలో పడిపోయారు. ముఖ్యంగా వలస వెళ్లిన ఓటర్లు తమ స్వగ్రామాల్లో ఓటు హక్కును కోల్పోవడానికి సిద్ధంగా లే రు. ఇది ఇందులోని కీలకమైన సామాజిక కోణం. గ్రామంలో ఓటు తొలగిస్తే, ప్రభుత్వాలు ఇ చ్చే ఉచిత రేషన్, రైతు భరోసా, లేదా ఇతర స్థానిక సంక్షేమ పథకాలు ఎక్కడ కట్ అవుతాయోనని ఓటర్లు భయపడుతున్నారు. ఫలితంగా, వారు నగరాల్లో ఉంటున్నప్పటికీ, బీఎల్ల ఓల సర్వేకుఅందుబాటులో ఉండటం లేదు. ఇది ఓటరు జాబితాలో 'ఆబ్సెంట్' (అందుబాటులో లేరు) శాతాన్ని భారీగా పెంచింది. హైదరాబాద్‌లో 25% ఓట్లపై సందిగ్ధత నెలకొంది. ముఖ్యంగా నగర ఓటర్లలో ఎప్పుడూ కనిపించే ఉదాసీనత ఈసారి 'సర్' సర్వేలో స్పష్టంగా బయటపడింది. భాగ్యనగరంలో దాదాపు నాలుగో వంతు ఓటర్లు జాబితాలో ఉ న్న చిరునామాల్లో లేకపోవడమో లేదా మరణించడమో జరిగిందని ప్రాథమిక అంచనా. ఐటీ కారిడార్ వంటి ప్రాంతాలలో ఇళ్లు మారే వారి సంఖ్య ఎక్కువ. పాత చిరునామాతో ఉన్న ఓట్లను సవరించడం బీఎల్ ఓ లకు కత్తిమీద సాములా మారింది. ఈ ఓట్లను తొలగిస్తే భవిష్యత్తులో రాజకీయ పార్టీల గెలుపోటములపై తీవ్ర ప్రభావం పడుతుంది. అందుకే కాంగ్రెస్ సహా ప్రధాన పార్టీలు ఈ గడువును పెంచాలని ఈసీని కోరాయి.

## రాజకీయ పార్టీలకు కీలకం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, ప్రతి ఓటు అధికార, ప్రతిపక్ష పార్టీలకు అత్యంత కీలకం. ప్రత్యర్థి వర్గానికి చెందిన ఓట్లను తొలగించడం, తమ అనుకూల ఓటర్లను చేర్పించ డంపై క్షేత్రస్థాయి నాయకులు దఅష్టి పెట్టారు. ఇప్పుడు ఆగస్టు 3 వరకు సమయం దొరకడంతో,ఇంటింటికీ వెళ్లి తమ క్యాడర్ ద్వారా ఫారాలను పూర్తి చేయించేందుకు పార్టీలు సన్నద్ధమవుతు న్నాయి. ఓటరు జాబితా ప్రక్షాళన అనేది కేవలం ఎన్నికల సంఘం విధి మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్య పునాది. కేవలం గడువు పెంచినంత మాత్రాన ఓట్ల శాతంలో మార్పు రాదు. రాజకీయ పార్టీలు సంక్షేమ పథకాలకు, ఓటు హక్కుకు లింక్ లేదనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలి. ప్రభుత్వ యంత్రాంగం డిజిటల్ మాధ్యమాల ద్వారా కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి చొచ్చుకెళ్లిఅవగాహన కల్పించినప్పుడే ఈ 'సమగ్ర సవరణ' ఆశించిన లక్ష్యాన్ని చేరుకుంటుంది.
తెలంగాణలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో లక్షలాది మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి ఇవ్వకుండా నిశ్శబ్దంగా ఉండటం వెనుక మరో కారణం కూడా వుం ది. ఈసీఐ నెట్ లేదా ఓటర్ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో ఫారాలు సమర్పించేందుకు ప్రయత్నించిన వారికి సర్వర్ సమస్యలు ఎదురయ్యాయి. క్యాప్చా సరిగ్గా లోడ్ కాకపోవడం, బ్రౌజర్ స్పందించక పోవడం, తరచూ లోపాలు చూపించడంతో ఓటర్లు విసిగిపోయి వెనక్కి తగ్గారు. ప్రస్తుత 'సర్' ప్రక్రియను గత 2002-2003 నాటి సమగ్ర ఓటర్ల జాబితా రికార్డులతో అనుసంధానించారు. అనేక మంది ఓటర్లకు లేదా వారి తల్లిదండ్రుల పేర్లు ఆనాటి పాత రికార్డులలో లేకపోవడం, ఒకవేళ ఉన్నా ఆ వివరాలను ఆన్‌లైన్‌లో వెతికి పట్టుకోవడం క్లిష్టంగా మారడంతో దరఖాస్తు ప్రక్రియ మధ్యలోనే నిలిచిపోయింది. ఇంటింటికీ వెళ్లి ఫారాలు పంపిణీ చేయడంలో, వాటిని తిరిగి సేకరించడంలో బూత్ స్థాయి అధికారుల (బీఎల్ ఓ) కొరత, పనిభారం స్పష్టంగా కనిపించా యి. తాము ఓటు వేస్తున్నప్పటికీ జాబితా నుంచి పేర్లు మాయమయ్యాయని, ఎన్యూమరేషన్ ఫారాలు తమ ఇంటికి అందలేదని పలువురు ఓటర్లు, కార్మిక సంఘాల నేతలు ఫిర్యాదులు చేశారు. ముఖ్యంగా హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి వంటి పట్టణ ఐటీ కారిడార్ ప్రాంతాలలో డిజిటలైజేషన్ రేటు చాలా తక్కువగా (10% నుండి 17% లోపు) నమోదైంది. అద్దె ఇళ్లు మారే వారు, ప్రైవేట్ ఉద్యోగులు ఈ ప్రక్రియపై పెద్దగా ఆసక్తి చూపకపోవడం వల్ల ఫారాల సేకరణ మందగించింది. ప్రాథమిక విచారణల ఆధారంగా ఫారాలు తిరిగి ఇవ్వని వారిని 'చిరునామా మారిన వారు' లేదా 'మరణించిన వారు' గా పరిగణించి డ్రాఫ్ట్ లిస్ట్ నుంచి తొలగిస్తారనే ప్రచారం ఓటర్లలో గందరగోళాన్ని సఅష్టించింది. సరైన అవగాహన కల్పించడంలో అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ జిల్లాలో మొత్తం 47.36 లక్షల మంది ఓటర్లు ఉండగా, అందులో దాదాపు 11,52,613 మంది ఓటర్లను (24.33 శాతం) ఎన్నికల అధికారులు ప్రాథమికంగా "ఏఎస్డీ" (ఆ బ్సెంట్, షిఫ్ట్, డెడ్) జాబితాలో చేర్చారు. ఈ 25 శాతం మంది ఓటర్లు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారుల (బీఎల్ ఓ) సర్వేకు దొరకలేదు లేదా తప్పుడు వివరాలతో ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 70-80 శాతం ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్‌పూర్తయింది. కానీ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉండటం గమనా ర్హం. హైదరాబాద్ జిల్లాలో మొత్తం ఓటర్లలో కేవలం 27.29 శాతం మంది మాత్రమే ఫారాలు పూర్తి చేసి తిరిగి ఇచ్చారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రాష్ట్రంలోనే అత్యంత తక్కువగా కేవలం 24.09 శాతం మాత్రమే డిజిటలైజేషన్ నమోదైంది. రంగారెడ్డి జిల్లాలో కేవలం 38.10 శా తం మంది మాత్రమే స్పందించారు.

## హైదరాబాద్‌లో అనాసక్తతకు కారణాలు

నగరంలో ఉంటున్న ఐటీ ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులలో 30 శాతం మందికి పైగా తమ స్వగ్రామాల్లోనూ ఓటు హక్కు ఉంది. వీరంతా హైదరాబాద్‌లో కంటే సొంత ఊర్లలోనే ఓటు ఉంచుకోవ డానికి మొగ్గు చూపుతున్నారు. నగరంలో ఐటీ కారిడార్ వంటి ప్రాంతాలలో అద్దె ఇళ్లు తరచూ మారడం వల్ల, పాత చిరునామాలతో ఉన్న లక్షలాది ఓటర్ల జాడ దొరకడం లేదు. అనేక హైరైజ్ అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలలోకి సెక్యూరిటీ కారణాల రీత్యా బీఎల్ల ఓల ను అనుమతించకపోవడం, వీకెండ్‌లో ఓటర్లు అందుబాటులో లేకపోవడం పెద్ద అడ్డంకిగా మారింది. నగరాల్లోని విద్యావంతులు, ఐటీ ఉద్యోగులు, వ్యాపార వర్గాలలో పౌర బాధ్యత పట్ల ఒక రకమైన నిర్లిప్తత కనిపిస్తోంది. ప్రభుత్వ విధానాలు, రోడ్లు, లేదా మౌలిక వసతులు బాగున్నంత కాలం వారు వ్యవస్థను పట్టించుకోరు. సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే సామాజిక మాధ్యమాలలో ఫి ర్యాదులు చేస్తారు తప్ప, క్షేత్రస్థాయిలో ఓటు నమోదు లేదా సవరణ ప్రక్రియలలో పాల్గనడానికి ఆసక్తి చూపరు. పట్టణ ఓటర్లు ఎన్నికల ప్రక్రియను కాలయాపనతో కూడిన వ్యవహారంగా భావిస్తారు. ముఖాముఖిగా బూత్ లెవెల్ అధికారులను (బీఎల్ ఓ) కలవడం, ఫారాలు పూర్తి చేయ డం వంటి వాటికి సమయం కేటాయించలేకపోతున్నారు. ఆన్లైన్ పోర్టల్లో సాంకేతిక లోపాలు ఎదురైనప్పుడు, వారు తదుపరి ప్రయత్నాన్ని పూర్తిగా వదిలివేస్తున్నారు. హైదరాబాద్లో స్థిరపడిన లేదా తాత్కాలికంగా ఉంటున్న లక్షలాది మంది వలసదారులకు (ఆంధ్రప్రదేశ్ లేదా ఇతర జిల్లాల వారు) తమ స్వగ్రామాలలోనూ ఓటు హక్కు ఉ ంది. 'వన్ సిటిజన్, వన్ వోట్' నిబంధన ప్రకా రం ఒకే చోట ఓటు ఉంచుకోవాలనే ఈసీఐ నిబంధనల పట్ల వారు అయోమయానికి గురవు తున్నారు. స్వగ్రామంలో ఓటు పోతే స్థానిక బంధాలు, ఆస్తుల వ్యవహారాలు లేదా పథకాలు దెబ్బతింటాయనే భయంతో నగరంలో ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించడం లేదు. హైదరాబాద్ ఐటీ కారిడార్లోని వందలాది హైరైజ్ అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలలోకి భద్రతా కారణాల రీ త్యా బీఎల్ ఓలను లోపలికి అనుమతించకపోవడం ఒక పెద్ద ప్రతిబంధకంగా మారింది. అక్కడ నివసించే సంపన్న వర్గాల ఓటర్లు కూడా అధికారులకు అందుబాటులోకి రాకపోవడంతో ఆయా ప్రాంతాలలో డిజిటలైజేషన్ రేటు 5-10 శాతం దాటడం లేదు.

## ప్రజల్లో నెలకొన్న భయాలు

కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే యువత లేదా వివాహమై కొత్త ఊరికి వచ్చిన మహిళలు తమ తల్లిదండ్రుల 2002 నాటి రికార్డులను, లింకులను చూపించాల్సి రావడం పెద్దఅడ్డంకిగా మారింది. పాత రికార్డులు దొరకని వారి ఓట్లను 'అక్రమ ఓట్లు'గా ముద్రవేసి జాబితా నుంచి తొలగిస్తారేమోనన్న తీవ్ర భయం క్షేత్రస్థాయిలో కనిపిస్తోంది. గతంలో జరిగిన కొన్ని స ర్వేల అనుభవాల దఅష్ట్యా, ఓటరు జాబితాల సవరణ అనేది కేవలం 'ఓట్ల తొలగింపు' కోసమే జరుగుతుందనే బలమైన నమ్మకం ప్రజల్లో ఏర్పడింది. ఇంటింటి సర్వేలో లోపాలున్న దాదాపు 30 శాతం దరఖాస్తుదారులకు నియోజకవర్గ ఎన్నికల అధికారులు నోటీసులు జారీ చేయను న్నారు. ఈ నోటీసులు అందుకున్న సామాన్యులు, తాము కార్యాలయాల చుట్టూ తిరగలేక ఓటు హక్కును కోల్పోతామేమోనని ఆందోళన చెందుతున్నారు. సామాజిక మాధ్యమాలలో సాగుతున్న కొన్ని తప్పుడు ప్రచారాలు ఓటర్లలో అభద్రతా భావాన్ని పెంచుతున్నాయి. ఓటరు జాబితా నుంచి పేరు తొలగిస్తే తమ దేశ పౌరసత్వానికే ప్రమాదం ఏర్పడుతుందనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే, "ఓటర్ లిస్ట్ నుంచి పేరు తొలగించినంత మాత్రాన పౌరసత్వం రద్దు కాదు" అని సుప్రీంకోర్టు స్పష్టం చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఈ భయాలు ఇంకా పూర్తిగా తొలగలేదు. విపక్షాలు ఈ ప్రక్రియను ఒక పరిపాలనా సంస్కరణగా కాకుండా, అధికార పార్టీ తమకు అనుకూలంగా ఓటర్ల జాబితాను మార్చుకోవడానికి చేస్తోన్న కుట్రగా అభివర్ణిస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీల మద్దతుదారులు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఉద్దేశపూర్వకంగానే ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీచేయడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ రాజకీయ ఆరోపణలు సామాన్య ఓటరులో ఈసీ యంత్రాంగంపై నమ్మకరాహిత్యాన్ని మరింత పెంచుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన పరమ పవిత్రమైన హక్కు. ఓటరు సవరణ ప్రక్రియ పారదర్శకంగా సాగాలంటే, కేవలం సాంకేతిక నిబంధనలతో ఓటర్లను ఇబ్బంది పెట్టకుండా, నమ్మకాన్ని కలిగించేలా యంత్రాంగం వ్యవహరించాలి. కేంద్ర ఎన్నికల సంఘం గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రంగా ఉంటుందనే నమ్మకాన్ని గట్టిగా కల్పించాల్సిన బాధ్యత ఈసీపై ఉంది.

## పార్టీల్లో భయం

హైదరాబాద్‌లోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగో వంతు ఓట్లు (25%) గల్లంతయ్యే ప్రమాదం ఉండటంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ సహా ప్రధాన పార్టీల నేతల్లో ఆందోళన మొదలైంది. ఏ నియోజకవర్గంలో ఏ వర్గం ఓట్లు తొలగిపోతాయోనన్న భయంతో, పార్టీలు తమ క్షేత్రస్థాయి క్యాడర్ను అప్రమత్తం చేశాయి. ఈ తీవ్ర సందిగ్ధతను గమనించిన కేంద్ర ఎన్నికల సం ఘం, గడువును ఆగస్టు 3 వరకు పొడిగించింది. ఏఎస్డీ జాబితాలో పేరున్న ఓటర్లు ఆగస్టు 3 లోపు తమ బీఎల్ ఓని సంప్రదించి, సరైన వివరాలతో కూడిన ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పి స్తేనే వారి ఓటు హక్కు భద్రంగా ఉంటుంది. లేనిపక్షంలో ఆగస్టు 10న విడుదలయ్యే ముసాయిదా జాబితా నుంచి ఆ ఓట్లు తొలగించబడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్థానిక నాయకులతో లేదా ప్రభుత్వంతో ప్రత్యక్ష, భావోద్వేగ లేదా లావాదేవీల (పథకాల లబ్ధి వంటివి) సంబం ధం ఉంటుంది. అందుకే వారు ఉత్సాహంగా ఓటు హక్కును కాపాడుకుంటారు. కానీ నగర వాసులకు ప్రభుత్వంపై అటువంటి ప్రత్యక్ష ఆధారపడటం తక్కువగా ఉండటం వల్ల ఓటు సవరణ ప్రక్రియను పూర్తిగా విస్మరిస్తున్నారు. ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం గడువును ఆగస్టు 3 వరకు పొడిగించినప్పటికీ, పట్టణ ఓటర్లు తమ ఉదాసీనతను వీడి స్పందించకపోతే ముసాయిదా జాబితాలో భారీగా ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉంది.

## సర్ సమర్థకుల, వ్యతిరేకుల వాదనలు

భారతదేశంలో చివరిసారిగా పూర్తిస్థాయిలో ఇళ్లకు వెళ్లి, ప్రతి ఓటరు వివరాలను సరిచూసి 'ఇంటెన్సివ్ రివిజన్' చేసింది 2002-2004 లోనే. ఆ తర్వాత కేవలం 'సమ్మరీ రివిజన్' (పైపైన మార్పులు) మాత్రమే జరిగాయి. గత 22 ఏళ్లలో విపరీతమైన వలసల వల్ల ఒకే వ్యక్తికి రెండు, మూడు చోట్ల ఓట్లు వచ్చాయి. 2002 బేస్లైన్ డేటాతో లింక్ చేయడం ద్వారా 'మూలాలను' వెతికి, అర్హత లేని ఓట్లను, విదేశీయులను, చనిపోయిన వారి పేర్లను శాశ్వతంగా తొలగించవచ్చని ఈసీ భావించింది. 2002 నాటి నియోజకవర్గాల సరిహద్దులు వేరు, ఇప్పటి సరిహద్దులు వేరు. ఉదాహరణకు, హైదరాబాద్‌లోని పాత హిమాయత్‌నగర్, ఆసిఫ్నగర్ నియోజకవర్గాలు ఇప్పుడు లేవు, అవి వేరే నియోజకవర్గాల్లో విలీనమయ్యాయి. దీనివల్ల తమ పాత రికార్డు ఎక్కడుందో వెతుక్కోవడం సామాన్యుడికి కత్తిమీద సాములా మారింది. 2002 నాటి 'సప్లిమెంటరీ ఓటర్ లిస్టు లు' (అదనపు జాబితాలు) చాలావరకు డిజిటలైజ్ కాలేదు. ఈసీ వెబ్సైట్లో వెతికినా 'డేటా నాట్ ఫౌండ్' అని వస్తోందని ఓటర్లు వాపోతున్నారు. ఒకవేళ ఒక ఓటరు లేదా వారి తల్లిదండ్రుల పేరు 2002 లిస్టులో దొరకకపోతే, వారు తమ బర్త్ సర్టిఫికేట్ లేదా పౌరసత్వ నిరూపణ పత్రాల ను సమర్పించాల్సి వస్తోంది. 22 ఏళ్ల నాటి రికార్డులు లేనందుకు ఓటు హక్కు కోల్పోయేలా చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శకులు మండిపడుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఓటర్ల జాబితాను శుద్ధి చేసే హక్కు ఈసీఐకి ఉన్నప్పటికీ, 22 ఏళ్ల నాటి పాత వ్యవస్థతో లింక్ చేయడం అనేది ఆచరణాత్మక లోపం అని చెప్పవచ్చు. సాంకేతికంగా పూర్తిస్థాయిలో డేటా అందుబాటులో లేనప్పుడు, నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల అర్హులైన ఓటర్లు కూడా ఇబ్బంది పడ్డారు. అయితే, ఆలస్యంగానైనా ఈసీఐ తన తప్పును గమనించి నిబంధనలను సడలించడం మరియు గడువును ఆగస్టు 3 వరకు పొడిగించడం ఓటర్లకు పెద్ద ఊరటనిచ్చే అంశం.

## ఈసీ దిద్దుబాటు చర్యలు

తీవ్ర నిరసనలు, రాజకీయ పార్టీల ఒత్తిడి నేపథ్యంలో, తెలంగాణ ఎన్నికల సంఘం జూలై 13న ఒక కీలకమైన క్లారిఫికేషన్ ఇచ్చింది. 2002 ఓటర్ లిస్టులో వివరాలు దొరకకపోయినా, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధార్, రేషన్ కార్డ్ లేదా ఇతర వివరాలతో సర్ ఫారాలు నింపి బీఎల్ ఓలకు సమర్పించవచ్చని ప్రకటించింది.

## ప్రత్యామ్నాయాలు

అయితే ఇందుకు మరికొన్ని ప్రత్యామ్నాయలను కూడా ఈసీ పరిశీలించి వుండాల్సింది. దేశంలో అత్యంత విజయవంతమైన ప్రత్యామ్నాయం ఆధార్తో ఓటర్ ఐడీని అనుసంధానించడం. ఒక వ్యక్తికి దేశంలో ఎక్కడైనా ఒకే ఆధార్ నంబర్ ఉంటుంది. ఆధార్ బయోమెట్రిక్ (వేలిముద్రలు, ఐరిస్) డేటాను ఎన్నికల సంఘం డేటాబేస్తో అనుసంధానిస్తే, ఒకే వ్యక్తికి రెండు చోట్ల (ఉదాహరణకు స్వగ్రామం మరియు హైదరాబాద్‌లో ఓటు ఉంటే సాఫ్ట్‌వేర్ దానంతట అదే గుర్తిస్తుంది. దీనివల్ల 22 ఏళ్ల నాటి రికార్డులు వెతకాల్సిన అవసరం లేకుండానే నకిలీ ఓట్లు తక్షణమే తొలగిపోతాయి. నకిలీ ఆధార్ కార్డుల సమస్య వున్నదనుకున్నా ఇవి కేవలం కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ లేదా ఫోటోషాప్ ద్వారా పైపైన ఒకేలా కనిపించేలా సఅష్టించే కాగితం లేదా ప్లాస్టిక్ ముక్కలు మా త్రమే. ఇటీవల సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం, బిహార్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియలో ఓటరు జాబితాలో పేరు చేర్చడానికి ఆధార్ కార్డును 12వ గు ర్తింపు పత్రంగా ఆమోదించాలని ఈసీఐని ఆదేశించింది. అయితే, సమర్పించిన ఆధార్ కార్డు నిజమైనదా లేక నకిలీదా అని పూర్తిగా తనిఖీ చేసి, ధఅవీకరించుకునే అధికారాన్ని సుప్రీం కోర్టు ఈసీఐ అధికారులకు ఇచ్చింది. ప్రభుత్వ డేటాబేస్ (యూఐడీఏఐ) లో నిక్షిప్తమై ఉండే బయోమె ట్రిక్ మరియు ఐరిస్ సమాచారం వీటిలో ఉండే అవకాశం లేదు. ఎన్నికల సంఘం ఇప్పటికే 'డీఎస్ ఈ' (డెమోగ్రాఫికల్లీ సిమిలర్ ఎంట్రీస్) సాఫ్ట్ వేర్‌ను ఉపయోగిస్తోంది. దీనిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు ఫేషియల్ రికగ్నిషన్ (ముఖ గుర్తింపు) సాంకేతికతతో మరింత బలోపేతం చేయవచ్చు. ఒకే పేరు, ఒకే తండ్రి పేరు, మరియు ఒకే రకమైన ఫోటోతో వేర్వేరు బూత్‌ల్లో ఉన్న ఓట్లను ఈ సాఫ్ట్ వేర్ సెకన్లలో స్క్రీన్ చేస్తుంది. పొరుగు రాష్ట్రాల సరిహద్దుల్లో (ఉ దాహరణకు ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో) ఉండే 'డబుల్ ఓట్లను' ఏరివేయడానికి ఇది అత్యంత సులువైన మార్గం. ప్రస్తుతం 'సర్' సర్వేలో చనిపోయిన వారి ఓట్లను గుర్తించడం పెద్ద సవాలుగా మారింది. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు జారీ చేసే 'మరణ ధఅవీకరణ పత్రాల' డిజిటల్ డేటాను నేరుగా ఈసీఐ సర్వర్తో లింక్ చేయాలి. ఒక వ్యక్తి మరణించినవెంటనే ఆటోమేటిక్గా ఓటరు జాబితాలో ఆ పేరు 'డెడ్' అని ఫ్లాగ్ అయ్యేలా రియల్-టైమ్ సిస్ట మ్ నిర్మిస్తే, ఏళ్ల తరబడి ఓటర్ లిస్టుల్లో ఉండే దొంగ ఓట్లకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయవచ్చు. ప్రజల ప్రస్తుత నివాస ముసాయిదాను తెలుసుకోవడానికి పాత రికార్డుల కంటే తాజా పౌర డేటాబేస్ ఉపయోగపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఉన్న ఉచిత రేషన్ కార్డ్ డేటా లేదా కేంద్ర ప్రభుత్వ ఎన్‌పీఆర్ డేటాతో ఓటర్ లిస్టును క్రాస్-వెరిఫై చేయవచ్చు. ఒక కుటుంబం ఎక్కడ నివసిస్తోంది, ఎక్కడ రేషన్ తీసుకుంటోంది అనే సమాచారం ద్వారా వారి ప్రస్తుత చిరునామాను ప క్కాగా నిర్ధారించవచ్చు. ఇది హైదరాబాద్ లాంటి నగరాల్లో 'షిఫ్టెడ్' (చిరునామా మారిన) ఓటర్లను గుర్తించడానికి సులువైన మార్గం. సాధారణ ప్రజలపై 2002 నాటి వంశవఅక్షం నిరూపించే భారం వేయకుండా, బ్యాంకింగ్ రంగంలో లాగా సులువైన కేవైసీ పద్ధతిని ప్రవేశపెట్టవచ్చు. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్లో ఓటరు తన ప్రస్తుత లైవ్ ఫోటో మరియు ప్రస్తుత చిరునామా పత్రాన్ని (కరంట్ బిల్లు లేదా గ్యాస్ బిల్లు) అప్లోడ్ చేయడం ద్వారా 'సెల్ఫ్ వెరిఫికేషన్' చేసుకునేలా ప్రోత్స హించాలి. దీనివల్ల బీఎల్ ఓల పనిభారం తగ్గడమే కాకుండా అర్బన్ అనాసక్తత కూడా తగ్గుతుంది. 2002 నాటి పాత రికార్డులను తవ్వితీసి సామాన్య పౌరులను ఇబ్బంది పెట్టడం కంటే, 'భవిష్యత్తు సాంకేతికత' వైపు ఎన్నికల సంఘం అడుగులు వేయడం సముచితం. డిజిటల్ ఇండియాయుగంలో ఆధార్, ఏఐ మరియు ప్రభుత్వ ఇతర డేటాబేస్ల సమన్వయం ద్వారా మాత్రమే ఎటువంటి వివాదాలు లేకుండా, అత్యంత పారదర్శకమైన నకిలీ రహిత ఓటర్ల జాబితాను రూపొం దించడం సాధ్యమవుతుంది.



22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



శనివారం 18-07-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 103 రూ॥ 6.00





“అభివృద్ధి పేరుతో సహజ వనరులు, నీటి ప్రవాహ మార్గాలు కనుమరుగవుతున్నాయా..? నిబంధనలు, చట్టాలను పక్కనబెట్టి భారీ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్నారా..?” అనే ప్రశ్నలకు ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం వార్డు జోడిమెట్ల చౌరస్తా వద్ద పోచారం మున్సిపాలిటీ పరిధిలో నిర్మితమవుతున్న ‘హరిహరస్ శ్రీసాయి కాకతీయ’ ప్రాజెక్టు వ్యవహారం నిలువెత్తు నిదర్శనం. ఒకప్పుడు వర్షపు నీటిని సాఫీగా తరలిస్తూ పరిసర ప్రాంతాలను ముంపు ముప్పు నుంచి కాపాడిన చారిత్రాత్మక నాడెం నాలా ఆనవాళ్లు నేడు కనిపించకుండా పోయాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలాలను పూడ్చివేయడం, వాటి సహజ ప్రవాహ దిశను మళ్లించడం ఇరిగేషన్ చట్టాల ప్రకారం తీవ్రమైన ఉల్లంఘన, శిక్షార్హమైన చర్య అయినప్పటికీ, హరిహరస్ సంస్థ ఈ బరితెగింపుకు పాల్పడిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాలా ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చే విధంగా భారీ నిర్మాణాలు చేపట్టినా సంబంధిత శాఖలు చూసీ చూడనట్లు వ్యవహరించాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

వాస్తవానికి చెరువులు, కుంటలు, నాలాలు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిరక్షణ కోసం ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. అయినప్పటికీ ఈ ప్రాజెక్టు విషయంలో ఇరిగేషన్, రెవెన్యూ, హెచ్‌ఎమ్‌డీఏ, మున్సిపల్ శాఖలు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించాయా లేదా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. పరిస్థితి చూస్తుంటే కావాల్సిన ముడుపులు ముట్టజెబితే చాలు, దేనికైనా సై అంటారా? అడిగినన్ని ముడుపులు ముడితే.. చంద్రమండలంలో నిర్మాణాలు చేస్తామన్నా వెనుకా ముందూ చూడకుండా పర్మిషన్లు ఇచ్చేస్తారా?” అంటూ స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.







ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# హరి హరస్ బరితెగింపు..!

## కనుమరుగైన నాడెం నాలా!





మట్టితో పూర్తిగా పూడ్చివేసిన నాడెం నాలా.

- ఇరిగేషన్ చట్టాలకు తూట్లు..!
- అడ్డదారిలో హెచ్ఎమ్‌డీఏ అనుమతులు జారీ..!
- అటువైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం..!
- రెవెన్యూ-ఇరిగేషన్ సంయుక్త సర్వే నివేదిక ఎక్కడ..?
- నాలా ఆక్రమణలపై మౌనం ఎందుకు..?
- ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?
- హరిహరస్ ప్రాజెక్టుపై చర్యలు తప్పవా..?
- హైడ్రా ఎంటరైతే ‘వార్ వన్ సైడే’..!

నేటిధాత్రి, స్పెషల్ టాస్క్ ఫోర్స్:

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం వార్డు జోడిమెట్ల చౌరస్తా వద్ద ‘హరిహరస్ శ్రీసాయి కాకతీయ’ ప్రాజెక్టు పేరిట సాగుతున్న నాడెం నాలా ఆక్రమణలపై నేటిధాత్రి ప్రచురించిన వరుస కథనాలు స్థానికంగా పెను ప్రకంపనలు సృష్టించాయి. సుమారు 20 మీటర్ల వెడల్పు గల నాడెం చెరువు నాలాను మట్టితో పూడ్చి, వరద నీరు ప్రవహించే నాలా దిశని మార్చి అదే నాలాపై యధేచ్చగా నిర్మిస్తున్న15 అంతస్తుల హైరైజ్ నిర్మాణాల తీరుపై సర్వత్రా చర్చ నడుస్తోంది. కథనం చూసిన ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు అంతర్గతంగా సమాలోచనలు జరుపుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టడానికి మాత్రం వెనుకంజ వేస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. నిన్నటి వార్తతో మేడ్చల్ జిల్లా రెవెన్యూ, ఇరిగేషన్ వర్గాల్లో కలకలం మొదలైంది. పైకి ఏమీ తెలియనట్లు నటిస్తున్నా, లోపల మాత్రం బిల్డర్ యాదవ రెడ్డి తో జరిపిన “సంతకాల ఒప్పందాలు” ఎక్కడ బయటపడతాయోనని కొందరు అధికారులు వణికిపోతున్నట్లు సమాచారం. ప్రజల నుంచి ఇన్ని ఫిర్యాదులు వస్తున్నా, పత్రికల్లో ఆధారాలతో కథనాలు వస్తున్నా ఏ ఒక్క అధికారి కూడా నిర్మాణ స్థలానికి వచ్చి పరిశీలించకపోవడం వెనుక ఉన్న ‘అదృశ్య హస్తం’ ఎవరిదనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

### కనుమరుగైన నాడెం నాలా..!

పోచారం, జోడిమెట్ల పరిసర ప్రాంతాల్లో దశాబ్దాలుగా ఉన్న నాడెం నాలా స్థానిక భౌగోళిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించేది. వర్షపు నీటిని చెరువులు, లోతట్టు ప్రాంతాల నుంచి సురక్షితంగా తరలించే ఈ సహజ ప్రవాహ మార్గం ప్రస్తుతం పూర్తిగా మారిపోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు స్పష్టంగా కనిపించిన నాలా స్థానంలో ఇప్పుడు మట్టి నింపి నిర్మాణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. నాలా ప్రవాహ మార్గం మార్పు కారణంగా కొద్దిపాటి వర్షాలకే నీరు తన సహజ మార్గాన్ని కోల్పోయి సమీప కాలనీల్లోకి ప్రవేశించి కాలనీలన్నీ జలమయం అవుతుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సహజ జలమార్గాలను చెరిపివేయడం వల్ల పర్యావరణ సమతుల్యత కూడా దెబ్బతింటుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

### కావాల్సిన ముడుపులు ముట్టేసరికే.. దొడ్డిదారి అనుమతులా?

“చంద్రమండలంలో ఇల్లు కడతానన్నా వెనుకా ముందూ చూడకుండా పర్మిషన్లు ఇచ్చేస్తారా?” అంటూ స్థానిక కాలనీవాసులు మండిపడు తున్నా రు. కావాల్సిన ముడుపులు సకాలంలో ముట్టజెప్పే సరికే క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు జాయింట్ సర్వే నిర్వహించ కుండానే ఎన్‌ఓసీలు జారీ చేశారనే వాదనకు ప్రస్తుత పరిస్థితులే అద్దం పడుతున్నాయి. ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్లను ఇష్టారాజ్యంగా తుంగలో తొక్కిన బిల్డర్‌కు వంతపాడుతున్న అధికారుల చిట్టా త్వరలోనే బయటపెడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

### ఇరిగేషన్ చట్టాలకు తూట్లు..!

నాలాలు, వాగులు, చెరువులు వంటి జలవనరులను రక్షించేందుకు ప్రభుత్వం స్పష్టమైన చట్టాలు, మార్గదర్శకాలు అమలు చేస్తోంది. ముఖ్యంగా సహజ నీటి ప్రవాహ మార్గాలను అడ్డుకోవడం, మళ్లించడం, ఆక్రమించడం చట్టవిరుద్ధం. అయితే నాడెం నాలా విషయంలో ఈ నిబంధనలు ఎంతవరకు అమలయ్యాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. నాలా ఉనికిని గుర్తించ కుండా, దాని పరిమితులను కాపాడకుండా నిర్మాణాలకు అనుమతులు లభించడం వెనుక కారణాలేమిటో అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఇరిగేషన్ శాఖ నుంచి అభ్యంతరాలు లేకుండా ఇంత భారీ ప్రాజెక్టు ముందుకు సాగడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిబంధనలు సామాన్యులకేనా, లేక కార్పొరేట్ సంస్థలకు కూడా వర్తిస్తాయా అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

### అడ్డదారిలో హెచ్ఎమ్‌డీఏ అనుమతులు జారీ..!

హైరైజ్ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసే ముందు స్థల పరిస్థితులు, జలవనరుల ఉనికి, బఫర్ జోన్‌లు, వరద ప్రభావం వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. అయితే నాడెం నాలాపై వివాదాలు కొనసాగు తున్న నేపథ్యంలో హరిహరస్ శ్రీ కాకతీయ ప్రాజెక్టుకు హెచ్ఎమ్‌డీఏ అనుమతులు ఎలా లభించాయన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. అనుమతుల జారీ ప్రక్రియలో అన్ని శాఖల నివేదికలను పరిగణనలోకి తీసుకున్నా రా..? లేక కొన్ని కీలక అంశాలను విస్మరించారా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనుమతుల వెనుక ప్రభావశీలుల ఒత్తిళ్లు పనిచేశాయా అనే అనుమానాలు కూడా స్థానికంగా చర్చకు వస్తున్నాయి.

### అటువైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం..!

నాలా ఆక్రమణలపై స్థానికులు, ప్రజా సంఘాలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత శాఖల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్, మున్సిపల్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టకుండా మౌనం పాటించడం వెనుక కారణాలేమిటో అర్థం కావడం లేదని వారు అంటున్నారు. నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నా అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రజల్లో అసంతృప్తికి కారణమవుతోంది. ఫిర్యాదులు, ఆరోపణలు, ఆధారాలు బయటకు వస్తున్నప్పటికీ చర్యలు లేకపోవడం అధికార యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

### రెవెన్యూ-ఇరిగేషన్ శాఖల సంయుక్త సర్వే నివేదిక ఎక్కడ..?

ఈ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు వ్యవహారంలో అత్యంత కీలకంగా మారిన అంశం జాయింట్ సర్వే. నాడెం నాలా అసలు పరిమితులు ఏమిటి..? నిర్మాణాలు నాలా పరిధిలోకి వచ్చాయా లేదా..? బఫర్ జోన్ ఉల్లంఘనలు జరిగాయా..? సర్వే లేకుండానే సంబంధిత అధికారులు కేవలం దస్త్రాల ఆధారంగా అనుమతులు మంజూరు చేశారా..? లేక వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా గుడ్డిగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారా..? అనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ముఖ్యంగా నాలా ఉనికిపైనే తీవ్ర వివాదం కొనసాగుతున్న సమయంలో సంయుక్త సర్వే వివరాలను బహిర్గతం చేయకపోవడం మరిన్ని ప్రశ్నలకు దారితీస్తోంది. ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలంటే అనుమతుల జారీకి ముందు నిర్వహించిన పరిశీలనలు, సర్వే నివేదికలు, సంబంధిత శాఖల అభిప్రాయాలను బహిరంగపరచాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### నాలా ఆక్రమణలపై మౌనం ఎందుకు..?

హైదరాబాద్ నగరం, పరిసర ప్రాంతాల్లో చిన్నచిన్న ఆక్రమణలపై కూడా అధికారులు వెంటనే స్పందిస్తున్న సందర్భాలు ఉన్నాయి. అయితే ఇంత పెద్ద ప్రాజెక్టు విషయంలో నాలా ఆక్రమణల ఆరోపణలు వచ్చినప్పటికీ చర్యలు కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సంబంధిత శాఖలు మౌనం పాటించడం వెనుక కారణాలేమిటో తెలియాల్సి ఉంది. నిబంధనల ఉల్లంఘనలు జరిగా యనే ఆరోపణలపై స్పష్టత ఇవ్వ కుండా కాలయాపన చేయడం ప్రజల్లో అనుమానాలను మరింత పెంచుతోంది.

### ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?

సహజ నీటి ప్రవాహ మార్గాలను ధ్వంసం చేయడం వల్ల కలిగే నష్టం ఒక్కరోజులో బయటపడదు. కానీ భారీ వర్షాలు కురిసిన సమయంలో దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. నీరు తన సహజ మార్గాన్ని కోల్పోతే అది సమీప కాలనీలు, రోడ్లు, నివాస ప్రాంతాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికే హైదరాబాద్‌లో గతంలో జరిగిన వరదల నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ కొందరు లాభాల కోసం సహజ వనరులను నాశనం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ప్రాణాలు, ఆస్తులు ప్రమాదంలో పడే పరిస్థితులు ఏర్పడితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారన్న ప్రశ్న ఇప్పుడు ముందుకు వస్తోంది.

### హరిహరస్ ప్రాజెక్టుపై చర్యలు తప్పవా..?

నాడెం నాలా ఉనికి, అనుమతుల ప్రక్రియ, నిర్మాణాల చట్టబద్ధత, సంబంధిత శాఖల పాత్రపై సమగ్ర విచారణ జరిగితే అనేక కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే నిర్మాణ సంస్థతో పాటు బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి రావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించి ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని చెబుతున్నారు.

### హైడ్రా ఎంటరైతే ‘వార్ వన్ సైడే’..!

నాడెం నాలా వ్యవహారంలో స్థానిక అధికారుల తీరుపై నమ్మకం కోల్పోయిన ప్రజలు.. ఇప్పుడు ‘హైడ్రా’ తక్షణమే రంగంలోకి దిగాలని ముక్తకంఠంతో వేడుకుంటున్నారు. ఏసీ రూముల్లో కూర్చుని కార్పొరేట్ శక్తులు ఇచ్చే కాగితపు నివేదికలను నమ్మకుండా, హైడ్రా అధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రజల ప్రాణాలతో, ఆస్తులతో చెలగాటమాడుతూ హిమగిరి, డాక్టర్స్, మహేంద్రహిల్స్ కాలనీలను ముంపునకు గురిచేస్తున్న ఈ ప్రాజెక్టుపై హైడ్రా తనదైన శైలిలో ఉక్కుపాదం మోపాలి. తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, నిర్మాణాలను నిలిపివేసి, బాధ్యులైన వారిపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. హైడ్రా కనుక ఇక్కడ ఎంటర్ అయితే, అక్రమార్కుల ఆటలు ముగిసిపోవడంతో పాటు “వార్ వన్ సైడ్” అవ్వడం ఖాయమని స్థానికులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తున్న హైడ్రా యంత్రాంగం.. ఈ నాడెం నాలా కబ్జాపై ఎలాంటి యాక్షన్ తీసుకోబోతుందో వేచి చూడాలి మరి.

# కేంద్ర నిధులతోనే తెలంగాణ అభివృద్ధి!






సిరిసిల్ల, నేటిధాత్రి:
తెలంగాణలో గ్రామాలు, పట్టణాల్లో కనిపిస్తున్న అభివృద్ధిలో అత్యధిక భాగం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధుల ద్వారానే సాధ్యమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం విడుదల చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను అభివృద్ధి పనులకు వినియోగించకుండా కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతభత్యాలకు మళ్లించడం నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మార్చుకోవాలని, లేకపోతే కేంద్రానికి నివేదిక పంపి ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేసే అంశాన్ని పరిశీలిస్తామని హెచ్చరించారు. తెలంగాణలో అభివృద్ధి జరుగుతోందంటే అది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అందిస్తున్న నిధుల వల్లేనని, కేంద్రంపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఆయన విమర్శించారు.

### రూ.105 కోట్లతో కార్గిల్ చెరువు అభివృద్ధికి శ్రీకారం

సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా అమృత్-2 పథకం కింద రూ.105 కోట్ల వ్యయంతో చేపట్టనున్న కార్గిల్ చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్, ఎస్పీ మహేశ్ బి.గీతే, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం కార్గిల్ యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. చెరువులోకి మురుగునీరు చేరకుండా శాశ్వత చర్యలు తీసుకుని, ఆధునిక సౌకర్యాలతో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను హెచ్చరిస్తూ, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పనుల ఆలస్యం కారణంగా కేంద్ర నిధులు వెనక్కు వెళ్లే ప్రమాదం ఉందని కూడా పేర్కొన్నారు.

### అమృత్ పథకానికి కేంద్రం భారీ కేటాయింపులు

పట్టణాల్లో ప్రతి ఇంటికి తాగునీరు, మురుగునీటి వ్యవస్థ, ఆధునిక మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ అమృత్ పథకాన్ని ప్రారంభించారని బండి సంజయ్ వివరించారు. అమృత్-1 కింద దేశవ్యాప్తంగా రూ.35,990 కోట్ల కేంద్ర నిధులు విడుదలయ్యాయని, అమృత్-2 కింద కేంద్రం తన వాటాగా రూ.76,760 కోట్లు కేటాయించిందన్నారు. తెలంగాణకు అమృత్-1 కింద రూ.1,660 కోట్లు, అమృత్-2 కింద రూ.3,429 కోట్లు విడుదలయ్యాయని, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మున్సిపాలిటీలకు దాదాపు రూ.400 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. సిరిసిల్ల మున్సిపాలిటీకే రూ.105.57 కోట్ల నిధులు కేటాయించడం కేంద్రం పట్టణాభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

### గ్రామాల అభివృద్ధి అంతా కేంద్ర పథకాలతోనే

గంభీరావుపేట మండలం పొన్నాలపల్లి గ్రామంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం కింద నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన బండి సంజయ్, గ్రామాల్లో కనిపిస్తున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధుల వల్లేనని చెప్పారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి గత పన్నెండేళ్లలో కేంద్రం లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసిందని, ఉపాధి హామీ పథకం ద్వారా దాదాపు రూ.40 వేల కోట్లు వెచ్చించి చెరువుల పునరుద్ధరణ, సీసీ రోడ్లు, శ్మశానవాటికలు, ఇతర మౌలిక వసతులు కల్పించిందన్నారు. ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన కింద వేల కోట్ల రూపాయలతో గ్రామీణ రహదారులు నిర్మించగా, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్లు అందిస్తున్నామని తెలిపారు. పల్లె ప్రకృతి వనాలు, రైతు భరోసా కేంద్రాలు, శ్మశానవాటికలు, అంగన్‌వాడీ భవనాలు, తాగునీటి పైప్‌లైన్లు వంటి అనేక అభివృద్ధి పనులు కేంద్ర నిధులతోనే జరిగాయని పేర్కొన్నారు.

### ఆర్థిక సంఘం నిధుల దారి మళ్లింపుపై ఆగ్రహం

గ్రామాల అభివృద్ధి కోసం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతాలకు ఖర్చు చేయడం కేంద్రం నిర్దేశించిన లక్ష్యాలకు విరుద్ధమని బండి సంజయ్ మండిపడ్డారు. సర్పంచులపై ఒత్తిడి తీసుకొచ్చి అభివృద్ధి నిధులను ఇతర అవసరాలకు వినియోగించడం ఆమోదయోగ్యం కాదన్నారు. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా కూడా విడుదల చేయకపోవడం దురదృష్టకరమని, ట్రాక్టర్లకు డీజిల్ పోయించేందుకు కూడా నిధులు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే కేంద్రానికి లేఖ రాసి నిధులను నేరుగా పంచాయతీల ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేయాలని కోరుతామని స్పష్టం చేశారు.

### రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

గత రెండున్నరేళ్లలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎంత నిధులు ఖర్చు చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కేంద్రం తెలంగాణకు గత పన్నెండేళ్లలో రూ.13 లక్షల కోట్లకు పైగా వివిధ పథకాల కింద నిధులు విడుదల చేసిందని, అయినప్పటికీ కేంద్రం ఏమీ చేయలేదని ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రం అందిస్తున్న ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించాలని, గ్రామాలు బలోపేతం అయితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన

# ఖిలా వరంగల్‌లో హైటెన్షన్

**బొల్లికుంట చౌరస్తాలో అర్ధరాత్రి శివాజీ విగ్రహం ఏర్పాటు**

- అంబేద్కర్ విగ్రహం స్థానంలో ప్రతిష్ఠతో వివాదం
- దళిత సంఘాల ఆందోళన్న భారీగా మోహరించిన పోలీసులు
- ఉద్రిక్తతల మధ్య విగ్రహం తొలగింపు్న బీజేపీ నేత గంట రవికుమార్ అరెస్ట్



వరంగల్, నేటిధాత్రి:
ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట చౌరస్తాలో శుక్రవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అర్ధరాత్రి సమయంలో చౌరస్తాలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో వివాదం చెలరేగింది. గతంలో ఇదే ప్రదేశంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో తొలగించగా, అదే స్థలంలో తిరిగి అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని దళిత సంఘాలు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అదే ప్రాంతంలో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

### అంబేద్కర్ విగ్రహం స్థలంలోనే శివాజీ విగ్రహం

బొల్లికుంట జంక్షన్‌లో గతంలో అంబేద్కర్ విగ్రహం ఉన్న ప్రదేశంలోనే రాత్రికి రాత్రే శివాజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు సమాచారం. ఈ చర్యకు బీజేపీ అనుబంధ సంఘాల కార్యకర్తలే కారణమని స్థానికంగా ప్రచారం జరగడంతో దళిత సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే భారీ బందోబస్తుతో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు.

### భారీ పోలీసు బందోబస్తు మధ్య విగ్రహం తొలగింపు

పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని భావించిన అధికారులు భారీ పోలీసు భద్రత మధ్య క్రేన్ సహాయంతో శివాజీ విగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించారు. అనంతరం విగ్రహాన్ని గుంటూరుపల్లి వైపు తరలించారు. విగ్రహం తొలగింపుతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు కొనసాగాయి.

### బీజేపీ ఆగ్రహం.. జిల్లా అధ్యక్షుడు అరెస్ట్

శివాజీ విగ్రహం తొలగింపును వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ తీవ్రంగా ఖండించారు. సంఘటన స్థలానికి చేరుకుని నిరసన వ్యక్తం చేసిన ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ చర్యపై బీజేపీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

### హై అలర్ట్‌లో బొల్లికుంట

విగ్రహం ఏర్పాటు, దాని తొలగింపు, నిరసనలు, అరెస్టుల నేపథ్యంలో బొల్లికుంట పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని అధికారులు వెల్లడించగా, ఇరువర్గాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# 60 శాతం ఎస్ఐఆర్ డిజిటైజేషన్ పూర్తి



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు 60 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని సుల్తాన్‌పూర్, ఐలాపూర్, పటాన్‌చెరులో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు.
ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) నిర్వహిస్తున్న పనితీరును పరిశీలించి, ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిబిరాల వద్ద వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉండటాన్ని గమనించిన సుదర్శన్ రెడ్డి, వారికి సంబంధిత పార్టీలు అధికారిక గుర్తింపు కార్డులు జారీ చేశాయా అని ఆరా తీశారు.
ఎస్ఐఆర్ గడువు పొడిగింపును దృష్టిలో ఉంచుకుని ప్రక్రియను వేగవంతంగా కొనసాగించాలని బీఎల్‌వోలకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే 80 శాతం, పట్టణ ప్రాంతాల్లో 45 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని తెలిపారు. పీఎల్‌వోలు, బీఎల్‌వోల సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని పేర్కొన్నారు.
ఎన్యూమరేషన్ ఫారాలు అందుబాటులో లేకపోతే సంబంధిత సూపర్‌వైజర్లను సంప్రదించి వెంటనే తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి అర్హ ఓటరు వివరాలు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో మరింత అప్రమత్తంగా పనిచేయాలని సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.

## హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ హెచ్చరికతోనే

# సింగరేణిలో మెడికల్ బోర్డు

- డిపెండెంట్ ఉద్యోగాల కోసం అప్లయ్ చేసుకున్న వాళ్లందరినీ అన్ ఫిట్ చేయాలి
- టీఆర్ఎస్, హెచ్ఎంఎస్ నేతలు రియాజ్, బోడ జనార్ధన్




హైదరాబాద్, నేటిధాత్రి:
డిపెండెంట్ ఉద్యోగాల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని, లేదంటే నిరవధిక దీక్ష చేస్తానంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత హెచ్చరించటంతోనే సింగరేణి యాజమాన్యం దిగివచ్చిందని టీఆర్ఎస్ నేతలు రియాజ్, మాజీ మంత్రి బోడ జనార్ధన్ అన్నారు. బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. డిపెండెంట్ ఉద్యోగాల కోసం అప్లయ్ చేసుకున్న వాళ్లందరినీ అన్ ఫిట్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ దరిద్రపు పాలన కారణంగా సింగరేణిలో కార్మికులు ఆగమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ ది దరిద్రపు పాలన – రియాజ్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని హెచ్ఎంఎస్ నేత రియాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ ది దరిద్రపు పాలన అని మండిపడ్డారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల కోసం అప్లికేషన్ పెట్టుకున్న వాళ్ల నోట్లో మట్టి కొట్టే కుట్ర చేస్తున్నారని అన్నారు. డిపెండెంట్ ఉద్యోగాలు, అలియాస్ పేర్ల అంశంలో కార్మికులను మోసం చేశారన్నారు. కవిత గారు రెండుసార్లు బొగ్గుబాయి కార్యక్రమంలో పాల్గొని కార్మికుల పక్షాన పోరాటం మొదలుపెట్టాకే ఈ ప్రభుత్వం లో చలనం వచ్చిందని రియాజ్ చెప్పారు. కార్మికులంతా కూడా డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో తమ ఆవేదనను కవిత చెప్పుకున్నారని అన్నారు. దాంతో కచ్చితంగా సమస్య పరిష్కారం కోసం ఆమె నిరవధిక దీక్ష చేపట్టాలని నిర్ణయించారన్నారు. కవిత గారి హెచ్చరిక తోనే మెడికల్ బోర్డు ఏర్పాటు ప్రకటన చేశారన్నారు. కేవలం 130 మంది లిస్ట్ కాకుండా మొత్తం 2 వేల మంది అప్లికేషన్స్ పూర్తి చేయాలని రియాజ్ డిమాండ్ చేశారు. వాళ్లందరినీ కూడా గతంలో మాదిరిగా అన్ ఫిట్ చేయాలన్నారు. లేదంటే హెచ్ఎంఎస్ కార్మికుల తరఫున పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.

### కవిత హెచ్చరికతోనే – బోడ జనార్ధన్

కవిత హెచ్చరికతోనే ప్రభుత్వం దిగివచ్చిందని మాజీ మంత్రి, టీఆర్ఎస్ నేత బోడ జనార్ధన్ అన్నారు. కార్మికుల కష్టాలు చూసి ఆమె నిరవధిక దీక్ష చేస్తానని ముందుకు వచ్చారని చెప్పారు. కవిత హెచ్చరికతోనే డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో ఒక అడుగు ముందుకు పడిందన్నారు. దాదాపుగా మూడేళ్లుగా డిపెండెంట్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తు కార్మికులు తీవ్ర ఆవేదనలో ఉన్నారన్నారు. డిపెండెంట్ ఉద్యోగాల కోసం అప్లయ్ చేసుకున్న వాళ్లందరినీ అన్ ఫిట్ చేయాలని బోడ జనార్ధన్ డిమాండ్ చేశారు. మొత్తం 2 వేల అప్లికేషన్స్ పూర్తయ్యే వరకు నెలకు రెండుసార్లు, ఆ తర్వాత నెలకు ఒకసారి మెడికల్ బోర్డు పెట్టాలని ఆయన కోరారు. లేదంటే కవిత తో కలిసి పోరాటం చేస్తామని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# అంగన్‌వాడీలకు శుభవార్త

- ‘తల్లికి వందనం’ పథకం వర్తింపు
- అంగన్‌వాడీ సిబ్బందికి సీఎం చంద్రబాబు నిర్ణయం



అమరావతి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ సిబ్బందికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభవార్త ప్రకటించారు. అంగన్‌వాడీ టీచర్లు, మినీ టీచర్లు, ఆయాలకు ‘తల్లికి వందనం’ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు వెల్లడించారు.
ఈ నిర్ణయంపై మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హర్షం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల చిరకాల కోరిక నెరవేరిందని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అన్ని అంగన్‌వాడీ సిబ్బందికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.
అంగన్‌వాడీ సిబ్బందికి మరింత భరోసా కల్పించే నిర్ణయం ఇదని మంత్రి పేర్కొన్నారు. జీతాల పెంపు, గ్రాట్యుటీ తర్వాత ఇప్పుడు ‘తల్లికి వందనం’ పథకం అమలు చేయడం మరో కీలక ముందడుగని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు అంగన్‌వాడీ కుటుంబం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ప్రభుత్వ తాజా నిర్ణయంతో అంగన్‌వాడీ సిబ్బందిలో ఆనందం వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. తమ సేవలకు గుర్తింపుగా ఈ పథకాన్ని వర్తింపజేసినందుకు ప్రభుత్వం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజాప్రతినిధులపై కేసుల

# బిల్లుకు తాత్కాలిక బ్రేక్

- 130వ రాజ్యాంగ సవరణ బిల్లును వాయిదా వేసిన కేంద్రం
- జేపీసీకి మరింత సమయం అవసరమని నిర్ణయం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు--2025 ప్రవేశపెట్టడాన్ని కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేసింది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టకూడదని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. బిల్లుపై అధ్యయనం చేస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) తన నివేదిక సమర్పించేందుకు మరింత సమయం కావాలని కోరడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంట్ అనెక్స్‌లో బీజేపీ ఎంపీ, జేపీసీ చైర్‌పర్సన్ అపరాజిత సారంగి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిల్లుపై విస్తృతంగా చర్చించారు. సభ్యులు లేవనెత్తిన న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని కమిటీ అభిప్రాయపడింది.
ప్రజాప్రతినిధులపై నమోదైన క్రిమినల్ కేసులు, అరెస్టులకు సంబంధించిన నిబంధనలను ఈ బిల్లులో ప్రతిపాదించారు. బిల్లు ప్రకారం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు తదితర ప్రజాప్రతినిధులు 30 రోజులపాటు జైలులో ఉండి బెయిల్ పొందకపోతే పదవులు కోల్పోయేలా నిబంధనలు తీసుకురావాలని ప్రతిపాదించారు.
ఈ ప్రతిపాదన దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీయగా, ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పాలనలో పారదర్శకత, నైతిక విలువలు పెంచేందుకే ఈ మార్పులు అవసరమని అధికార పక్షం సమర్థిస్తోంది.

# బాలికపై లైంగిక దాడి

నల్లగొండ, నేటిధాత్రి:
నల్లగొండ జిల్లాలో ఓ బాలికపై ఇద్దరు యువకులు లైంగిక దాడికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. బెదిరింపులతో పలుమార్లు అత్యాచారం చేయడంతో బాలిక గర్భం దాల్చింది. బాధిత కుటుంబం ఫిర్యాదుతో పోలీసులు ఇద్దరిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
అనుముల మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను పాఠశాలకు వెళ్లే సమయంలో ఓ యువకుడు మాయమాటలతో మోసం చేసి పలుమార్లు అత్యాచారం చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఈ విషయం తెలిసిన మరో యువకుడు అందరికీ చెబుతానంటూ బెదిరించి, తాను కూడా లైంగిక దాడికి పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.
కొంతకాలం తర్వాత బాలిక గర్భం దాల్చడంతో విషయం కుటుంబ సభ్యులకు తెలిసింది. తల్లిదండ్రులు నిలదీయగా బాలిక జరిగిన విషయాన్ని వెల్లడించింది. వెంటనే వారు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో ఇద్దరు నిందితులపై పోక్సో కేసు నమోదు చేశారు.
బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు.

# బీసీ కులగనన కై పార్లమెంట్ లో పోరాడుతా



- బిఆర్ఎస్ పార్లమెంట్ పక్షనేత పదవినీ బీసీల కోసం ఉపయోగిస్తా
- టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ పక్షనేత గా ఎన్నికైన తనను అభినందించిన బీసీ నేతలతో వద్దిరాజు రవిచంద్ర వెల్లడి



హైదరాబాద్, నేటిధాత్రి:
బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ పక్షనేత గా తనకు అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని ఉపయోగించి పార్లమెంటులో బీసీ కుల గణన, బీసీ రిజర్వేషన్ల సాధన కోసం పోరాడుతానని బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు
ఇటీవల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రనురవిచంద్రను
బిఆర్ఎస్ పార్లమెంట్ పక్ష నేతగా ఎంపిక చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బిసి ప్రతినిధుల బృందం ఎంపీని శాలువా కప్పి అభినందించారు
ఈ సందర్భంగా పార్లమెంట్ పక్ష నేత వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులుగా రెండుసార్లు అవకాశం కల్పించి, ఈరోజు బిఆర్ఎస్ పార్లమెంటరీ పక్షనేతగా ఎంపిక చేసిన పార్టీ అధినేత కేసిఆర్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు, పార్టీ ఇచ్చిన అవకాశాన్ని బీసీల కోసం ఆయుధంగా ఉపయోగించి దేశవ్యాప్తంగా ఉన్న బీసీ డిమాండ్ల సాధన కోసం పార్లమెంట్ లో గళం విప్పుతానని వద్దిరాజు హామీ ఇచ్చారు
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన ఉండి బిసి డిమాండ్ల పై గతంలో పార్లమెంట్ పోరాడిన చరిత్ర వద్దిరాజు రవిచంద్ర కి దక్కిందని, ఈరోజు టిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు పక్ష నేతగా కేసీఆర్ ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్ననన్నారు
దేశవ్యాప్తంగా జాతి జనగణలో బీసీ కులగనన, బీసీలకు జనాభా దామాష్ ప్రకారం రిజర్వేషన్ల పెంపు, మహిళా బిల్లు బీసీ మహిళకు సబ్ కోట తదితర డిమాండ్ల పై బీసీ సంఘాలు పార్లమెంటు బయట చేస్తున్న పోరాటానికి , పార్లమెంటు లోపట బీసీ సామాజిక వర్గానికి చెందిన వద్దిరాజు రవిచంద్ర పోరాడుతారని విశ్వాసం తమకుందన్నారు, వద్దిరాజు దక్కిన పదవి బీసీలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు
ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కో చైర్మన్ ముప్పు బిక్షపతి రజక, బీసీ సంఘాల నేతలు గూడూరు భాస్కర్ మేరు, జాజుల భాస్కర్, బండి గారి రాజు తదితరులు పాల్గొన్నారు

# నస్పూర్‌లో వీధి కుక్కల దాడి.. చిన్నారికి గాయాలు

## స్కూల్‌కు వెళ్తుండగా ఘటన.. మున్సిపల్ కమిషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్....



**నస్పూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలోని సుందరయ్య కాలనీలో ఉన్న వెంకటేశ్వర ఆలయం సమీపంలో వీధి కుక్కల దాడిలో ఓ చిన్నారి గాయపడిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం స్కూల్‌కు వెళ్తున్న ఆద్యశ్రీపై ఆలయం ముందు సంచరిస్తున్న వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి.చిన్నారి అరుపులు విన్న స్థానికులు వెంటనే స్పందించి కుక్కలను తరిమివేయడంతో పెను ప్రమాదం తప్పింది.గాయపడిన చిన్నారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.నస్పూర్ పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం,పాఠశాలలు,ప్రధాన రహదారుల పరిసరాల్లో వీధి కుక్కల సంచారం రోజురోజుకు పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చిన్నారులు,వృద్ధులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు.ఈ ఘటనపై మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి



వీధి కుక్కల సమస్యను నివారించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
ముఖ్యంగా పాఠశాలలు, దేవాలయాలు,జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో సంచరిస్తున్న కుక్కలను పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, లేకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# కన్య పరమేశ్వరి ఫెర్టిలైజర్ షాపును ఆకస్మిక తనిఖీలు

## రైతులను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి....తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకటనారాయణ.....



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలో గత రెండు రోజులుగా ప్రధాన రహదారిపై మున్సిపల్ అధికారులు చేపడుతున్న కూల్చివేతల చర్యలను బీజేపీ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో వ్యాపారాలు మందగించి చిన్న వ్యాపారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం పేదల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ఇటువంటి చర్యలు "పేదోడి పొట్ట మీద కొట్టినట్టే" అని వ్యాఖ్యానించారు.నాలాలపై నిర్మించిన ఇళ్లు,నాలుగు,ఐదు అంతస్తుల భవనాలపై చర్యలు తీసుకోకుండా పొట్టకూటి కోసం చిన్నచిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న పేదలపైనే కూల్చివేతలు చేపట్టడం సమంజసం కాదని తిరుపతి అన్నారు.చట్టం అందరికీ సమానంగా అమలు కావాలని,ఎంపిక చేసిన వారిపైనే చర్యలు తీసుకోవడం తగదని పేర్కొన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పరకాల పట్టణం అభివృద్ధిలో వెనుకబడిందని,ప్రస్తుతం కూడా అదే పరిస్థితి కొనసాగడం బాధాకరమని అన్నారు.కూల్చివేతలపై దృష్టి సారించడం కంటే వాటిని పక్కనపెట్టి పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు,ప్రజా సమస్యల పరిష్కారంపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించాలని కోరారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి చిన్న వ్యాపారుల జీవనోపాధికి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని,భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు ముందు సంబంధిత వ్యాపారులకు ముందస్తు నోటీసులు జారీ చేసి చట్టబద్ధమైన విధానాన్ని అనుసరించాలని డిమాండ్ చేశారు.

# చలివాగు ప్రాజెక్టు నుండి నీటిని వెంటనే విడుదల చేయాలి



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలం జోగం పల్లి గ్రామంలోని చలివాగు ప్రాజెక్టులోని నీటిని విడుదల చేయాలని ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు,తీవ్రమైన నీటి ఎద్దడి నేపథ్యంలో రైతాంగం పంటలను కాపాడు కోవడా నికి తీవ్ర ఇబ్బందులు పడుతు న్న నేపథ్యంలో చలివాగు ప్రాజెక్టులో 16 ఫీట్ల నీటి నిలు వను మెయింటైన్ చేస్తూ వెంటనే దిగువ ప్రాంతాల రైతు లకు నీటిని విడుదలచేయాలి. ఇప్పటికే వేసిన నారుమల్లు ఎండిపోయే దశలో ఉన్నా యని, నీరు అందకపోతే భారీ నష్టం వాటిల్లుతుందని ప్రభు త్వాన్ని హెచ్చరిస్తున్నాం. చలి వాగు ప్రాజెక్టుఆశ్రయించుకుని ఉన్న వేలాది ఎకరాల్లో వరి పంటలు వేయక, వేసిన పంట లుఎండు ముఖం పట్టాయి. రైతులు అప్పులు చేసిఎంతో శ్రమించి వేసిన పంటలు కళ్లముందే ఎండిపోతుంటే అధికారులు, పాలకులు పట్టిం చుకోకపోవడం బాధాకరం. సరైన సమ యంలో నీటిని విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ప్రభుత్వం స్పందించి రెండు రోజుల్లో చలివాగు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయాలి. లేనిపక్షంలో రైతు లందరితో కలిసి భూపా లపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి నేతృత్వంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లి మేమే గేట్లు ఎత్తు తామని హెచ్చరిం చారు ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, గోవిం దాపూర్ సర్పంచ్ దాసి స్వాతి-శ్రావణ్ కుమార్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మార పెల్లి నందం, గంటా శ్యాంసుం దర్ రెడ్డి, గాదె రాజేందర్, మారపెల్లి మోహన్, గడిపే విజయ్, మేకల వెంకటేశ్వర్లు, నర్ర రాజు, చెన్నబోయిన అజయ్ కుమార్, అరికిల్ల ప్రసాద్, దైనంపల్లి కరుణ్ బాబు, వైద్యుల సాంబరెడ్డి, సావుల్ల కిష్టయ్య, కలువాల నరేందర్, ఉదరి మహేష్ పాల్గొన్నారు.

# మందమర్రిలో నకిలీ టాటా చాయ్‌పత్తి బట్టబయలు

## టాటా పేరుతో నకిలీ చాయ్‌పత్తి విక్రయం.. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ దాడిలో గుట్టురట్టు....



**మంచిర్యాల, నేటిధాత్రి:** మందమర్రి టోల్‌గేట్ సమీపంలోని ఓ ఫుడ్ కోర్టులో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో టాటా బ్రాండ్ పేరుతో విక్రయానికి ఉంచిన నకిలీ చాయ్‌పత్తి ప్యాకెట్లు బయటపడ్డాయి.శుక్రవారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో బ్లూ కోట్ సిబ్బంది రాజేందర్,సురేందర్‌తో కలిసి చేపట్టిన తనిఖీల్లో
ఈ అక్రమ విక్రయం వెలుగులోకి వచ్చింది.
అసలైన టాటా చాయ్‌పత్తిని పోలి ఉండే ప్యాకింగ్‌తో వినియోగదారులను మోసం చేసే ఉద్దేశంతో నకిలీ ఉత్పత్తులను విక్రయానికి ఉంచినట్లు అధికారులు గుర్తించారు.వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని,
ఫుడ్ కోర్టు నిర్వాహకుల నుంచి వివరాలు సేకరించారు.నకిలీ ఉత్పత్తుల సరఫరా వెనుక ఉన్న వారిని గుర్తించి,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ బ్రాండెడ్ ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేసే సమయంలో ప్యాకింగ్ నాణ్యత,తయారీ తేదీ,గడువు తేదీ,ఎంఆర్పీ,నాణ్యత ప్రమాణాల గుర్తులను తప్పనిసరిగా పరిశీలించాలని వినియోగదారులకు సూచించారు.నకిలీ ఉత్పత్తులపై సమాచ


# కూల్చివేతలు నిలిపివేయాలి

## పేదల జీవనోపాధికి భంగం కలిగించొద్దు....బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి.....



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలో గత రెండు రోజులుగా ప్రధాన రహదారిపై మున్సిపల్ అధికారులు చేపడుతున్న కూల్చివేతల చర్యలను బీజేపీ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో వ్యాపారాలు మందగించి చిన్న వ్యాపారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం పేదల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ఇటువంటి చర్యలు "పేదోడి పొట్ట మీద కొట్టినట్టే" అని వ్యాఖ్యానించారు.నాలాలపై నిర్మించిన ఇళ్లు,నాలుగు,ఐదు అంతస్తుల భవనాలపై చర్యలు తీసుకోకుండా పొట్టకూటి కోసం చిన్నచిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న పేదలపైనే కూల్చివేతలు చేపట్టడం సమంజసం కాదని తిరుపతి అన్నారు.చట్టం అందరికీ సమానంగా అమలు కావాలని,ఎంపిక చేసిన వారిపైనే చర్యలు తీసుకోవడం తగదని పేర్కొన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పరకాల పట్టణం అభివృద్ధిలో వెనుకబడిందని,ప్రస్తుతం కూడా అదే పరిస్థితి కొనసాగడం బాధాకరమని అన్నారు.కూల్చివేతలపై దృష్టి సారించడం కంటే వాటిని పక్కనపెట్టి పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు,ప్రజా సమస్యల పరిష్కారంపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించాలని కోరారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి చిన్న వ్యాపారుల జీవనోపాధికి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని,భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు ముందు సంబంధిత వ్యాపారులకు ముందస్తు నోటీసులు జారీ చేసి చట్టబద్ధమైన విధానాన్ని అనుసరించాలని డిమాండ్ చేశారు.

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మెంబర్ వనపర్తి నరేష్ నియామకం



(IHRRTI COUNCIL)
INDIAN HUMAN RIGHTS & RTI COUNCIL
★ MEMBERSHIP ID CARD ★
Member Name : NARESH KUMAR NARAHARI
Membership ID : IHRRTIC152
State/District : TG/WANAPARTHY
Blood Group : B+
Valid Till : 16/07/2027
Authorized Signatory IHRRTI Council
SERVICE ★ JUSTICE ★ TRANSPARENCY ★ HUMAN RIGHTS ★ RTI AWARENESS

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఆర్యవైశ్యుడు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మెంబర్ గా నియామకం అయ్యారు ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయం ఢిల్లీలో ఉంటుందని ఆయన తెలిపారు ఈ మేరకు ఆయన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఢిల్లీ వారికి కృతజ్ఞతలు తెలిపారు నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు జస్టిస్ రామ సుబ్రహ్మణ్యం ప్రధాన కార్యదర్శి భరత్ లాల్ ఈ హ్యూమన్ రై ట్స్ కౌన్సిల్ మెంబర్ గా నియామకం కావడానికి కృషి చేసిన రాష్ట్ర ప్లాని శీగ్ బోర్డ్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు నరేష్ కౌన్సిల్ మెంబర్ గా నియామకం అయినశీ కు వనపర్తి వర్తక సంఘం సీనియర్ కమిటీ నాయకులు సలహాదారుడు బచ్చు దయానంద్ శెట్టి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు ప్రముఖ వ్యాపారి నరహరి నరేష్ శెట్టి భవిష్యత్తులో ఢిల్లీ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో రాజకీయంగా కార్పొరేషన్ పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు

# రోడ్డు విస్తరణ పేరుతో చిరువ్యాపారులను వేధించొద్దు



## పునరావాసం కల్పించిన తర్వాతే చర్యలు చేపట్టాలి... కమిషనర్ కు బీజేపీ నాయకుల వినతిపత్రం...

**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలో రోడ్డు విస్తరణ పేరుతో దశాబ్దాలుగా జీవనోపాధి సాగిస్తున్న చిరు వ్యాపారులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా తొలగించే ప్రయత్నాలు ఆపాలని బీజేపీ పరకాల పట్టణ శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో వ్యాపారాలు మందగించిన నేపథ్యంలో పేదల జీవనోపాధికి భంగం కలిగించే చర్యలు సరికావన్నారు. అభివృద్ధి పనులకు తమ పార్టీ వ్యతిరేకం కాదని,అయితే ప్రభావితమయ్యే వ్యాపారులకు ముందుగా పునరావాసం,ప్రత్యామ్నాయ వ్యాపార స్థలాలు కల్పించిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కోరారు. వ్యాపారుల సంఘాలతో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపాలని,పునరావాసం లేకుండా బలవంతపు తొలగింపులు కొనసాగితే ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.పీ.జయంతీలాల్,దేవునూరి మేఘనాథ్,పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయ్ కుమార్,బెజ్జంకి పూర్ణచారి,ఆకుల లావణ్య శ్రీధర్,పీఏసీఏ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి,జిల్లా కోశాధికారి ఎర్రం రామన్న,రాష్ట్ర నాయకుడు కాచం గురు ప్రసాద్,పట్టణ ప్రధాన కార్యదర్శి సంగా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాలకు ప్రత్యేక దశ షెడ్యూల్ విడుదల



## జూలై 20 నుంచి 26 వరకు దోస్త్ ద్వారా నమోదు...

**పరకాల, నేటిధాత్రి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రవేశాల కోసం దోస్త్(డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ)ప్రత్యేక దశ షెడ్యూల్ విడుదలైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.సంతోష్ కుమార్ తెలిపారు. ఈ ప్రత్యేక దశలో విద్యార్థులు జూలై 20 నుంచి 26వ తేదీ వరకు దోస్త్ పోర్టల్‌లో నమోదు చేసుకుని అడ్మిషన్ పొందవచ్చని పేర్కొన్నారు.గత మూడు దశల్లో ప్రవేశం పొందని విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అడ్మిషన్లకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే కళాశాల దోస్త్ టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ డి.సంజయ్ కుమార్, 9573956412 గల నంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు. పరకాల పరిసర ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ అందుబాటులో ఉందని ప్రిన్సిపాల్ వెల్లడించారు.

# పుట్టినరోజు వేడుకలు హాజరైన ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ..!




**జహీరాబాద్, నేటిధాత్రి:** ఎమ్మార్పిఎస్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ కూతురు ఏంజెల్ ఏమిమా మొదటి పుట్టినరోజు సందర్భంగా ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ జరిగిన వేడుకలు హాజరైన ప్రముఖులు ఎమ్మార్పిఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి డా. తాటికొండ రాజయ్య, మాజీమంత్రి డా. ఎ. చంద్రశేఖర్, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, ప్రముఖ ప్రజాకవి దప్పోల్ల రమేష్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఏర్పుల నరోత్తం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవిందు నరేష్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎమ్మెస్సెఫ్, ఎమ్మెస్పీ జిల్లా బాధ్యులు మరియు పలువురు సర్పంచులు, మాజీ జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో. మాజీ జెడ్పిటిసి బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. కోడి అంతయ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం. నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య మాట్లాడుతూ. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి



మండలం జిల్లెల్ల గ్రామంలో. (N5TG). టెక్నాలజీ. సంస్థ. అకాశీరపు రవి. మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య లఆధ్వర్యంలో. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా కంటి. దంత. ENT. పరీక్షలతోపాటు. కంటి సమస్యలపై వైద్యులు ఉచితంగా పరీక్షలు చేసి. ప్రజలకు సలహాలు సూచనలు చికిత్స అందించారు అవసరమైన తదుపరి చికిత్స కంటి ఆపరేషన్ల కోసం గుర్తించారు.. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంతో. N5TG. టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించుట జరిగిందని. ఇందులో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు. వచ్చి చికిత్సలు చేయించుకున్నారని. మంచి విశేష స్పందన.ఆదరణ లభించిందని .తమకు మరింత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చిందన్నారు భవిష్యత్తులో కూడా ఆరోగ్యం. విద్య. సామాజిక. సేవల.సంబంధించిన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని. తెలియజేస్తూ. వైద్య బృందం రోగులకు ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన కల్పించి. జీవనశైలిలో పాటించాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగిందనిఈ వైద్య శిబిరానికి సేవలందించిన. శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్. డాక్టర్ భానుచందర్. ఆపిల్ హాస్పిటల్. డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి. ఈఎన్టి. కేర్ హాస్పిటల్ మోహనకృష్ణతో పాటు. కంటి ఆపరేషన్లకు సహకరించిన లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారితో మాట్లాడి ఉచిత కంటి ఆపరేషన్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలుపుతూ. వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో. జిల్లెల్ల గ్రామ సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్. ఉప సర్పంచ్ మొగిలి కర్ణాకర్. సింగిల్ విండో మాజీ చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్. మాజీ ఎంపీపీ. పూ సవెల్లి. సరస్వతి. జిల్లెల్ల మాజీ సర్పంచ్ మాట్ల మధు. పబ్బతి విజయేందర్ రెడ్డి. పుష్ప రామలక్ష్మి. సమ్మెక్క్య సంఘం వివో. కోమటి రాజిరెడ్డి. మాజీ సర్పంచ్ పోరండ్ల మురళీధర్. దళిత సంఘాల నాయకులు మాట్ల శంకర్. మాజీ ఉపసర్పంచ్ సతీష్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ములుగు నూతన ఎస్ హెచ్‌ఓను కలిసిన బీజేపీ మండల అధ్యక్షుడు



**మల్లంపల్లి, నేటిధాత్రి:** ములుగు జిల్లా కేంద్రం పోలీస్ స్టేషన్‌కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ మల్లంపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బైకాని
మహేందర్ యాదవ్ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి, వారి సేవలు
ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్లంపల్లి మండల ఉపాధ్యక్షులు మచ్చిక రవి గౌడ్, కొండ యుగేందర్, మండల ప్రధాన కార్యదర్శి ఎండిగ రాజు, రాగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


# ఏఐటీయూసీ పోరాట ఫలి తమే తాడిచర్ల ఓసి 2 బ్లాక్ సింగరేణి కేటాయింపు

## ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** సింగరేణికి తాడిచెర్ల ఓసి 2 బ్లాక్ కేటాయించడం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ పోరాట ఫలితమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కెటి కే-6 ఇంక్లైన్లో తాడిచర్ల-2 ఓపెన్‌కాస్ట్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా కెటికె-6లో పిట్ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తాడిచర్ల-2 ఓపెన్‌కాస్ట్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించినందుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. అలాగే, తాడిచర్ల-2 బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని మొదటి నుంచి ఉద్యమాలు ప్రారంభించింది ఏఐటియుసి సంఘమే నని సందర్భంగా గుర్తు చేశారు. తాడిచర్ల ఓసి 2 బ్లాక్ కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నోసార్లు ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు నిర్వహించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధిత అధికారులకు పలుమార్లు మెమోరాండాలు సమర్పించామని తెలిపారు. కార్మికుల ఉద్యోగ భద్రత, సింగరేణి అభివృద్ధి కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడిందని, ఆ పోరాట ఫలితమే నేడు తాడిచర్ల-2 బ్లాక్ సింగరేణికి రావడమని పేర్కొన్నారు. అదేవిధంగా, వెంకటాపురం ఓపెన్‌కాస్ట్ ఓసి ప్రాజెక్టును కూడా సింగరేణికి కేటాయించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఇటీవల భూపాలపల్లిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరడం జరిగిందన్నారు. అలాగే, సింగరేణి కార్మికుల కోసం సొంత ఇంటి పథకాన్ని తిరిగి అమలు చేయాలని, పెర్క్స్ పై ఇన్‌కమ్ ట్యాక్స్‌ను రద్దు చేయాలని, 12వ వేజ్ బోర్డును త్వరితగతిన అమలు చేయాలని, మెడికల్ బోర్డు సమస్యలను పరిష్కరించాలని, అలాగే కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కమిటీ సభ్యులు నూకల చంద్రమౌళి, సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణమూర్తి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రాజన్న, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు గణేష్, రాంబాబు, సత్యనారాయణ, షిఫ్ట్ ఇంచార్జీలు వేణు, సిద్ధయ్య, శ్రీధర్, రాంబాబు, కనకయ్య, మధుకర్, మైన్స్ కమిటీ సభ్యులు సురేష్, శ్రీనివాస్, సీనియర్ నాయకులు జగన్, బ్రహ్మచారి, నరసింహ, ఓదెలు, అబి, కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

# దోస్త్" స్పెషల్ ఫేజ్ ద్వారా డిగ్రీ కోర్సుల్లో దరఖాస్తు చేసుకోండి.



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** దోస్త్ స్పెషల్ ఫేజ్ లో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ ఏ, బీ కాం.ప్రథమ సంవత్సరం కోర్సుల్లో చేరటానికి ఈ నెల 20 నుంచి 26 వరకు దరఖాస్తు చేసుకోవాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు "దోస్త్"ద్వారా డిగ్రీ కోర్సుల్లో దరఖాస్తు చేసుకోని విద్యార్థులు 400 రూపాయల రిజిస్ట్రేషన్ చార్జి చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటి వరకు వివిధ కళాశాలల్లో సి.సి ఓ.టి.పి ద్వారా చేరిన విద్యార్థులకు మాత్రం ఈ "దోస్త్–స్పెషల్ దశ"లో అవకాశం లేదని ఆయన గుర్తు చేశారు. "ఇంటర్" ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇదే చివరి అవకాశమని,ఈ అవకాశాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకయ్య పిలుపునిచ్చారు.

# సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

## వార్డు అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం



**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం కోసం నూతన వార్డు అధ్యక్షుల నియామక ప్రక్రియను ప్రారంభించారు. సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూర దేవరాజు ఆధ్వర్యంలో



పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటనలు నిర్వహిస్తూ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.శుక్రవారం పట్టణంలోని 10, 11, 12, 24వ వార్డుల నూతన అధ్యక్ష పదవుల కొరకు ఆశావహుల నుండి దరఖాస్తులను సేకరించారు. జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు మాట్లాడుతూ "పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తూ, సంస్థాగత బలోపేతానికి శ్రమించే నాయకులు, కార్యకర్తలకే వార్డు అధ్యక్షులుగా అవకాశం కల్పిస్తామని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడం.ప్రజల్లో పార్టీ పట్ల మరింత మద్దతును కూడగట్టడం.తదుపరి చర్యలు:వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరలోనే అర్హులైన నాయకులకు ఆయా వార్డుల బాధ్యతలను అప్పగించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో ఆర్టిఏ నెంబరు సంగీతం శ్రీనాథ్, మాజీ వైస్ ఎంపీపీ చల్ల హరికృష్ణ, ఆకునూరి బాలరాజు, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దేవరాజ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుంకరి సాయి, ఆడెపు ప్రసాద్, సదుల గంగాధర్, కోలకాని రాజేశం, నాగభూషణం, మ్యాన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గోక సుధాకర్ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన మున్సిపల్ ఛైర్‌పర్సన్



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కీ.శే.గోక సదానందం కుమారుడు గోక సుధాకర్ మృతికి నర్సంపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్,టీపీసీసీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మీరామానంద్ సంతాపం వ్యక్తం చేశారు. శ్రద్ధాంజలి ఘటించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, మాజీ వార్డు సభ్యుడు గండి గిరి గౌడ్, కాంగ్రెస్ నాయకులు మేరుగు కిరణ్, భూక్య గణేష్, చీకటి శివమణి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ ఛైర్‌పర్సన్



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలోని సరోజినీదేవి రోడ్డులో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మతల్లి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్, టీపీసీసీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మీరామానంద్ పెద్దమ్మతల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు, కుల పెద్దలు, సంఘ ప్రతినిధులు ఛైర్‌పర్సన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ పెద్దమ్మతల్లి అమ్మవారి చల్లని ఆశీస్సులు ముదిరాజ్ కుల బాంధవుల కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.సరోజినీదేవి రోడ్డులోని పెద్దమ్మతల్లి ఆలయ ఆవరణలో కమిటీ హాల్ నిర్మాణానికి సంబంధించి ముదిరాజ్ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారని, దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. గతంలో రూ.10 లక్షల వ్యయంతో కమిటీ హాల్ నిర్మాణం, ఆలయంలో బోర్‌వెల్ ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు ఎమ్మెల్యే సహకారంతోనే జరిగాయని గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా ముదిరాజ్ సంఘ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సరోజినీదేవి రోడ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొలువుల వెంకటేశ్వర్లు,



సొసైటీ డైరెక్టర్ కీసరి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ములుకల వినోద్--సాంబయ్య, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, ఉపాధ్యక్షుడు ములుకల మనీష్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవి, కాట రఘు, కీసరి రాంబాబు, కాట రాహుల్, కాట అఖిల్, ఉప్పుల షాలోమ్, చీకటి శివమణి, కీసరి భార్గవ్, ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కుమారస్వామికి సన్మానం



**భూపాలపల్లి, నేటిధాత్రి:** క్వాలిటీ డిపార్ట్‌మెంట్‌కు ఇటీవలే నూతనంగా నియమితులైన అడిషనల్ మేనేజర్ టి. కుమారస్వామి ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు ఏ ఐ టి యు సి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో క్వాలిటీ డిపార్ట్‌మెంట్ పిట్ సెక్రటరీ దారా పోచయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కె. కార్తిక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ. కుమార్, షిఫ్ట్ ఇన్‌చార్జీలు ఎం. రవికృష్ణ, ఎస్. మధుకర్, జి. శ్రీనివాస్, క్వాలిటీడిపార్ట్‌మెంట్, శాంప్లింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఎల్-నినో ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలి



## దుగ్గొండి, రేకంపల్లి, చంద్రయ్యపల్లి గ్రామాల్లో అవగాహన కార్యక్రమం....

**దుగ్గొండి, నేటిధాత్రి:** ప్రస్తుత వానాకాలం--2026 సీజన్‌లో ఎల్–నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి గాజుల శ్యామ్ సూచించారు. ఈ మేరకు దుగ్గొండి మండలంలోని చంద్రయ్యపల్లి,దుగ్గొండి, రేకంపల్లి గ్రామాల్లో క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓలు భారతి,వైజయంతి,హనుమంతు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఓ శ్యామ్ మాట్లాడుతూ ఎల్–నినో వల్ల సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, వర్షాల మధ్య ఎక్కువ విరామాలు ఏర్పడటంతో భూగర్భ జలమట్టం తగ్గి సాగునీటి కొరత తలెత్తవచ్చని వివరించారు. దీర్ఘకాల పంటలైన వరి, మొక్కజొన్న, పత్తి, ఎండుమిర్చి వంటి పంటలకు అధిక నీటి అవసరం ఉండటంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉ ందని హెచ్చరించారు.దీంతో రైతులు తక్కువ నీటితో సాగయ్యే, తక్కువ కాలవ్యవధి కలిగిన ఆరుతడి పంటలైన కందులు, పెసలు, మినుములు, ఉలవలు, ఆముదం, నువ్వులు, జొన్నలు, సజ్జలు, రాగులు తదితర చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ పంటలు వర్షాభావ పరిస్థితులను తట్టుకొని మెరుగైన దిగుబడిని ఇచ్చే అవకాశముందని తెలిపారు. రైతులు వర్షాల పరిస్థితిని పరిశీలించిన తర్వాతే విత్తనాలు వేయాలని, కరువును తట్టుకునే తక్కువ కాలవ్యవధి రకాలను ఎంపిక చేసుకోవాలని, నేలలో తేమను నిల్వ ఉంచే పద్ధతులను పాటించాలని, వర్షపు నీటిని పొలాల్లో నిల్వ చేసే చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాల మేరకే పంటల ఎంపిక, సాగు చేపట్టి నష్టాలను తగ్గించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాల్లో పలువురు రైతులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


# భవన నిర్మాణ కార్మికులకీలక సమావేశం

## కూలీ రేట్లపై తీర్మానం..ఈ నెల 26 నుంచి సమ్మెకు పిలుపు...



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో కార్మికుల సమస్యలు, కూలీ రేట్లపై కీలక తీర్మానాలు చేశారు.సంఘం పట్టణ అధ్యక్షుడు పసుల అన్నస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి తాడిశెట్టి మహేందర్,కోశాధికారి చందనాల శ్రీనివాస్ పాల్గొన్నారు. సమావేశంలో అంతర్రాష్ట్రాల నుంచి వచ్చిన కొంతమంది మేస్త్రీలు ఇంటి యజమానుల వద్ద అధిక కూలీ రేట్లు వసూలు చేస్తున్నారని చర్చించారు.వారిని సమావేశానికి పిలిపించి,స్థానికంగా అమలులో ఉన్న కూలీ రేట్ల ప్రకారమే పని చేయాలని ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.సంఘం నిర్ణయించిన కూలీ రేట్ల వివరాలను బోర్డుల రూపంలో ప్రదర్శిస్తున్నామని,ఇంటి యజమానులు వాటి ప్రకారమే కూలీ చెల్లించాలని, అదనంగా చెల్లించవద్దని విజ్ఞప్తి చేశారు.అలాగే భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఈ నెల 26వ తేదీ నుంచి పరకాల పట్టణంలో నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు పసుల అన్నస్వామి ప్రకటించారు.ఈ సమావేశంలో సహాయ అధ్యక్షుడు బి.రవి,ప్రధాన కార్యదర్శి తాడిశెట్టి మహేందర్,కోశాధికారి చందనాల శ్రీనివాస్‌తో పాటు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో సింగరేణి ఉద్యోగి మృతి



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** శ్రీరాంపూర్ ఏరియాలోని సివిల్ విభాగంలో ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బత్తుల రాజు గుండె సంబంధిత అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఏరియా ఆసుపత్రిలో శు క్రవారం మృతి చెందారు.బత్తుల రాజుకు భార్యతో పాటు ఒక కుమార్తె,ఒక కుమారుడు ఉన్నారు.కుమార్తె వైద్యురాలిగా సేవలందిస్తుండగా, కుమారుడు యాంత్రిక ఇంజినీరింగ్ పూర్తి చేసి హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారు.బత్తుల రాజు మృతి పట్ల కుటుంబ సభ్యులు, సహోద్యోగులు,స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన సేవలను స్మరించుకుంటూ పలువురు ఘన నివాళులర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పెద్దమ్మ గుడిలోగత 75 శుక్రవారాలుగా కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ



**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గత 75 శుక్రవారాలుగా దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మరియు అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ, దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణను కొనసాగిస్తున్నామని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ ఆలయంలో ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, డిస్పోజలు గ్లాసులు గాని, వాడకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించామని, మోదుగాకుల విస్తార్లలో భోజనాలు పెడుతున్నామని తెలియజేసినారు.రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ అన్న ప్రసాద వితరణలో పాల్గొనాలనుకునేవారు ఈ నెంబర్లకు 9908440540, 9989737010 సంప్రదించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మఫౌండేషన్ అధ్యక్షులు మరియు ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్,కర్రె స్వామి, దూలం కనకయ్య,కొలిపాక కనుకయ్య, కొలిపాక ఎల్లయ్య, 9వ వార్డు సభ్యులు గంధం ప్రశాంత్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు బండారి సందీప్,దూలం వెంకటేష్, కొలిపాక నరేష్,దూలం సురేష్, గంజి వాసు,గంజి శశికాంత్ గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# దేశరాజుపల్లి లో అజరా హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం..



**కమలాపూర్, నేటిధాత్రి:** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలము దేశరాజుపల్లి గ్రామంలో శు క్రవారం ఆజర ప్రైవేట్ వైద్యశాల వరంగల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో గ్రామానికి చెందిన సుమారు 150 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి కావలసిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అజర హాస్పిటల్ పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు దానిలో భాగంగా దేశరాజ్ పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యురాలు సాయి పావని తెలిపారు.తమ గ్రామంలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా అందించినందుకు గ్రామ సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమార్ ఆజర హాస్పిటల్ వారికి మరియు వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన గ్రామానికి చెందిన విష్ణుదాస్ సురేందర్ రావు గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో వైద్యులు సాయి పావని, వినీల్, హేమగిరి, విష్ణుదాస్ సురేందర్ రావు, స్నేహ, దివ్య,చందు, దేశరాజుపల్లి గ్రామ సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమారస్వామి,మాజీ ఎంపీటీసీ శైలజ నాగేందర్,నాయకులు దాసరి రాములు,తుమికి తిరుపతి రాజు, ఇజ్జగిరి సంపత్,విష్ణుదాస్ గోపాల్ రావు,సురావ్ సదయ్య, రాజయ్య కృష్ణ లతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులకు ఆర్డీవో వెంకన్న స్ఫూర్తిదాయక సందేశం



**కేయు క్యాంపస్, నేటిధాత్రి:** యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్), హనుమకొండ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అల్యూమ్నీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "100 ఇయర్స్ -- 100 జ్ఞాపకాలు " కార్యక్రమంలో భాగంగా కళాశాల పూర్వ విద్యార్థి, పర్కాల ఆర్డీవో శ్రీ వెంకన్న ఈరోజు ప్రస్తుత విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు శతాబ్ద కాలానికి పైగా గొప్ప చరిత్ర, విశిష్ట వారసత్వం ఉందని పేర్కొన్నారు. ఈ కళాశాలలో విద్యనభ్యసించిన అనేక మంది దేశ, రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవులను అలంకరించి సమాజానికి సేవలందిస్తున్నారని తెలిపారు. అలాంటి గొప్ప విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్యసాధన కోసం కష్టపడి చదివి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.భావి భారత నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషిస్తారని, విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం శ్రమిస్తే జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. తన విద్యార్థి దశలో కళాశాల అందించిన విలువలు, మార్గదర్శకత్వం తన ఎదుగుదలకు ఎంతో దోహదపడినట్లు గుర్తుచేసుకుంటూ, ప్రస్తుత విద్యార్థులు కూడా కళాశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్యూమ్నీ అసోసియేషన్ డైరెక్టర్ డాక్టర్ టి. నాగయ్య, డాక్టర్ చందర్, డాక్టర్ విజయ్, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి వొకేషనల్ కళాశాలలో షీ టీమ్ అవగాహన కార్యక్రమం

## విద్యార్థులకు చట్టాలు, మహిళల భద్రతపై ఎస్ఐ స్వాతి అవగాహన...



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట--నెక్కొండ రోడ్డులోని భద్రకాళి వొకేషనల్ కళాశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ స్వాతి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, సామాజిక మాధ్యమాల సురక్షిత వినియోగం, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.మహిళలు, యువతకు ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే పోలీసులను లేదా షీ టీమ్‌ను సంప్రదించాలని, చట్టపరమైన రక్షణ అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండి సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది మౌలాల్, తిరుపతి మహిళ కానిస్టేబుల్ భవ్య,కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మండలం షేకాపూర్ తండా సర్పంచ్ మోహన్ కేతవత్ గారి జన్మదిన సందర్భంగాఎఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ,మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం,ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరూ రాథోడ్,బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, చందు ,రాథోడ్ భీమ్ రావు నాయక్,శ్రీనివాస్, కేషు సింగ్,సంజు పవార్,ప్రేమ్ సింగ్,ప్రకాష్,నరేష్,రవి చౌహాన్,గులాబ్ సింగ్,విజయ్ రాథోడ్,అర్జున్,పవన్,మేఘనాథ ,తదితరులు .

# శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి 54వ ర్యాంకు సాధించిన బోమ్మకంటి శ్రావిక

గ్రామ పెద్దలు అభినందనలు



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలం గట్లకా నిపర్తిలో డిగ్రీ ప్రవేశానికి ఇటీవల నిర్వహించిన సెంట్రల్ లెవెల్ (సియుఈటి)పరీక్షలో బొమ్మకంటి కావేరి - నాగరాజు దంపతుల ప్రథమ పుత్రిక శ్రా విక ఎంపిక తను ఎంచుకున్న సబ్జెక్టుకు సంబందించి 54 వ ర్యాంక్ సాధించి ఢిల్లీలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లో సీట్ సాధించిడం జరిగింది. ఒకటి నుండి 4వ తరగతి వరకు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పరకాల, ఐదు నుంచి 8 వరకు టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్, 9,10వ తరగతి (సి ఓఈ)గౌలీదొడ్డి కరీంనగర్, అదేవిధంగా ఇంటర్మీడియట్ కూడా పూర్తి చేసింది. తను జీవితంలో మరెన్నో విజయాలు సాధించాలని అభినందనలు తెలిపారు అత్యుత్తమ ప్రతిభతో ప్రతిష్టా త్మక యూనివర్సిటీలో సీట్ సాధించిన బొమ్మకంటి శ్రావిక కు గ్రామ అభివృద్ధి కమిటీ మరియు గ్రామ పెద్దలు గడ్డం కేశవమూర్తి, వైనాల విజయ కుమారస్వామి, గుర్రం అశోక్, చెన్నబోయిన అజయ్ బొమ్మ కంటి ఆనందం సాంబయ్య, రాజేందర్, విక్టర్ యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ సురేష్ అభినందనలు తెలిపారు

# సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సుకు

**యువత భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయండి..నిరుద్యోగ యువతీ యువకుల్లారా... మన హక్కుల సాధన కోసం ఐక్యతగా ముందుకు సాగుదాం...బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వొల్లాల శ్రీకాంత్ గౌడ్...**



**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండలం లో ఏర్పాటు చేసిన విలేకురుల సమావేశం లో మాట్లాడుతు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "యువ సంగ్రామ సదస్సు" ఈ నెల జులై 18న ఉదయం 10 గంటలకు సరూర్‌నగర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించనున్నట్లు బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు వొల్లాల శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో "యూత్ డిక్లరేషన్" పేరుతో తెలంగాణ యువతకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా నిరుద్యోగ యువతను తీవ్రంగా నిరాశపరిచిందని విమర్శించారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, యువత సంక్షేమం వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ యువత సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు, యువత హక్కుల సాధన కోసం ఈ యువ సంగ్రామ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ యువజన సంఘాన్నిగ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి: పుల్ల మల్లయ్య

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** దళితులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో అంబేద్కర్ యువజన సంఘాన్ని గ్రామస్థాయి నుంచే బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత, AYS రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత, AYS మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో, రాష్ట్రంలోని పలు గ్రామాల్లో దళితులపై దాడులు, అవమానాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశాలపై తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అంబేద్కర్ గారి ఆలోచనలు, ఆశయాలు, భారత రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు, రిజర్వేషన్లు, ఓటు హక్కు



రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. దళిత వర్గాలకు SIR - ప్రత్యేక సమగ్ర సవరణ గురించి అవగాహన కల్పించాలని, దీూాల వద్దకు తీసుకెళ్లి ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేయించాలని సూచించారు. ఈ సందర్భంగాశ్రూ వ్యవస్థాపకులు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అవార్డు గ్రహీత డాక్టర్ జేబీ రాజు, రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ ఆవిలయ గార్ల నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. దళిత, బడుగు, బలహీన వర్గాలతో పాటు ఉద్యోగులు, మేధావులు, అంబేద్కర్ వాదులు కుల, మతాలకు అతీతంగా అందరూ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ రుసుము 100 గా నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో AYS జిల్లా సీనియర్ నాయకులు మంద సాంబయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి రాజేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల భద్రయ్య, MRPS మండల అధ్యక్షులు అంతడుపుల సారంగపాణి, టేకుమట్ల మండల కన్వీనర్ మారపల్లి కొమురయ్యతో పాటు బండారి రాజు, సంగీ రవి, కుమ్మరి సాంబయ్య, నంద సుధాకర్, మంద తిరుపతి, దర్శనాల చంద్రమౌళి, దొడ్ల సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల తర్వాత ఈఎస్ఐలో స్టాఫ్ నర్సుల నియామకాలు

**247 మందికి నియామక పత్రాలు పంపిణీ చేసిన మంత్రి వివేక్,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క...మొత్తం 599 పోస్టుల భర్తీకి ప్రభుత్వ చర్యలు...రామగుండం సహా మూడు చోట్ల కొత్త ఈఎస్ఐ ఆస్పత్రులు..."ఉద్యోగంగా కాదు.. సేవగా భావించి పనిచేయాలి" -- కొత్త నర్సులకు మంత్రి పిలుపు...**




**హైదరాబాద్, నేటిధాత్రి:** రాష్ట్రంలోని కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈఎస్ఐ (ఉద్యోగుల రాష్ట్ర బీమా) ఆస్పత్రులను మరింత బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర కార్మిక,గనుల శాఖ మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు. కొమరం భీమ్ ఆదివాసీ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన కొత్తగా నియమితులైన స్టాఫ్ నర్సులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 15 ఏళ్ల తర్వాత నిర్వహించిన నియామకాలలో భాగంగా 247 మంది స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందజేశారు.



మొత్తం 599 పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టగా,త్వరలోనే మరో 313 మంది వైద్య, పారామెడికల్ సిబ్బందిని నియమించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈఎస్ఐ ఆస్పత్రుల్లో ఉన్న సిబ్బంది కొరతను పూర్తిగా తొలగించి, కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 లక్షల మంది కార్మికులు, 75 లక్షల మంది లబ్ధిదారులకు ఈఎస్ఐ సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. రామగుండం, శంషాబాద్,కొత్తగూడెంలో కొత్త ఈఎస్ఐ ఆస్పత్రులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే మహబూబ్‌నగర్‌లో 30 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి,నాచారంలో ఈఎస్ఐ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈఎస్ఐ ఆస్పత్రుల పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం రూ.72 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. కొత్తగా నియమితులైన నర్సులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగంగా కాకుండా సేవా భావంతో విధులు నిర్వహించాలి. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో మీ పాత్ర ఎంతో కీలకం అని సూచించారు. దేశంలోనే అత్యుత్తమ కార్మిక ఆరోగ్య సేవల వ్యవస్థగా ఈఎస్ఐని తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

# "విద్యార్థుల చదువుల కంటే శిక్షణలే ముఖ్యమా?"

**టిపిటీఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ విమర్శ....వేసవి సెలవుల్లో నిర్వహించాల్సిన శిక్షణలను విద్యా సంవత్సరం మధ్యలో నిర్వహించాల్సిన అత్యవసరం ఏమిటి? శిక్షణ కారణంగా పాఠశాలల్లో బోధన ఆగిపోతే ఆ నష్టానికి బాధ్యత ఎవరిది? ప్రైవేటు పాఠశాలల మాదిరిగానే ప్రభుత్వ ఉపాధ్యాయులకు కూడా బోధన తప్ప ఇతర కార్యక్రమాలు అప్పగించరాదు...**



**కేసముద్రం, నేటిధాత్రి:** విద్యా సంవత్సరం ప్రారంభమైన వెంటనే వరుసగా ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల బోధనకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు వేసవి సెలవుల్లోనే నిర్వహించాలని టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణల వలన విద్యార్థులు నష్టపోతున్న నేపథ్యంలో ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా టి పి టి ఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో మరియు ప్రధాన కార్యదర్శి నర్సింహ రాజు అర్పణపల్లి పాఠశాలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ మండల అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ ముందుగా కొంతమంది ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు ఆర్‌పీ శిక్షణ, అనంతరం వారు ఉపాధ్యాయులకు పాఠశాలలో ఉన్న సగం మందికి మూడు రోజుల చొప్పున మిగతా ఉపాధ్యాయులకు మరో మూడు రోజులు శిక్షణ ఇవ్వడం వల్ల ఒక పాఠశాలలో దాదాపు ఆరు రోజుల పాటు బోధన దెబ్బతింటోందని,దీనివల్ల నష్టపోతున్నది ఉపాధ్యాయులు కాదు... విద్యార్థులేనని ఆయన వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే శిక్షణలు నిర్వహించడం వల్ల విద్యార్థుల చదువుకు కలిగే నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేసిందా..?,బోధనా రోజుల విలువ ప్రభుత్వం దృష్టిలో లేదా..?వేసవి సెలవుల్లో నిర్వహించాల్సిన శిక్షణలను విద్యా సంవత్సరం మధ్యలో నిర్వహించాల్సిన అత్యవసరం ఏమిటి...?నాణ్యమైన విద్య లక్ష్యమైతే, ముందుగా తరగతి గదిలో బోధన నిరంతరంగా జరిగేలా చూడడం ప్రభుత్వ బాధ్యత కాదా?.." అని ఆయన



ప్రభుత్వాన్ని ఘాటుగా ప్రశ్నించారు. ఇలాంటి తప్పులు అన్ని ప్రభుత్వం చేసి తీరా విద్యార్థుల వెనుకబాటుకు ఉపాధ్యాయులను నిందించడం ప్రభుత్వాలకు సర్వసాధారణమైపోయిందన్నారు. చదువు, విద్యార్థుల నమోదు విషయంలో ప్రైవేటు పాఠశాలలతో పోల్చుతున్న ప్రభుత్వం ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు విద్యాబోధన,విద్యార్థులతో మమేకం కావడం తప్ప వాళ్లకి వేరే పని ఉండదు అనే విషయాన్ని కూడా గుర్తించాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత తరగతులకు అంతరాయం కలిగించే విధంగా శిక్షణలు నిర్వహించే విధానాన్ని ప్రభుత్వం వెంటనే పునఃసమీక్షించాలని విద్యార్థుల చదువులను కాపాడే నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊటుకూరి ప్రణయ్ కుమార్, అప్పాల నాగరాజు, విజయ్, స్వామి, భూక్య శ్రీను,ఏ.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రత సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత

**గీతాంజలి హై స్కూల్‌లో షీ టీం ఆధ్వర్యంలో బాలికల భద్రత, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం....**



**మహబూబాబాద్, నేటిధాత్రి:** మహబూబాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ పి. శబరిష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి హై స్కూల్‌లో జిల్లా షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు మహిళల భద్రత, షీ టీం సేవలు, సైబర్ నేరాల నివారణ, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూమహిళలు, బాలికల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. షీ టీం ద్వారా మహిళలు, బాలికలకు సంబంధించిన ఫిర్యాదులను పూర్తిగా గోప్యంగా స్వీకరించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. షీ టీంను నేరుగా 8712526935 నంబర్ ద్వారా సంప్రదించవచ్చని, అత్యవసర పరిస్థితుల్లో డయల్-100/112 సేవలను వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం సోషల్ మీడియా వినియోగం విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ఫేక్ అకౌంట్లు, ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ మోసాలు, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం వంటి ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏహెచ్‌టీయూ (ఏ హెచ్ టి యు) సిబ్బంది మానవ అక్రమ రవాణా నిరోధక చర్యలపై వివరించగా, భరోసా కేంద్రం ప్రతినిధులు లైంగిక వేధింపులు, బాలలపై నేరాలకు గురైన బాధితులకు అందించే న్యాయ, వైద్య, మానసిక సహాయ సేవల గురించి వివరించారు. మహిళలు, బాలికల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఎలాంటి వేధింపులు, బెదిరింపులు లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైనా వెంటనే షీ టీంను లేదా సమీప పోలీసులను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి హై స్కూల్ కరస్పాండెంట్ కె. రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, అధ్యాపక బృందం, సుమారు 300 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి, ప్రియాంక, ఏహెచ్‌టీయూ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ నాయక్, అరుణ, సుప్రజ, భరోసా కేంద్రం సెంట్రల్ కోఆర్డినేటర్ జోష్ణ, లీగల్ అడ్వైజర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సొంత గణపురం మండలానికి ఇందిరమ్మ ఇండ్లు కు ఎదురుచూపులు

**ఎమ్మెల్యే సొంత ఊరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే గణపురం మండల కేంద్రానికి ఇచ్చినట్టేనా.....ఎమ్మెల్యే సొంత మండలానికి ఇందిరమ్మ ఇండ్లు ఇంతవరకు నోచుకోలేదు....తల్లి లాంటి మండలాన్ని మరిచిన కొడుకు ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్ల జాడ లేదు...**



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ఉన్న షేర్ వాల్ టెక్నాలజీతొ నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించి ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కండే రవి మాట్లాడుతూ ప్రతీ ఇల్లు నాణ్యత లోపంతో కట్టారు వాటిని మొత్తం కూల్చివేసి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన, నిరుపేదలైన గుంట భూమి లేని వారికి అదే స్థలంలో ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం. ఎమ్మెల్యే సొంత మండల కేంద్రంలొ ఇందిరమ్మ ఇల్లకు ఎదురు చూపులు మొదటి దశ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించలేదు. రెండవ దఫా ఆచూకీ ఇంతవరకు లేదు. జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ ,ఎస్టీ అగ్రకులాల్లో ఉండే నిరుపేద వారికి ఇండ్లు కేటాయించాలి వారు ఇంటికి అద్దె చెల్లించలేక ఇంటి చుట్టూ చీరలు ఇంటిపైన పరదాలు కట్టుకుంటే కోతులు చింపివేస్తున్నాయి ఈ అరకొర వర్షాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అందుకు గణపురం మండల కేంద్రానికి 500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి ఈ జిల్లాలో ఉన్న అధికార యంత్రాంగం ఎన్ని సార్లు ఈ మండలానికి వచ్చి పోయిన ఈ మండల ప్రజల కన్నీళ్లు తీర్చే దిశగా ఆలోచించటం లేదు. గత టి.ఆర్.ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో పూర్తిగా విఫలమైంది. అదే దారిలో అధిక మెజార్టీతో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే ప్రయాణం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు ఇల్లు వస్తాయి. అని కలలు కన్నా పేదవారి కలలు కన్నీళ్లుగానే మారాయి. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిజాయితీగా జరిగి ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక త్వరలో చేయకపోతే వచ్చే ఎలక్షన్లలో సత్య నారాయణ రావు చిత్తుచిత్తుగా ఓటమికి గురికాక తప్పదు. దీన్ని ఉదాసీనంగా ఇలాగే వదిలి వేస్తే ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకోలు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే. కలెక్టర్ ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్, ఇంజపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం తయారి రవాణా జెరుగకుండా ఎక్సైజ్ పోలీస్ శాఖలు సమీష్టి గా పనిచేయాలి

**జిల్లా ఎస్పీ సునీతారెడ్డి..**



**వనపర్తి, నేటిదాత్రి:** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ సునిత రెడ్డిని వనపర్తి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎం. లింగాచారి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను ఎస్పీకి అందజేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పోలీసు,శాఖ ఎక్సైజ్ శాఖల మధ్య సమన్వయం అవసరమని ప్రజా ప్రయోజనాలు కీలకమని అన్నారు మాదకద్రవ్యాలు, అక్రమ మద్యం తయారీ మరియు రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడంలో రెండు శాఖలు సమిష్టిగా పనిచేస్తే మరింతమంచి ఫలితాలు సాధించాలన్నారు .ప్రజల ఆరోగ్యంశాంతి భద్రతలను కాపాడటం ప్రతి ప్రభుత్వ శాఖ యొక్క ఉమ్మడి బాధ్యతని పోలీసు, ఎక్సైజ్ శాఖలు పరస్పర సహకారంతో పనిచేస్తూ అక్రమ మద్యం మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి ఉండాలని ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందిస్తూ సురక్షిత సమాజ నిర్మాణానికి కలిసి కృషి చేయాలని ఎస్పీ సూచించారు.

# పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలి

**అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్....సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు అంగన్వాడీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ తనిఖీ....**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులోని అంగన్వాడి కేంద్రంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని కోడిగుడ్లు, బాలామృతం, పిల్లల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. రోజూ ఎందరు పిల్లలు వస్తున్నారు? వారికి ఆట పాటల ద్వారా బోధన పై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల సేవలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోడిగుడ్లు, పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. పిల్లలు ప్రతి రోజూ కేంద్రానికి వచ్చేలా చూడాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఆటపాటల ద్వారా పిల్లలకు సులభంగా బోధన చేయాలని పేర్కొన్నారు.

# పాలకవర్గం తీర్మానానికి విలువ లేదా..



**శాయంపేట, నేటిధాత్రి:** బెల్ట్ షాపులు మూసివేయా లని శాయంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసి రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకో లేదని, ఎంపీడీవో నీ వివరణ కోరగా వెంటనే కార్యదర్శిని ఆ తీర్మానం కాపీని పంపించాల ని ఆదేశించారు. ఇట్టి కాపీని ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖ వారికి పంపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ ఎస్) తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడవడం మూలంగా యువత తప్పు త్రోవ పడుతుందని, గొప్పగా చదువుకొని ఉన్నతంగా ఉండాల్సిన యువకులు 24 గంటలు రాత్రి పగలు తేడా లేకుండా బెల్ట్ షాపుల వద్ద సమయం గడుపుతూ మద్యం సేవిస్తున్నారు, ఈ దుకాణాల వైపున చుట్టుప్ర క్కల ఉన్న నివాస గృహాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరియు ఈ దుకాణాల ముందు నుండి పోయే మహిళలపై మద్యం ప్రియులు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. నిత్యం మద్యం దొరుకుతూ ఉండడంతో యువత మరియు దినసరి కూలీలు వారి కష్టార్జితాన్ని మొత్తం బెల్ట్ షాపులకి అంకితం చేస్తున్నా రు. బెల్ట్ షాప్ యజమానులు యువత పేద ప్రజల జీవితాల తో చెలగాటం ఆడుతు డబ్బు సంపాదనే లక్ష్యంగా మద్యం అమ్మకాలు చేస్తున్నానని తెలిపారు. నివాస గృహంగా ఉండే ఇల్లు కమర్షియల్ గా మార్చి చట్ట వ్యతిరేక మద్యం నిర్వహిస్తున్నారని వెంటనే ఈ మద్యం దుకాణాలపై చర్యలు తీసుకొని మూసివేయాలని, లేనిపక్షంలో తీవ్ర ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం మరియు తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఇండియా నాయకులు మారపెల్లి క్రాంతి కుమార్, వంగరి సాంబయ్య, మొగ్గం సుమన్, మారపల్లి విజయ్ కుమార్, మారపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



**నర్సంపేట, నేటిధాత్రి:** తెలంగాణ ఉద్యమకారుడు, కార్మిక వర్గ హక్కుల కోసం కృషి చేసిన గుండెబోయిన కొమురయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నర్సంపేట నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన కొమురయ్య కమ్యూనిస్టు భావజాలంతో కార్మిక వర్గాన్ని చైతన్యపరుస్తూ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి అత్యంత సన్నిహిత అభిమాని అయిన కొమురయ్య ప్రజాసేవలు, ఉద్యమ స్ఫూర్తి ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, కొమురయ్య కుమారులు సాగర్, శివకోటి, కుటుంబ సభ్యులు, స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి--శ్రీనివాస్, పట్టణ నాయకుడు సంపంగి సాలయ్య, బీసీ సెల్ కార్యదర్శి బండి వేణు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను సత్కరించిన పద్మశాలి సంఘం..

## ఆలయ నిర్మాణానికి సహకారం కోరుతూ వినతి....



**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కార్గిల్ లేక్ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్‌ను సిరిసిల్ల పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు కేంద్ర మంత్రికి శాలువా కప్పి సన్మానించి, శ్రీ మార్కండేయ చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. అనంతరం సిరిసిల్లలో చేపట్టనున్న శ్రీ మార్కండేయ దేవాలయ నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కేంద్ర మంత్రిని కోరారు. వినతిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, ఆలయ నిర్మాణానికి సంబంధించిన వివరాలను పరిశీలించి సాధ్యమైన మేరకు సహకారం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పద్మశాలి సంఘం నాయకులు తెలిపారు. ఆలయ నిర్మాణం సిరిసిల్ల ప్రాంత ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మండల సత్యం, ఉపాధ్యక్షుడు గాజుల బాలయ్య, నాయకులు మోర రవి, కోడం శ్రీనివాస్, యేల్లే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వారెంట్ అమలు నిందితుడు అరెస్ట్, జైలుకు తరలింపు




**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎడ్లు దొంగతనం చేసిన కేసుతో పాటు ఇతర పోలీస్ స్టేషన్లలో కూడా పలు కేసులు నమోదైన పరకాలకు చెందిన మోరె సాయి కుమార్ గత కొంతకాలంగా కోర్టుకు హాజరుకాక పోవడంతో పరకాల న్యాయ స్థానం ఆయనపై ఎన్బీడబ్ల్యూ నాన్ బెలబుల్ వారెంట్ జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు శాయంపేట పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి పరకాల న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయ స్థానం రిమాండ్ విధించి జైలుకు తరలించాలని ఆదేశించింది. అనంతరం నిందితుడిని జైలుకు తరలించినట్లు శాయంపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ పరమేశ్వర్ తెలిపారు.


# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు.. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఎస్పీకి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి ఫిర్యాదు...



**సిరిసిల్ల, నేటిధాత్రి:** సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపుల ద్వారా తనపై, మున్సిపల్ పాలకవర్గంపై అసత్య ప్రచారాలు చేస్తూ పరువు నష్టం కలిగిస్తున్నారని ఆరోపిస్తూ మిట్టపల్లి శ్రీకాంత్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతేకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ, గత కొంతకాలంగా మిట్టపల్లి శ్రీకాంత్ తన ఫేస్‌బుక్ ఖాతా, వాట్సాప్ గ్రూపుల ద్వారా ఏఐ సాంకేతికతతో రూపొందించిన ఫోటోలు, వీడియోలు ఉపయోగిస్తూ తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళా ప్రజాప్రతినిధిగా తన గౌరవాన్ని దెబ్బతీసేలా, మున్సిపల్ పాలకవర్గం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులపై ప్రజల్లో వ్యతిరేక భావన కల్పించే ఉద్దేశంతో ఈ ప్రచారం సాగుతోందని ఆమె అన్నారు. అంతేకాకుండా తన భర్త జిందం చక్రపాణిని మున్సిపల్ పరిపాలనకు సంబంధం ఉన్న వ్యక్తిగా చిత్రీకరిస్తూ ఏఐ ద్వారా రూపొందించిన ఫోటోలను సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ద్వారా తన వ్యక్తిగత గౌరవం, సామాజిక ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తూ పరువు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సైబర్ వేధింపులు, అసత్య ప్రచారాలకు అడ్డుకట్ట వేసేలా పోలీసులు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీని కోరినట్లు తెలిపారు. అదే అంశంపై తనకు సంబంధం లేని విషయాల్లో తన పేరును లాగుతూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణి కూడా జిల్లా ఎస్పీకి ప్రత్యేకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన.. డీఎస్పీ వెంకటేశ్వర్లు



**బాలానగర్, నేటిధాత్రి:** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు శుక్రవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల నిర్వహణ, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ఆయుధాగారం, మౌలిక వసతులను పరిశీలించారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదని ఆదేశించారు. ఈ తనిఖీలో సీఐ మహేష్, ఎస్ఐ నరేందర్ రెడ్డి పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాలీబాల్ హవా మొగుళ్లపల్లిలో యువత ఉత్సాహం



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి: జిల్లా మొగుళ్లపల్లి మండలం గ్రామాల్లో యువత క్రీడల పట్ల ఆసక్తి రోజురోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల మైదానంలో సాయంత్రం వేళ వాలీబాల్ ఆటకు యువత పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. పాఠశాల మైదానం యువకుల ఉత్సాహపు అరుపులు, చప్పట్లతో మార్మోగుతోంది. విద్యార్థులు, గ్రామ యువకులు కలిసి ప్రతిరోజూ ఆటలో పాల్గొంటున్నారు. వాలీబాల్‌ను వారు కేవలం వినోదంగా కాకుండా శారీరక దారుఢ్యం పెంచుకునే మార్గంగా చూస్తున్నారు. స్థానిక కోచ్‌ల ప్రకారం నిరంతర జంప్‌లు, వేగవంతమైన కదలికలు, స్మాష్‌ల వల్ల యువకుల్లో స్టామినా, కండరాల బలం, రిఫ్లెక్స్‌లు మెరుగుపడుతున్నాయి.

**▶▶ శారీరక ఆరోగ్యంలిగుండె, ఊపిరితిత్తుల పనితీరు మెరుగు. ఊబకాయం నియంత్రణ....**

**▶▶ మానసిక ఉత్సాహం టీం వర్క్ వల్ల స్నేహభావం, నాయకత్వ లక్షణాలు పెంపు.... ▶▶ తక్కువ ఖర్చుకనీస పరికరాలతో ఆడే అవకాశం ఉండటంతో గ్రామీణ యువతకు అనుకూలంఇటీవల మొగుళ్లపల్లి....**

యువజన సంఘం ఆధ్వర్యంలో మైదానంలో టోర్నమెంట్లు కూడా నిర్వహించారు. దీంతో క్రీడల పట్ల పోటీ స్ఫూర్తి మరింత పెరిగింది. "క్రీడలే యువత భవిష్యత్తుకు పునాది" అంటూ గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు యువతను ప్రోత్సహిస్తున్నారు.

# డ్రైడే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి



## కొత్త కోటలో కలెక్టర్ ఆదర్శ్ సురభి....

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కొత్త కోట మండల కేంద్ర ములో ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్న సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్ అధికారులను ఆదేశించారు కొత్తకోట లో 3వ వార్డులో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి పరిశీలించారు ఇంటి లో నీరు నిల్వ లేకుండా చూడడం, దోమల నివారణ పై చర్యలు పారిశుధ్య పనులు గురించి మున్సిపల్ అధికారులతో మాట్లాడారు ప్రతి ఇంటిని సందర్శించి దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, నీరు నిల్వ ఉండే పాత్రలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైద్య ఆరోగ్య సిబ్బంది ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జ్వరం లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు పారిశుధ్యంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని మున్సిపల్ సిబ్బంది కి సూచించారు. ప్రజలు తమ గృహాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. డ్రైనేజీలను మురికి కాలువలను ప్రతి రోజు శుభ్రపరచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా డ్రైనేజీలు కాలువలు జాము కాకుండా చూడాలని సూచించారు వర్షాలు కారణంగా శిథిలావస్థకు చేరిన భవనాల విషయంలో వాటి యజమానులతో మాట్లాడి చుట్టుపక్కల ఇండ్ల వారికి ఇబ్బందులు లేకుండా చేయాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు కలెక్టర్ వెంట డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, కొత్తకోట మున్సిపల్ వైస్ చైర్పర్సన్ సునీత పల్లవి, వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్లు సిబ్బంది, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ఈ నెల 31లోగా ఈ- కె వై సి పూర్తి చేసుకోవాలి



## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు....


**మంచిర్యాల, నేటిధాత్రి:** జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలో జిల్లాలోని రేషన్ కార్డుదారులందరూ ఈ నెల 31వ తేదీలోగా తప్పనిసరిగా ఈ- కె వై సి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తెలిపారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ తో కలిసి మండల రేషన్ షాప్ డీలర్ల సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ రేషన్ కార్డులలోని లబ్ధిదారుల వివరాల పారదర్శకతను నిర్ధారించడం, నకిలీ లబ్ధిదారులను గుర్తించి నివారించడం, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ రాయితీ ప్రయోజనాలు నిరంతరాయంగా అందేలా చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ- కె వై సి ప్రక్రియను తప్పనిసరి చేసిందని తెలిపారు. జిల్లాలో ఇంకా గణనీయమైన సంఖ్యలో లబ్ధిదారులు ఈ- కె వై సి పూర్తి చేయలేదని, మండల స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి జిల్లాలో 100 శాతం ఈ- కె వై సి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డులో నమోదైన ప్రతి కుటుంబ సభ్యుడు స్వయంగా సంబంధిత రేషన్ దుకాణానికి/ సమీపంలోని ఏదైనా రేషన్ దుకాణానికి వెళ్లి ఈ- పోస్ యంత్రం ద్వారా వేలిముద్రలు నమోదు చేసి ఈ- కె వై సి పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గడువులోపు ఈ- కె వై సి పూర్తి చేయని లబ్ధిదారులు భవిష్యత్తులో రేషన్ పంపిణీ సమయంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, జిల్లాలోని రేషన్ కార్డుదారులందరూ వెంటనే తమ ఈ- కె వై సి నమోదు పూర్తి చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను నిరంతరాయంగా పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, మండల రేషన్ షాప్ డీలర్ల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వాహనాలు బైపాస్ లోని పోయేలా చూడాలని సంబంధిత అధికారులను కోరుతున్న ప్రజలు

**▶▶ భారీ వాహనాలు బైపాస్ లోనే వెళ్లాలి. ▶▶ భారీ వాహనాల వలన సంవత్సరం కింద వేసిన రోడ్డు పాడైపోయే పరిస్థితి ఏర్పడింది అని జనాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**







**కొడిమ్యాల, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రంలో బైపాస్ లో పోవాల్సిన భారీ వాహనాలు, సైతం ఊర్లో నుండి పోవడం వలన, జనాలు చాలా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండాకాలంలో భారీ వాహనాలు వెళ్లేటప్పుడు పైనున్న సర్వీస్ వైర్లు చూడకుండా పోవడం వలన, సర్వీస్ వైర్లు తెగి కరెంటు లేక నిద్రపోని రాత్రులు, పిల్లలు ఉడకపోతకు పడుకోలేక ఎత్తుకొని తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. వైర్లు తెగిన వాహనాలు వెళ్లిపోవడం. ఏ వాహనం తెంపిందో తెలియక, వారే ఖర్చులు పెట్టుకొని మళ్ళీ కరెంటు వైర్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారి వాహనాల వలన వ్యాపారస్తులకు, షాప్ లో వారికి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భారీ వాహనాలు రావడం వలన రోడ్డు వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ వలన దుమ్ము,ధూళి, కార్బన్ యాక్సిడెంట్, ఎక్కువ రావడం వలన షాపు ఓనర్లకు, కస్టమర్లకు, ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తింటున్నాయని ఆందోళన చెందుతున్నారు. గతంలో కోరుట్ల బస్సు బైపాస్ నుండి వెళుతున్న బస్సు ఊరు మధ్యలో కెళ్ళి వెళ్లడం జరుగుతుంది. భారీ వాహనాలు, ఓవర్ లోడ్ లారీలు, వరి కోత హార్వెస్టర్లు, బోరు బండ్లు, రాత్రి పూట ఇసుక టిప్పర్లు, మట్టి టిప్పర్లు, అతివేగంగా, వెళ్ళను వలన ప్రజలు ప్రశాంతంగా నిద్రలే పోలేని పరిస్థితి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓవర్ లోడుతో బాడీ కన్నా ఎక్కువ కట్టెలు వేసుకుని టిప్పర్లు, ట్రాక్టర్లు, వెళ్లేటప్పుడు అవి జనాల మీద పడే ప్రమాదం ఉన్న, బైపాస్ నుండి కాకుండా జన సాంద్రత ఉన్న రోడ్డుపైకెళ్లే వెళుతున్నాయి. భారీ వాహనాల వలన అత్యవసర పరిస్థితిలో ట్రాఫిక్ జామై అంబులెన్స్, దారి లేని పరిస్థితి నెలకొన్న సంఘటనలు ఉన్నాయి. కావున బైపాస్ రోడ్డు నుండి భారీ వాహనాలు వెళ్లేలా చూడాలని సంబంధించిన అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్....





**రామకృష్ణాపూర్ ,నేటిధాత్రి:** జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 4వ వార్డులో మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి, మందమర్రి మున్సిపాలిటీలోని 19వ వార్డులో మండల తహసిల్దార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 3వ వరకు పొడిగించిందని, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు. నింపిన ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని, అర్హత గల ఓటర్లు స్వయంగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఇంటర్మీడియట్ కు ఆధునికరించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# రాయి కల్లోఓటర్ నమోదు ప్రక్రియ పరిశీలన మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్



**రాయికల్, నేటిధాత్రి:** ఎన్నికల సంఘం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న SIR కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాయికల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్లు మరియు నాయకులతో కలిసి స్థానిక BLO లు నిర్వహిస్తున్న ఓటర్ నమోదు ప్రక్రియను పరిశిలించి మిగిలిన వాటిని కూడ పూర్తి స్థాయిలో చేయగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, పట్టణ మరియు మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, బర్కం మల్లేష్, కౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్, నాయకులు కొయ్యాడి మహిపాల్ రెడ్డి, బత్తిని నాగరాజు, కట్కం సాయి, జిల్లాల సుధాకర్, సతీష్ రెడ్డి మరియు BLOలు పుష్పలత, రాజేశ్వరి,సుమలత పాల్గొన్నారు

# అక్రమాలకు అడ్డాగా గిరిజన సంక్షేమ కార్యాలయం

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ




**మహాదేవపూర్, నేటిధాత్రి:** మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ కార్యాలయం మేనేజర్ పోస్టు ఖాళీగా ఉండటంతో పాటు జీసీసీ కంప్యూటర్ ఆపరేటర్ అక్రమాలతో గిరిజన సంక్షేమ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా కార్యాలయంలో మేనేజర్ లేకపోవడంతో పేద గిరిజనులు తమ పనుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జీసీసి లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ అధికారుల అండతో అక్రమాలకు తెరలేపారని, ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని సురేష్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. "ఫిర్యాదు చేసినా ఫలితం మాత్రం శూన్యం" అని ఆయన అన్నారు. కార్యాలయంలో పారదర్శకత లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న మేనేజర్ పోస్టును భర్తీ చేయాలని, జీసీసీ కంప్యూటర్ ఆపరేటర్ పై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎస్సీ,ఎస్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...



**మంచిర్యాల, నేటిధాత్రి:** జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగల సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.ఎస్సీ,ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు,సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యేలా అధికారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు.శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డీసీపీ ఎ.భాస్కర్,జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,అదనపు కలెక్టర్లు,కమిషన్ సభ్యులు,వివిధ శాఖల అధికారులతో కలిసి ఎస్సీ, ఎస్టీల సంక్షేమ పథకాల అమలు,అట్రాసిటీ కేసులు,భూ సమస్యలు,ఆశ్రమ పాఠశాలలు,ఆర్వోఎఫ్ఆర్ (రోఫర్ ) చట్టం అమలు, గ్రామాల్లో మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు.

**▶▶అర్హులందరికీ సంక్షేమ పథకాలు....** జిల్లాలో సుమారు 56,969 మంది ఎస్టీలు, 1,99,493 మంది ఎస్సీలు ఉన్నారని పేర్కొన్న బక్కి వెంకటయ్య, రాజ్యాంగం కల్పించిన హక్కుల మేరకు ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



**▶▶అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు....** జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో కమిషన్ సభ్యులు,విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**▶▶విద్య,ఉపాధి,స్వయం ఉపాధికి ప్రాధాన్యం....** ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు,గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు.ఎస్సీ,ఎస్టీ స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని,ఉపాధి హామీ పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.

**▶▶భూ సమస్యలు,అట్రాసిటీ కేసుల్లో వేగం పెంచాలి....** ఆర్వోఎఫ్ఆర్ చట్టం ప్రకారం అర్హులైన గిరిజనులు, గిరిజనేతరులకు నిబంధనల మేరకు హక్కు పత్రాలు అందించేలా రెవెన్యూ,అటవీ,పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అట్రాసిటీ కేసులను వేగంగా విచారించి బాధితులకు త్వరగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**▶▶మౌలిక వసతులు, ఉద్యోగాల్లో ప్రాధాన్యం...** ఎస్సీ,ఎస్టీ గ్రామాల్లో రహదారులు,తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పొరుగు సేవల ఉద్యోగులకు సకాలంలో వేతనాలు, పీఎఫ్, బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు.అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ఎస్సీ,ఎస్టీలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు.

**▶▶ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు చర్యలు....** అట్రాసిటీ కేసులు అధికంగా నమోదైన జిల్లాల్లో ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని,మంచిర్యాల జిల్లాలో కూడా ప్రత్యేక కోర్టు ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని బక్కి వెంకటయ్య తెలిపారు.

# ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశం

## ఫుడ్ పాయిజన్ బాధితులను పరామర్శించిన డీఎంహెచ్‌వో డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్

**సిరిసిల్ల, నేటిధాత్రి:** సిరిసిల్ల పట్టణంలోని ఓ హోటల్‌లో ఆహారం తీసుకున్న అనంతరం అస్వస్థతకు గురైన రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫుడ్ పాయిజన్ బాధితులను జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి (డీఎంహెచ్‌వో) డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించిన ఆమె బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగికి అవసరమైన మందులు, ద్రవ చికిత్స (ఐవీ ఫ్లూయిడ్స్), ఇతర వైద్య సేవలు ఎలాంటి లోటు లేకుండా అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్య సేవలు



అందించాలని సూచించారు.అనంతరం డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ, ప్రజలు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రత లేని ప్రదేశాల్లో విక్రయించే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆహారం తీసుకున్న తర్వాత వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు, సంబంధిత విభాగాల అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్




## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి......రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పంపిణీ....

**పటాన్‌చేరు, నేటిధాత్రి:** ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ కి చెందిన కూరపాటి రేణుక గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతుంది. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని శుక్రవారం సాయంత్రం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జీఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అప్పలరావుపేట గ్రామపంచాయతీని తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి

**నెక్కొండ, నేటిధాత్రి:** గ్రామపంచాయతీల్లో రికార్డుల నిర్వహణతో పాటు పారిశుధ్యం, పల్లె ప్రకృతి వనాల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి కే. కల్పన సూచించారు. శుక్రవారం నెక్కొండ మండలంలోని అప్పలరావుపేట గ్రామపంచాయతీని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి, అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. నర్సరీ నిర్వహణతో పాటు గ్రామపంచాయతీ రికార్డులు క్రమబద్ధంగా ఉండటంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేసి, సంబంధిత సిబ్బందిని అభినందించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎం. శ్రీధర్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఊడుగుల అశోక్, ఉప సర్పంచ్ మాలి భిక్షం, పంచాయతీ కార్యదర్శి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# జహీరాబాద్‌లో వర్షం కోసం మూడు రోజుల ప్రార్థనలు ప్రకటించారు.




**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్, వర్షాకాలం వచ్చినప్పటికీ, ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవకపోవడం, కరువు పరిస్థితుల కారణంగా, జామియా ఉలేమా, హుఫ్ఫాజ్ జహీరాబాద్ మరియు ఈద్గా కమిటీల సంయుక్త ఏర్పాటుతో జూలై 18, 19, 20 తేదీలలో ఈద్గా మైదాన్‌లో మూడు రోజుల ప్రార్థనా కార్యక్రమం నిర్వహించనున్నారు. వివరాల ప్రకారం, ప్రతిరోజూ ఉదయం 7:15 గంటలకు ప్రసంగించి, ఆ తర్వాత ఉదయం 8:00 గంటలకు వర్షం కురవాలని సామూహిక ప్రార్థన చేస్తారు. జూలై 18న మౌలానా అతీక్ అహ్మద్ ఖాస్మీ ప్రసంగించనుండగా, ప్రార్థనా కార్యక్రమం మరియు ఉపన్యాసానికి మౌలానా ముఫ్తీ అబ్దుల్ ఖుద్దూస్ ఖాస్మీ ఇమామ్‌గా వ్యవహరిస్తారు, అదే సమయంలో మౌలానా ఫరూఖ్ ఖాస్మీ ప్రార్థనలు చేస్తారు. జూలై 19న, మౌలానా ముఫ్తీ అబ్దుల్ సబూర్ ఖాస్మీ ప్రసంగం చేస్తారు మరియు మౌలానా హిమాయత్ అలీ ప్రార్థన సేవ మరియు ఉపన్యాసం ఇస్తారు, అదే సమయంలో మౌలానా అబ్దుల్ ముజీబ్ ఖాస్మీ ప్రార్థనలు చేస్తారు. జూలై 20న, మౌలానా ముఫ్తీ ఖలీల్ అహ్మద్ ప్రార్థన సేవ మరియు ఉపన్యాసానికి నాయకత్వం వహిస్తారు, అదే సమయంలో ఈద్గా ప్రబోధకుడు మరియు ఇమామ్ అయిన ఖాజీ సయ్యద్ జియావుద్దీన్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. జహీరాబాద్ నగరం, మండలాలు మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ముస్లింలు సమయానికి ఈద్గా మైదానానికి చేరుకుని, చిత్తశుద్ధితో ఇస్తిస్కా ప్రార్థనలో పాల్గొనాలని, పశ్చాత్తాపం మరియు క్షమాపణ కోరడానికి ఏర్పాట్లు చేసుకోవాలని, మరియు కరుణ వర్షం కోసం సామూహిక ప్రార్థనలలో చేరాలని పండితులు, లేఖకులు మరియు ఈద్గా కమిటీ విజ్ఞప్తి చేశాయి. ఇస్తిస్కా ప్రార్థన ప్రవక్త సున్నత్ అని, ప్రస్తుత పరిస్థితులలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కరుణ కోసం, కరువు అంతం కోసం, రైతుల సంక్షేమం కోసం మరియు ఆ ప్రాంతంలో మేలు, ఆశీర్వాదాలు కలగడం కోసం సామూహిక ప్రార్థనలు చేయవలసిన ఆవశ్యకత ఎంతగానో ఉందని తెలియజేయబడింది,

# పొలం గట్ల వివాదం పై కేసు నమోదు చేసి ఇద్దరిని తహసిల్దార్ ముందు బైండోవర్ చేసిన ఎస్ఐ నరేష్.

**కొడిమ్యాల, నేటిధాత్రి:** కొడిమ్యాల ఎస్సై నరేష్ కుమార్ మాట్లాడుతూ కొడిమ్యాల మండలంలోని ఓ గ్రామంలో వ్యవసాయ పొలాల గట్టు పంచాయతీలు పలువురు రైతులు వివాదాస్పదం వ్యాఖ్యలు చేసుకొని, గొడవలకు దిగడం వలన ఇరువురిపై కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడి, తదుపరి ఎలాంటి గొడవలకు పాల్పడకుండా, నివారించే ప్రకారం మండల తహసీల్దార్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగింది అని తెలిపారు. కొడిమ్యాల ఎస్ ఐ నరేష్ కుమార్ మండలం ప్రజలకు, రైతులకు, వ్యవసాయ భూములు, గెట్టు పంచాయతీలు, ల్యాండ్ ఇష్యూలు ఏమి ఉన్నా కోర్టులోనే పరిష్కరించుకోవాలని, పోలీస్ స్టేషన్ లో భూ వివాదాల పంచాయతీలు చేయబడవని తెలిపారు.



# రైతులకు మేలు చేసే అపత్కాల పంటల ప్రణాళిక అవగాహన కల్పించిన పొలాస శాస్త్రవేత్తలు

**రాయికల్, నేటిధాత్రి:** ఈ రోజు అనగా శుక్రవారం రోజున "ఆపత్కాల పంటల ప్రణాళిక పై అవగహన కార్యక్రమం " లో బాగంగా వరికి ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము, జొన్న, సజ్జలు, రాగి వేసుకోవచ్చని వంట సాగులో వాడవాల్సిన ఎరువుల గురించి, పురుగుల తెగుళ్ల సమస్యలు మరియు వాటి నివారణ పద్ధతుల గురించి, అదే విధంగా కూరగాయల పంటలైన ఉల్లి, బీర, కాకరసాగులో పాటించవలసిన



మెలకువల గురించి వివరించడం జరిగింది. అదే విధంగా రాంరెడ్డి మొక్కజొన్న, టమాటో పంట పొలాలను సందర్శించి పురుగుల నివారణ గురించి, యాజమాన్యం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస నుండి శాస్రవేత్తలు డా. పి. రవి, డా. కే. రాజేష్, డా. కే. స్వాతి, డా. కే. రామక్రిష్ణ, డా. వై. స్వాతి, అగ్రి హబ్ రూరల్ కోఆర్డినేటర్ దివ్యశ్రీ, గ్రామ సర్పంచు స్వామి జుఖుఎం చైర్మన్ రాజారెడ్డి,అభ్యుదయ రైతులు జుఇ సర్పంచ్ రాంరెడ్డి రాజు లక్ష్మినారాయణ, తిరుపతి,గంగారెడ్డి, శేఖర్, మల్లారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ RCO( TW )ను తొలగించాలి.

# "తుడుందెబ్బ". డిమాండ్.



**కొత్తగూడ, నేటిధాత్రి:** మహబూబాబాద్ జిల్లా తెలంగాణ గిర్జన సంక్షేమ శాఖ గురుకులాల జిల్లా కోఆర్డినేషన్ అధికారి (RCO) జిల్లాలో ఉండబడిన గురుకులాల నుఏ మాత్రం పర్యవేక్షణ చేయకుండా కేవలం నామ మాత్రపు అధికారిగా కొనసాగుతున్నారని జిల్లాలో ఏ పాఠశాలకు వెళ్లిన అనేక సమస్యలు ఉన్నాయని విద్యార్థిని, విద్యార్థుల కు అందవల్సిన మెనూ తో పాటు విద్యా, మౌలిక సదుపాయల పట్ల ఏమీ పట్టించుకోకుండా తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్న RCO ఉండి ఏమీ లాభమని, సదరు అయిన RCO ని తక్షణమే, జిల్లా కలెక్టర్ గారు తొలిగించి చిత్తశుద్ధితో పని చేసే అధికారిని నియమించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షులు ఈక విజయకుమార్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో శిడం రమేష్, వజ్జ జయందర్, తాటి ప్రశాంత్, ప్రవీణ్, శోభన్ లు పాల్గొన్నారు.

# నగరంలో నేడు,రేపు బార్లు...బార్లా

## ఫిఫా కప్ అభిమానుల కోసం సర్కార్ నిర్ణయం

**హైదరబాద్, నేటిధాత్రి:** ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రేమికుల కోసం తెలంగాణ ప్రభుత్వం బార్లు బార్లా తెరవాలని నిర్ణయించింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. జులై 18, 19 తేదీల్లో రాత్రి తెల్లవారుజామున 4:30 గంటల వరకు మద్యం విక్రయాలు జరుపుకోవచ్చు. అలాగే, జూలై 19న జరిగే గ్రాండ్ గనైల్ మ్యాచ్ వీక్షణ కోసం 19–20 మధ్య తెల్లవారుజామున 3:00 గంటల వరకు బార్లను తెరిచి ఉంచేందుకు అనుమతినిచ్చారు. ఈ ప్రత్యేక వెసులుబాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలోని లైసెన్స్ పొందిన బార్లు, క్లబ్బులు, T•1, T•2 (టూరిజం బార్లు, మైక్రోబ్రూవరీలకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫుట్‌బాల్ ప్రేమికులపేఉ ఎంతగానో అలరిస్తున్న ఫిఫా వరల్డ్ కప్ ముగింపు దశకు చేరుకుంది. ఈనెల 19న స్పెయిన్, అర్జెంటీనా టైటిల్ కోసం తలపడనున్నాయి. అలానే జులై 18న మడో స్థానం కోసం ఫ్రాన్స్, ఇంగ్లండ్ పోటీ పడనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం క్రీడా అభిమానులకు, నగరవాసులకు తీపి కబురు అందించింది. జూలై 18, 19 తేదీల్లో జరిగే అత్యంత కీలకమైన మ్యాచ్‌ల వీక్షణ కోసం హైదరాబాద్ గ్రేటర్ పరిధిలో బార్ల పనివేళలను పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

# బాధ్యతలు స్వీకరించిన అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నూతన ఎస్‌హెచ్‌వోలు

**పాటన్‌చేరు, నేటిధాత్రి:** బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అమీన్పూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రవీణ్ రెడ్డి, రామచంద్రపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ లాలూ నాయక్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ వారిని ఆలయానికి ఆహ్వానించి, శాలువా కప్పి ఘనంగా




సత్కరించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని నూతన ఎస్‌హెచ్‌వోలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆశ్రమం ముసుగులో గంజాయి సాగు

## టాస్క్‌ఫోర్స్ దాడిలో బండారం బట్టబయలు

**వికారాబాద్, నేటిధాత్రి:** ఓ స్వామిజీ ఆశ్రమంలో గంజాయి సాగు చేయడం కలకలం రేపింది. ఆధ్యాత్మిక కేంద్రం ముసుగులో మత్తు పదార్థాల దందా చేస్తున్న ఆ స్వామిజీ గుట్టును పోలీసులు రట్టు చేశారు. యాలాల మండలం గోవిందరావుపేట శివారులోని ఆశ్రమంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్ సీఐ అన్వర్ పాషా టీమ్.. ఆశ్రమంపై నిఘా పెట్టి శుక్రవారం ఒక్కసారిగా ఆకస్మిక దాడులు నిర్వహించింది. అక్కడ గంజాయి మొక్కలు సాగు చేస్తుండటాన్ని గుర్తించింది. ఈ దాడుల్లో 25 గంజాయి మొక్కలతో పాటు పెద్ద మొత్తంలో ఎండు గంజాయినీ పోలీసులు గుర్తించారు. అనంతరం ఎక్సైజ్ ఎస్సై నిజాముద్దీన్, యాలాల ఎస్సై విఠల్ రెడ్డి, రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్వామిజీ కాకుండా గంజాయి సాగు వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో విచారణ చేస్తున్నారు. కాగా, ఈ తనిఖీల్లో రూరల్, టౌన్ సీఐలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పరమేశ్వర్ పాల్గొన్నారు. మరోవైపు, స్వామిజీ నిజస్వరూపం బయటపడడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రోజులు భక్తితో అక్కడికి వెళ్లామని, ఇలాంటి దొంగ స్వాములపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# రూలర్ సీఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దొంగతనం.




## నిందితుల అరెస్టు చూపిన పోలీసులు ....

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామానికి చెందిన. అరె టి పోచయ్య అరేటి. వెంకటేష్ కు చెందిన గేదెల దొంగతనం జరగడంతో. సదురు బాధితులు తంగడపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా. పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తులో భాగంగా. పోలీసులు. బాధితులకు చెందిన మూడు. గేదలు దొంగిలించడం జరిగిందని నిర్ధారించి సాంకేతిక ఆధారల. సహాయంతో. నిందితులను గుర్తించిన పోలీసులు. గుంటూరు జిల్లాలోని. తాడేపల్లి కి. ప్రత్యేక. పోలీసు బృందాన్ని పంపించారు. అక్కడ ముగ్గురి నిందితులో ఇద్దరినీ అదుపులకు తీసుకొని విచారించగా. దొంగతనం చేసినట్లు. నేరాన్ని అంగీకరించినట్లు. పోలీసులు వెల్లడించారు. నిందితుల దగ్గర నుండి ఒక లక్ష 30 వేల రూపాయల. నగదు స్వాధీనం చేసుకున్నట్లు. పోలీసులు తెలిపారు. నిందితుల్లో.ఒకరు పరారీలో ఉన్నట్లు. అతడి కోసం గాలింపు జరుగుతుందని తెలియజేస్తూ. ఇట్టి కేసును. వేగంగా చేదించిన. తంగళ్ళపల్లి ఎస్సై ఎం ఉపేంద్ర చారి.2. ఎస్సై మల్లేశం. పోలీసులు. సంపత్ కుమార్ ను శ్రీనివాసులను. పోలీసులు సిఐ. కే నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.

# అల్పపీడన ప్రభావంతో కోస్తాలో వర్షాలు

## విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటన

**అమరావతి, నేటిధాత్రి:** పశ్చిమ బెంగాల్ పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని విపత్తు నిర్వహణ సంస్థ శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో శనివారం కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. విజయనగరం, మన్యం, అల్లూరి సహా 10 జిల్లాలలో వర్షాలు పడతాయని సూచించింది. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కోస్తాంధ్రలో గంటకు 40 నుంచి 50 కి.వి వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వివరించింది. అలాగే సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. దీంతో అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులకు స్పష్టం చేసింది. ఉరుములు, ఈదురు గాలుల సమయంలో చెట్ల కింద నిలబడ వద్దని ప్రజలకు తెలిపింది. అదే విధంగా భారీ హోర్డింగ్స్ సమీపంలో ఉండవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. తెగిపోయిన విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని సూచించింది. వర్షాలు, ఈదురు గాలుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరింది.

# నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి:

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యా నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని ఆరోపిస్తూ ABVP ఆధ్వర్యంలో కార్యకర్తలు బుధవారం MEO కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా ABVP నాయకుడు సరిగోమ్ముల శశివర్ధన్ మాట్లాడుతూ, పాఠశాలల్లో అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్మడం, నిర్దిష్ట దుకాణాల్లోనే యూనిఫాం కొనాలని డిమాండ్ చేయడం,
ఫీజు బోర్డులు ఏర్పాటు చేయకుండా అధిక ఫీజులు వసూలు చేయడం వంటి అక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని




విమర్శించారు.వెంటనే అన్ని ప్రైవేట్ పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు హేమాచల నరసింహ, సమ్మక్క-సారలమ్మ ఆలయాల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల సారయ్య ప్రత్యేక పూజలు



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భక్తి శ్రద్ధలతో మల్లూరులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను మొగుళ్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల సారయ్య తోటి జర్నలిస్టులతో కలిసి దర్శించుకున్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ సభ్యులు ముందుగా మల్లూరు హేమాచల నరసింహస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అక్కడి నుండి సమ్మక్క-సారలమ్మ ఆలయానికి వెళ్లి దేవతలకు పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఆదివాసీల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారలమ్మ చరిత్రను, ఆలయ ప్రాముఖ్యతను అక్కడి పూజారులు వివరించారు. ఈ సందర్భంగా నిమ్మల సారయ్య మాట్లాడుతూ "మల్లూరు హేమాచల నరసింహస్వామి, సమ్మక్క-సారలమ్మ ఆలయాలు ఈ ప్రాంత భక్తులకు అత్యంత విశిష్టమైనవి. ఇక్కడి ప్రశాంత, భక్తి వాతావరణం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఆలయ అభివృద్ధికి, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి తో పాటు పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు పాల్గొన్నారు.



# అబద్ధాల రాజకీయాలకు ప్రజలు ముగింపు పలుకుతారు.!

ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు అలవాటుగా మారింది..!అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అసత్య ప్రచారం...కోదాడ ప్రజలు అబద్ధాలను కాదు..అభివృద్ధిని నమ్ముతున్నారు.రాజకీయ ఆరోపణలతో కాదు..పనితీరుతోనే ప్రజల మద్దతు లభిస్తుంది...ఆధారాలు లేని ఆరోపణలతో కోదాడ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది...కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్....



**కోదాడ, నేటిధాత్రి:** నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో వేగంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పూర్తిగా అసహనానికి గురై వరుసగా నిరాధార ఆరోపణలు చేస్తూ రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బొల్లం మల్లయ్య యాదవ్ నిర్వహించిన మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని వారు స్పష్టం చేశారు.కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుండటాన్ని జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వరుసగా నిరాధార ఆరోపణలు చేయడం దురదృష్టకరం. ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించడానికి ఆధారాలు లేని విమర్శలు చేయడం ఆయన రాజకీయ సంస్కృతికి నిదర్శనం.ప్రభుత్వ భూములు, చెరువులు, మైనింగ్, ఆక్రమణలపై ఆయన చేసిన ప్రతి ఆరోపణ గత పాలనలో జరిగాయని అన్నారు.

**రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనం..** ఎలాంటి ఆధారాలు లేకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం మాజీ ఎమ్మెల్యే స్థాయికి ఏమాత్రం తగదన్నారు. ప్రజలు తిరస్కరించిన తర్వాత కూడా వాస్తవాలను అంగీకరించకుండా ప్రతిరోజూ కొత్త ఆరోపణలు చేయడం రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు.ప్రభుత్వ భూములు, చెరువులు, మైనింగ్ లేదా ఇతర అంశాలపై మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలకు నిజంగా ఆధారాలు ఉంటే వాటిని ప్రజల ముందుంచాలని సవాల్ విసిరారు.

**అభివృద్ధి కనిపించడం లేదా....** కోదాడలో నియోజకవర్గం లో వందల కోట్ల రూపాయల నిధులతో రోడ్లు, తాగునీటి పథకాలు, గ్రామీణ అభివృద్ధి, పట్టణ మౌలిక వసతులు, విద్యా--వైద్య రంగాల అభివృద్ధి, సాగునీటి పనులు, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రజలు ఈ అభివృద్ధిని ప్రత్యక్షంగా చూస్తుండగా, మాజీ ఎమ్మెల్యే మాత్రం అభివృద్ధి కనిపించనట్టుగా మాట్లాడటం ప్రజలను అవమానించడమేనని అన్నారు.

**ప్రజల తీర్పును గౌరవించాలి...** ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా ప్రతి అంశంలో విష ప్రచారం చేయడం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు తగదని హితవు పలికారు.ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన నాయకుడు ఇప్పుడు సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలవాలని ప్రయత్నించడం విచారకరమని పేర్కొన్నారు.

**దుష్ప్రచారంతో అభివృద్ధిని ఆపలేరు...** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో కోదాడ అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని, ఎలాంటి దుష్ప్రచారాలు ఆ అభివృద్ధిని అడ్డుకోలేవని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన ఆధారాలు లేని ఆరోపణల పై విరమించుకుని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లకు కోదాడ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సిరిసిల్ల జిల్లా పోలీసుల సత్తా

**విజేతలను అభినందించిన ఎస్పీ మహేష్ బి. గితే...**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు సిబ్బంది రాష్ట్ర, జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లాకు పేరు తీసుకువచ్చారు. మల్కాజిగిరి కమిషనరేట్ వేదికగా జూలై 7 నుంచి 9 వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 5వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు మొత్తం మూడు పతకాలు సాధించారు. యోగాలో రిజర్వ్ కానిస్టేబుల్ దేవరాజ్ స్వర్ణ పతకం, ఆర్మ్ రెజ్లింగ్‌లో ఆర్ఎస్ఐ శ్రీనివాస్ కాంస్య పతకం, పవర్ లిఫ్టింగ్‌లో ఆర్మ్



కానిస్టేబుల్ సంతోష్ రజత పతకం గెలుచుకున్నారు.అదేవిధంగా కరీంనగర్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబర్చిన సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వరరావు, బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్, వీర్నపల్లి ఎస్ఐ లక్ష్మణ్, కానిస్టేబుళ్లు శేఖర్, హరీష్, కిరణ్‌లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విజేతలకు పతకాలు అందజేసిన ఎస్పీ మాట్లాడుతూ, క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గెలుపు--ఓటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఓటమి చెందిన వారు నిరుత్సాహపడకుండా తమ లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వరరావు, ఆర్ఐ (అడ్మిన్) సురేష్, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అల్లే దశరథం



**పరకాల, నేటిధాత్రి:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదర సోదరీమణులందరికీ అల్లే దశరథం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జల వనరులను ఆధారంగా చేసుకుని జీవనం సాగిస్తూ సమాజానికి పోషకాహారం అందించడంలో మత్స్యకారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ఎండ,వాన,గాలిని లెక్కచేయకుండా నిరంతరం శ్రమిస్తూ కుటుంబాలను పోషించడమే కాకుండా సమాజ అవసరాలను తీర్చడంలో వారి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.మత్స్యకారుల శ్రమ,అంకితభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్న ఆయన,ఈ దినోత్సవం వారి సేవలను గుర్తు చేసుకునే సందర్భంగా నిలుస్తుందన్నారు.మత్స్యకార కుటుంబాలన్నీ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.


# ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ ఆకస్మిక తనిఖీ. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**సూర్యాపేట, నేటిధాత్రి:** ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు విడతలవారీగా జరుగుతున్న జిల్లా స్థాయి వృత్యంతర శిక్షణా కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా ఆదర్శ పాఠశాల ఇమాంపేట నందు భౌతిక శాస్త్ర మరియు హిందీ ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్నిజిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ తేజస్ నందలాల్ పవార్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కర్ట్ వారిచే క్వాలిటీ లెర్నింగ్ త్రు ట్రాన్స్ఫర్ మేటివ్ ప్రాక్టీసెస్ అనే థీమ్ తో రూపొందించబడిన ఈ శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులందరూ సద్వినియోగం చేసుకొని విద్యా బోధనలో డిజిటల్ లిటరసీ, ఏఐ వంటి వాటిని సమ్మిళితం చేసి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ ద్వారా సమర్థవంతమైన బోధన కావించాలని సూచించారు. క్షేత్రస్థాయిలోని పాఠశాలలోని సమస్యలను ఉపాధ్యాయులు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా తగిన కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. జాతీయస్థాయిలో నిర్వహించే పర్ఫామెన్స్ గ్రేడ్ ఇండెక్స్ లో సూర్యాపేట 324/600 పాయింట్లతో ప్రచేష్ట-1 స్థాయిని పొంది రాష్ట్రంలో 17వ స్థానంలో నిలిచిందని , ఈ విద్యా సంవత్సరంలో మొదటి వరుస స్థానంలో నిలిచే విధంగా ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిల ఆధారంగా ప్రతి ఉపాధ్యాయుడు తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి ఏలే హరికృష్ణ మరియు భౌతిక శాస్త్ర, హిందీ జిల్లా రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# గడువులోగా 100% ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పూర్తి చేయాలి భారత ఎన్నికల కమిషన్ సీనియర్ సెక్రటరీ డాక్టర్ పవన్ కుమార్ శర్మ

ఎస్.ఐ.ఆర్ కార్యక్రమానికి కలెక్టర్లు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి....ప్రతి రోజు ఐదుగురు బీ.ఎల్.వో.లకు ఫోన్ చేసి పురోగతి సమీక్షించాలి....డిజిటలైజేషన్ ప్రారంభించని బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించాలి....1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న చోట కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి....తదుపరి సమీక్ష నాటికి ప్రతి జిల్లాలో కనీసం 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి....ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన భారత ఎన్నికల కమిషన్ సీనియర్ సెక్రటరీ....







**జగిత్యాల, నేటిధాత్రి:** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ ఆర్)-2026 కార్యక్రమంలో భాగంగా జూలై 24 నాటికి ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి డాక్టర్ పవన్ కుమార్ శర్మ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పురోగతిని ఆయన సమీక్షించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పాల్గొనగా, జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 22 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు మాత్రమే డిజిటలైజ్ అయ్యాయని తెలిపారు. ఇప్పటికే గడువులో సగం సమయం పూర్తయిన నేపథ్యంలో మిగిలిన 14 రోజుల్లోనే డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇకపై ప్రతి




రోజూ కనీసం 8 శాతం చొప్పున డిజిటలైజేషన్ జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పంపిణీ చేసిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని తిరిగి ఓటర్ల నుంచి సేకరించి డిజిటలైజ్ చేయడం అధికారుల బాధ్యతేనని తెలిపారు. అనేక మంది బీఎల్‌వోలు ఇప్పటి వరకు ఒక్క ఫారాన్ని కూడా డిజిటలైజ్ చేయలేదని, అలాంటి బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించి వారి పనితీరును మెరుగుపర్చాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమానికి ఇతర కార్యక్రమాల కంటే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి రోజు యాదృచ్ఛికంగా ఐదుగురు బీఎల్‌వోలకు ఫోన్ చేసి వారి పురోగతిని తెలుసుకోవాలని, దీంతో పనిలో వేగం పెరుగుతుందని అన్నారు. పనితీరు బలహీనంగా ఉన్న బీఎల్‌వోలకు ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు, వాలంటీర్ల ద్వారా అవసరమైన సహకారం అందించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్)ను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా చేపట్టాలని, 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.కొన్ని జిల్లాలు ఎస్ఐఆర్ కార్యక్రమంలో మంచి పురోగతి సాధిస్తున్నాయని పేర్కొంటూ నల్గొండ జిల్లా కలెక్టర్ పనితీరును అభినందించారు. ఇదే స్ఫూర్తితో అన్ని జిల్లాలు లక్ష్య సాధనలో ముందుండాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 99.6 శాతం మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, ఇప్పటివరకు 21.94 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఇంకా మూడు వేలకుపైగా ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు.పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ శాతం తక్కువగా నమోదవుతోందని పేర్కొన్న ఆయన, తదుపరి సమీక్ష నాటికి ప్రతి జిల్లా కనీసం 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. బీఎల్‌వోల వారీగా సమీక్షలు నిర్వహించాలని, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్‌వోలు) సూపర్‌వైజర్లు, బీఎల్‌వోల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బీఎల్‌వోల వారీగా ప్రతిరోజూ పురోగతిని పర్యవేక్షిస్తూ, పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్.డి.ఓ.లు మధుసూదన్, జీవాకర్ రెడ్డి , నరసింహారావు, తాసిల్దారులు,ఎన్నికల విభాగానికి చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఊసరవెల్లి జీవన్ రెడ్డి కాళేశ్వరంపై నీ మాటలు గుర్తున్నాయా.?

కేసీఆర్ గుర్తింపు కోసం వేల కోట్లు ఖర్చు అన్నది ఎవరు! కాళేశ్వరం పేర అన్యాయంగా ప్రజల నోట్లో మట్టి కొడుతున్నారన్నది నువ్ కదా....హరీష్ రావు నీతిమంతుడు అయితే కేసీఆర్ ఎందుకు పక్కన పెట్టిండు....అధికారం కోల్పోయిన అహంకారం ప్రదర్శిస్తే ప్రజలు పాతరేస్తారు ....బీ.ఆర్.ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి పరిస్థితి ఏంటో త్వరలోనే తెలుస్తది....వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కుల్ల యాకాంతం...




**వర్ధన్నపేట, నేటిధాత్రి:** కాళేశ్వరం రీడిజైన్ కేసీఆర్ గుర్తింపు కోసమే చేస్తూ వేల కోట్ల ప్రజాధనం అప్పనంగా దోచుకునే కుట్ర చేస్తున్నారని నాడు నోరు నెత్తిన పెట్టుకుని అరిచిన ఇదే జీవన్ రెడ్డి ఈ రోజు కాళేశ్వరం గొప్ప ప్రాజెక్టని మాట్లాడుతుండడం జీవన్ రెడ్డి నీతి మాలిన చర్య అయిన అయ్యుండాలి లేదా జీవన్ రెడ్డికి బీ.ఆర్.ఎస్ లో చేరిన నాటి నుండి మతి తప్పి అయిన ఉండాలని వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కుల్ల యకాంతం బీ.ఆర్.ఎస్ నేత జీవన్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు,జలాల అంశంలో మీడియాతో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలను యాకాంతం ఖండించారు.ఈ సందర్భంగా శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నిన్నటి కాళేశ్వరం ఒక పనికి రాని ప్రాజెక్టుగా బహిరంగ ప్రకటనలు చేసిన జీవన్ రెడ్డి ఈ రోజు కేసీఆర్ సంకలో చేరగానే పునీతుడైనట్లు ప్రాజెక్టు పరమ పవిత్రమైనట్లు మాట్లాడడం ఆయన సిగ్గులేనితనానికి నిదర్శనమని దుయ్యబట్టారు.నువు ఈ వేదిక మీద ఉండి మాట్లాడిన ఎవరి మెప్పు కోసం మాట్లాడిన అంతిమంగా ప్రజలు నీ నాటకాలు చూస్తున్నారనే విషయాన్ని మరిచి సోయి తప్పిన వ్యాఖ్యలు చేస్తే రాజకీయంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా మరింత దిగజారడం ఖాయమని యాకాంతం విమర్శించారు.జీవన్ రెడ్డి ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డినీ కాళేశ్వరం అంశంలో మూర్ఖుడనీ మాట్లాడేముందు కాళేశ్వరం విషయంలో పెద్ద తోపని చెప్తున్న హరీష్ రావు అంత తోపైతే కేసీఆర్ అధికారంలో ఉండగానే కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎందుకు పక్కన పెట్టాడో చెప్పి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడాలని యాకాంతం సవాల్ చేశారు. రేవంత్ రెడ్డి స్థాయికి హరీష్ రావు , కెటిఆర్ చాలు ఐతే కేసీఆర్ వెంటనే ప్రతిపక్ష నేత హోదాకు రాజీనామా చేసి హరీష్, కెటిఆర్ లకు ఇప్పించాలని జీవన్ రెడ్డికి సూచించారు.పార్టీ మారగానే పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న జీవన్ రెడ్డి బీ.ఆర్.ఎస్ సాధారణ ఎన్నికల్లో ఓడిపోవడానికి కారణమే కాళేశ్వరం అనే విషయాన్ని గుర్తు పెట్టుకుని మాట్లాడాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం, ఎన్డీఆర్ఎస్ఏ కాళేశ్వరం పనికి రాదని చెబుతుంటే ఒక్క మాట అనలేని బీ.ఆర్.ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాకులు చెవాకులు పేలడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు.కాళేశ్వరం విషయంలోనే కాదు ఎ విషయంలో అయిన బీ.ఆర్.ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న చిల్లర ప్రకటనలు నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరనే విషయాన్ని జీవన్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ నేతలు గమనించపోతే రానున్న రోజుల్లో ఈ మాత్రం కూడా లేకుండా పార్టీ మొత్తం కనుమరుగు కావడం అవ్వడం ఖాయమని యాకాంతం హెచ్చరించారు.

# ఈ.వీ.ఎం గోదాము తనిఖీ





భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...

**జగిత్యాల, నేటిధాత్రి:** సాధారణ తనిఖీ లో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.



**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ....** ప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యవేక్షణలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యూహాలు సిద్ధం.. సభలో హోరాహోరీ ఖాయం!



డెస్క్, నేటిధాత్రి:
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు సమయం ఆసన్నమైంది. ఈ సమావేశాలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకోబోతున్నాయి. ఈ క్రమంలో ఎవరి వ్యూహాల్లో వారు ఉన్నారు. విపక్ష పార్టీలు కూడా తగిన వ్యూహాలతో సిద్ధమవుతున్నాయి. అధికార పార్టీ వేసే ఎత్తుగడలకు ధీటుగా నిలవాలని ఇండియా కూటమి సన్నద్ధమవుతోంది. సోమవారం నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత జరుగుతున్న సమావేశాలు కావడంతో ఈసారి హాట్‌హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

ఇక కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు కాంగ్రెస్ వ్యూహం సిద్ధం చేసింది. అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, విద్యా వ్యవస్థలో అవ్యవస్థలు, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు వంటి కీలక అంశాలపై మోదీ ప్రభుత్వాన్ని నిలదీయాలని నిర్ణయించింది. అలాగే నియోజకవర్గాల పునర్విభజన, మంత్రులు--ముఖ్యమంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. డీలిమిటేషన్‌పై అఖిలపక్ష భేటీ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

అయితే అధికార ఎన్డీయే పెద్దగా పట్టించుకోవడం లేదు. గత పార్లమెంట్ సమావేశాలకు ముందు కూడా ఇలాంటి డిమాండ్ వచ్చింది. అయినా కేంద్రం పెద్దగా స్పందించలేదు. పార్లమెంటులో చర్చించే ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించడం ఆనవాయితీగా ఉండేది. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని పక్కనపెట్టారు. అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయడం, చర్చించడం మోదీకి పెద్దగా ఇష్టం ఉండదని గత 12 ఏళ్లుగా చూస్తున్నామని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

ఇక జూలై 20 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమై వ్యూహాన్ని ఖరారు చేసుకుంది. రామ మందిర విరాళాల దుర్వినియోగం, ప్రశ్నాపత్రాల లీకులు, విద్యా వ్యవస్థలో క్షీణత, రాజ్యాంగ సంస్థల బలహీనత, రాజకీయ పార్టీల విభజన, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు, ఎథనాల్ మిశ్రమ ఇంధన విధానం, అటవీ నరికివేత, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల హక్కులపై దాడులు వంటి అంశాలపై మోదీ ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా డీలిమిటేషన్ బిల్లును మళ్లీ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ ఆరోపించారు. ఏప్రిల్ 17న ప్రభుత్వం రెండు మూడవ వంతు మెజారిటీ సాధించడంలో విఫలమైందని, ఇప్పుడు మరోసారి అదే బిల్లును తీసుకురావాలని చూస్తోందన్నారు. డీలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్ గతంలో ఎలా వ్యతిరేకించిందో ఇప్పటికీ అదే వైఖరి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే 30 రోజుల పాటు జైలులో ఉన్న మంత్రులు, ముఖ్యమంత్రులను పదవి నుంచి తొలగించే రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తామని వెల్లడించారు. వన్ నేషన్--వన్ ఎలక్షన్ అంశంపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)పై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు జైరాం రమేష్ తెలిపారు. అలాగే వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు, ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు, జాతీయ ఆహార భద్రత చట్టం--2013 సవరణలు వంటి బిల్లులను కూడా కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం తీసుకురానున్న శాసన కార్యక్రమాల్లో కాంగ్రెస్ మద్దతు ఇవ్వగల బిల్లు ఏదీ కనిపించడం లేదని వ్యాఖ్యానించారు.

మహిళా రిజర్వేషన్‌ను ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య ఆధారంగానే అమలు చేస్తే కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని జైరాం రమేష్ స్పష్టం చేశారు. అమిత్ షా రాజకీయ పార్టీలను చీల్చి రెండు మూడవ వంతు మెజారిటీ సాధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన ఆయన, అది రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి అవమానమని విమర్శించారు. అయితే బీజేపీకి లోక్‌సభలో రెండు మూడవ వంతు మెజారిటీ సాధ్యం కాదని ధీమా వ్యక్తం చేశారు.

పార్లమెంట్ సమావేశాలకు ముందు ఇండియా కూటమి సోమవారం వ్యూహ సమావేశం నిర్వహించనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఆదివారం అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశమై వర్షాకాల సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై చర్చించనుంది. జూలై 20 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13 వరకు కొనసాగే అవకాశం ఉంది.

ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులతో పాటు పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మరోవైపు నీట్ ప్రశ్నాపత్రాల లీక్, రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెరుగుతున్న చమురు ధరలు, భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి.

కేంద్రం కూడా తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న చందంగా వ్యవహరిస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా వాటిని పెద్దగా పట్టించుకోవడం లేదని, వాటిపై చర్చించి నిర్ణయం తీసుకునే చొరవ కూడా చూపడం లేదని ఆరోపిస్తున్నాయి.

మొత్తంగా ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు ప్రవేశపెడితే ఎలా నెగ్గుకు వస్తారన్నదే ఆసక్తిగా మారింది. మహిళా బిల్లును కలిపి పెడతారా అన్నది తెలియాల్సి ఉంది. అఖిలపక్ష సమావేశంలో చర్చించేందుకు ఎందుకనో మోదీ ఇష్టపడడం లేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పార్లమెంటులోనే చర్చించాలని ఆయన వ్యూహంగా ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# బిల్లుల పాస్ కోసం బీజేపీ వ్యూహం



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
గత పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులు వీగిపోవడంతో బీజేపీ మరింత పట్టుదలగా అడుగులు వేస్తోంది. బిల్లులను ఆమోదింపజేసుకోవడానికి ఇదే సరైన సమయమని కమలనాథులు భావిస్తున్నారు. అయితే చర్చల ద్వారా ఏకాభిప్రాయం సాధించేందుకు మాత్రం ఆ పార్టీ ముందుకు రావడం లేదు.

గత సెషన్‌లో బీజేపీ వ్యూహాత్మకంగా వ్యవహరించిందని అంతా భావించారు. కానీ ఓటింగ్ సమయంలో దానికి సరైన వ్యూహం లేదని తేలిపోయింది. ప్రతిపక్ష పార్టీలే ఒక రకంగా వ్యూహాత్మకంగా నిలిచి తమ పట్టును నిలబెట్టుకున్నాయి. దీంతో రాజ్యాంగ సవరణ బిల్లులకు అవసరమైన బలం లేక అవి వీగిపోయాయి. ఇప్పుడు మరోసారి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో బీజేపీ వ్యూహం ఫలిస్తుందా? లేదా? అన్న చర్చ సాగుతోంది. ఈ క్రమంలో లోక్‌సభ సీట్లను 2011 జనాభా లెక్కల ఆధారంగానే పెంచేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమోదింపజేయాలన్న పట్టుదలతో బీజేపీ నాయకత్వం పనిచేస్తోంది. రెండు మూడవ వంతు మెజారిటీ లేకపోవడంతో బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లు వీగిపోవడం అధికారపక్షానికి ఇబ్బందికరంగా మారింది. అనంతరం ప్రతిపక్షం మరింత దూకుడుగా వ్యవహరించింది.

ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 28 మంది లోక్‌సభ సభ్యుల్లో 20 మంది వేరుకుంపటి పెట్టుకొని అధికారపక్షానికి మద్దతు పలికారనే ప్రచారం జరిగింది. ఇండియా కూటమితో డీఎంకే తెగదెంపులు చేసుకుందనే రాజకీయ చర్చ కూడా సాగుతోంది. ఈ రెండు పరిణామాలను అనుకూలంగా మలచుకునే పనిలో బీజేపీ నాయకత్వం తలమునకలైందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

ఇదివరకు డీలిమిటేషన్ బిల్లులో సీట్ల పెంపు ప్రతిపాదన ఉన్నప్పటికీ దానికి స్పష్టమైన ప్రాతిపదిక లేదు. ఈసారి మాత్రం రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న సీట్లను 50 శాతం మేర పెంచుతామని, దానివల్ల లోక్‌సభలో ప్రాతినిధ్య నిష్పత్తి యథాతథంగా కొనసాగుతుందని భరోసా ఇచ్చేలా బిల్లులో స్పష్టత తీసుకురావడానికి బీజేపీ సమాయత్తమవుతోందని సమాచారం.

ఈ మార్పునకు ఇప్పటికే ఇండియా కూటమిలోని శరద్ పవార్ పార్టీ ఆకర్షితమైనట్లు ప్రచారం జరుగుతోంది. 50 శాతం సీట్లు పెంచే అంశాన్ని బిల్లులో స్పష్టంగా పొందుపరిస్తే మద్దతు ఇవ్వడానికి అభ్యంతరం లేదని ఆ పార్టీ వర్గాలు సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. డీఎంకే కూడా పూర్తిగా వ్యతిరేకించే అవకాశం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భాజపా నాయకత్వం ఈ అంశంపై అన్ని పార్టీలతో తెరవెనుక మంత్రాంగం నడుపుతున్నట్లు సమాచారం. ప్రధానంగా డీఎంకే, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గాలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. తృణమూల్‌లో చీలికలు, మరో పార్టీ ఇండియా కూటమికి దూరంగా ఉండడం వంటి పరిణామాలను అనుకూలంగా మలచుకుని మిగిలిన పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలను కమలనాథులు ముమ్మరం చేశారు.

ఇప్పటికే బీజేపీ అత్యున్నత నాయకత్వం ప్రధానమంత్రి నివాసంలో దీనిపై చర్చించి వ్యూహరచన చేసినట్లు సమాచారం. ప్రస్తుతం లోక్‌సభలో ఎన్డీయే కూటమికి 293 సీట్లు ఉన్నాయి. తృణమూల్ నుంచి విడిపోయినట్లు ప్రచారంలో ఉన్న 20 మంది, ఉద్ధవ్ ఠాక్రే శివసేన నుంచి బయటకు వచ్చిన ఆరుగురు ఎంపీలను కలిపితే ఆ సంఖ్య 319కు చేరుతుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. శరద్ పవార్ పార్టీకి చెందిన ఎనిమిది మంది మద్దతు లభిస్తే 327కు, డీఎంకే అండగా నిలిస్తే 349కు చేరుతుంది. రెండు మూడవ వంతు మెజారిటీ అయిన 360ను చేరుకోవడానికి మరో 11 మంది అవసరం అవుతారు.


వైఎస్సార్‌సీపీకి చెందిన నలుగురు, ఒక స్వతంత్ర సభ్యుడు మద్దతు పలికే అవకాశముందని ప్రచారం సాగుతోంది. అంటే ఇంకా ఆరుగురు సభ్యుల మద్దతు అవసరం అవుతుంది. ఒకవేళ డీఎంకే గైర్హాజరైతే సభ సంఖ్యాబలం 518కు తగ్గుతుంది. అప్పుడు హాజరైన సభ్యుల్లో 346 మంది మద్దతిస్తే సరిపోతుంది. సభలో మొత్తం 540 మంది సభ్యులు హాజరైతేనే రెండు మూడవ వంతు మెజారిటీకి 360 మంది అవసరం అవుతారు.


మొత్తంగా బీజేపీ వ్యూహం ఫలిస్తుందా? లేక బెడిసికొడుతుందా? అన్నది పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తేలనుంది.

# ఉప్పరపల్లి పరువు హత్యపై రాజకీయ మౌనం!

- భాస్కర్ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మార్పీఎస్ నాయకులు
- వర్ధన్నపేటలో అధికార, ప్రతిపక్ష నేతల తీరుపై ప్రశ్నల వర్షం

## -బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్.. స్పందించని ప్రజాప్రతినిధులపై ఆగ్రహం





వర్ధన్నపేట, నేటిధాత్రి:
వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు చిన్నపిల్లి భాస్కర్ కుల పరువు హత్య రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అత్యంత దారుణంగా జరిగిన ఈ ఘటనపై సామాజిక సంఘాలు, దళిత వర్గాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. హత్య జరిగి రోజులు గడుస్తున్నప్పటికీ బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు అధికార పార్టీ ప్రజాప్రతినిధులతో పాటు ప్రధాన ప్రతిపక్ష నాయకులు కూడా ముందుకు రాకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా మానవతా దృక్పథంతో స్పందించాల్సిన సమయంలో నాయకులు మౌనం పాటించడం బాధాకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

### దళితుల ఓట్లే కావాలా.. కష్టకాలంలో అండ అవసరం లేదా?

ఎన్నికల సమయంలో దళితుల ఇళ్లకు వెళ్లి మద్దతు కోరే రాజకీయ నాయకులు, అదే దళిత కుటుంబం విషాదంలో మునిగితే కనీసం పరామర్శించేందుకు కూడా ముందుకు రాకపోవడం పట్ల దళిత సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఎస్సీ రిజర్వు నియోజకవర్గంలో ఇంతటి దారుణ ఘటన జరిగినా ప్రజాప్రతినిధుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించకపోవడం దళిత సమాజాన్ని మరింత కలచివేసిందని వారు పేర్కొంటున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పడం రాజకీయాలకు అతీతమైన మానవతా బాధ్యత అని దళిత నాయకులు గుర్తు చేస్తున్నారు.

### ఎమ్మార్పీఎస్ అండగా.. భాస్కర్ కుటుంబానికి భరోసా

ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గోవింద్ నరేష్ మాదిగ, మంద కుమార్ మాదిగ శుక్రవారం ఉప్పరపల్లి గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భాస్కర్‌కు న్యాయం జరిగే వరకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా తోడుగా నిలుస్తామని, నిందితులకు కఠిన శిక్ష పడే వరకు పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.

### ప్రభుత్వం వెంటనే స్పందించాలి.. న్యాయం చేయాలి

భాస్కర్ హత్యను అత్యంత వేగంగా విచారించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం, ప్రభుత్వ ఉద్యోగం, భద్రత కల్పించడంతో పాటు ప్రత్యేక న్యాయ సహాయం అందించాలని కోరుతున్నాయి. ఇలాంటి పరువు హత్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకటించారు.

### రాజకీయ మౌనంపై పెరుగుతున్న ప్రశ్నలు

ఈ ఘటనలో అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ నాయకత్వం కూడా ఇప్పటివరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించకపోవడంపై స్థానికంగా చర్చ జరుగుతోంది. ప్రజా సమస్యలపై స్పందించాల్సిన ప్రజాప్రతినిధులు ఇలాంటి విషాద ఘటనల్లోనూ మౌనం పాటించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. బాధిత కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు అండగా నిలవాలని, దళితుల భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు ప్రకటించాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

# కేసులతో సంబంధం లేకుండా అసలైన ఉద్యమకారులను గుర్తించండి



- కేకే కమిటీని కోరిన ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్!
- త్యాగాలు మావైతే భోగాలు రాజకీయ నాయకులుకా?
- మా త్యాగానికి గుర్తింపునివ్వండి!
- తెలంగాణ తెచ్చిన సంతోషం కంటే మీరు ఇచ్చే పథకాలు గొప్పవి కాదు!
- ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ వెల్లలడి!

ఆత్మకూర్ (హనుమకొండ), నేటిధాత్రి:
కేసులతో సంబంధం లేకుండా మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులను అసలైన ఉద్యమకారులను గుర్తించాలని ప్రజా సంఘాల జెఏసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాదులోని అమర జ్యోతిలో ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కే కేశవరావు,కమిటీ సభ్యులు ప్రొఫెసర్ కోదండరామ్,రాములు నాయక్ ఆధ్వర్యంలో జరిపిన ఉమ్మడి వరంగల్ జిల్లా సంప్రదింపుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 ఏళుగా ఉద్యమకారులకు సరైన గుర్తింపు దక్కలేదని మా త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ స్వరాష్ట్రంలో రాజకీయ నాయకులు భోగాలు అనుభవిస్తున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని,మమ్మల్ని గుర్తించడం అంటే మేము చేసిన త్యాగాలను గుర్తించినట్లుగానే భావిస్తామని, తెలంగాణ తెచ్చిన సంతోషం కంటే ప్రభుత్వం ప్రకటించే పథకాలు మాకు గొప్పవి కావని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుంచు రాజేందర్,ఆంకేశ్వరపు రామ్ చందర్ రావు, చుంచు నరేష్,జన్ను రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు యువతకు పిలుపు



హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శనివారం (జూలై 18) హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న లిలి'యువ సంగ్రామ సదస్సు'లిలికు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర విద్యార్థులు, యువతకు పిలుపునిచ్చారు. ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సును అడ్డుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించినా, ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెడుతూ గౌరవ హైకోర్టు అనుమతి ఇవ్వడం స్వాగతించదగ్గ పరిణామమని ఆయన పేర్కొన్నారు.

### ప్రజాస్వామ్య హక్కులకు హైకోర్టు అండ

సదస్సును అడ్డుకునేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నిందని ఆరోపించిన ఎంపీ వద్దిరాజు, న్యాయస్థానం జోక్యంతో ప్రజాస్వామ్య హక్కులు పరిరక్షించబడినట్లు తెలిపారు. అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు.

### ఉదయం 10 గంటలకల్లా చేరాలి

కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలులో వైఫల్యం, విద్యార్థులు--నిరుద్యోగుల సమస్యలు, యువత భవిష్యత్తుపై చర్చించే ఈ సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు, యువజనులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉదయం 10 గంటలకల్లా సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకుని భారీ విజయవంతం చేయాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.

# భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి చేరింది. భారత రైల్వే చరిత్రలో నూతన శకం ఆరంభమైందనే చెప్పాలి. రైల్వే రంగంలో పర్యావరణహిత విధానాలను ప్రవేశపెట్టే దిశగా కీలక ముందడుగు పడింది. దేశంలోనే తొలిసారిగా హైడ్రోజన్‌తో నడిచే రైలు శుక్రవారం పట్టాలెక్కింది.

హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. హరియాణాలోని జింద్--సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలు ప్రయాణించనుంది. ఉత్తర రైల్వేలో ప్రయోగాత్మక ప్రాజెక్టుగా దీనిని ప్రవేశపెట్టారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సాంకేతికతను రైల్వేలో వినియోగిస్తున్నారు. హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి రైలును నడిపే ఈ సాంకేతికతను డీజిల్ రైళ్లకు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్టులో హైడ్రోజన్ నిల్వ, ఇంధనం నింపే ప్రత్యేక సదుపాయాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో భారత్ చేరడం గర్వకారణం. స్వచ్ఛమైన, సుస్థిర సాంకేతికతను రైల్వే రంగంలో విస్తరించేందుకు ఇది కీలక అడుగుగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.

హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో ఇప్పుడు భారత్ కూడా చేరింది. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే రానున్న కాలంలో మరిన్ని మార్గాల్లో ఈ సేవలను విస్తరించే అవకాశాలున్నాయి. ఇది రైల్వే రంగంలో కాలుష్య నియంత్రణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, స్వచ్ఛ ఇంధన వినియోగానికి కొత్త దిశను చూపనుంది.

జర్మనీ, జపాన్, చైనా, అమెరికా వంటి దేశాలు ఇప్పటికే హైడ్రోజన్ ఆధారిత రైలు సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నాయి. ప్రపంచంలోనే తొలి హైడ్రోజన్ ప్రయాణికుల రైలును జర్మనీ ప్రవేశపెట్టింది. అల్‌స్టోమ్ కొరాడియా ఐలింట్ రైలు ఒకసారి ఇంధనం నింపితే సుదీర్ఘ దూరం ప్రయాణించే సామర్థ్యాన్ని ప్రదర్శించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో కూడా హైడ్రోజన్ రైలు సేవలు ప్రారంభమయ్యాయి. జపాన్ 2027 నాటికి తొలి హైడ్రోజన్ హైబ్రిడ్ రైలును అందుబాటులోకి తీసుకురావాలని సన్నాహాలు చేస్తోంది.

దేశంలో ప్రారంభమైన ఈ హైడ్రోజన్ రైలు తొలుత ఉత్తర రైల్వే పరిధిలోని జింద్--సోనిపట్ సెక్షన్‌లో నడుస్తుంది. మొత్తం 89 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. మధ్యలో 12 స్టేషన్లలో ఆగుతుంది. 10 కోచ్‌లతో ఈ రైలును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందులో సుమారు 2,600 మంది ప్రయాణించవచ్చు. త్వరలోనే కల్కా--శిమ్లా వంటి వారసత్వ రైల్వే మార్గంలో కూడా హైడ్రోజన్ సాంకేతికతను వినియోగంలోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు.

ప్రస్తుతం దేశంలో నడుస్తున్న విద్యుత్ రైళ్లు పైభాగంలోని విద్యుత్ తీగల నుంచి శక్తిని పొందుతాయి. డీజిల్ రైళ్లు ఇంధనాన్ని దహనం చేసి యాంత్రిక శక్తిని ఉత్పత్తి చేస్తాయి. అయితే హైడ్రోజన్ రైలు సొంతంగానే విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటుంది. దీని కోసం రైల్లో ప్రోటాన్ ఎక్స్ఛేంజ్ మెంబ్రేన్ ఫ్యూయల్ సెల్ అనే ప్రత్యేక వ్యవస్థ ఉంటుంది.

ప్రపంచవ్యాప్తంగా హైడ్రోజన్ రైళ్లు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. జర్మనీ తొలిసారిగా ఈ సాంకేతికతను ప్రవేశపెట్టగా, ఫ్రాన్స్, ఇటలీ, చైనా, జపాన్ వంటి దేశాలు ప్రయోగాత్మకంగా లేదా పరిమిత స్థాయిలో వినియోగిస్తున్నాయి.

1,200 కిలోవాట్ల సామర్థ్యం గల ఫ్యూయల్ సెల్‌లో హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రసాయన చర్య జరిగి విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. హైడ్రోజన్‌ను ప్రత్యేక ట్యాంకుల్లో నిల్వ చేస్తారు. ఆక్సిజన్‌ను పరిసర గాలి నుంచి సేకరిస్తుంది. ఈ విద్యుత్ రైలులోని ట్రాక్షన్ మోటార్లకు చేరి చక్రాలను నడిపిస్తుంది.

ఈ రైలు ప్రొపల్షన్ వ్యవస్థ సామర్థ్యం 3,200 హెచ్‌పీ. దీంతో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా ఇది నిలిచింది. గంటకు 75 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ రైలు పూర్తిగా పర్యావరణహితమైనది. ఈ ప్రక్రియలో నీటి ఆవిరి, వేడి మాత్రమే ఉప ఉత్పత్తులుగా వెలువడతాయి. దహన ప్రక్రియ లేకపోవడంతో హానికరమైన పొగ, కార్బన్ ఉద్గారాలు విడుదల కావు. శబ్ద కాలుష్యం కూడా చాలా తక్కువగా ఉంటుంది. రైల్లో ఏర్పాటు చేసిన నిరంతర వెంటిలేషన్ వ్యవస్థ వల్ల గాలి నిరంతరం బయటకు వెళ్లేలా ఉంటుంది. ఒకవేళ హైడ్రోజన్ లీకేజీ జరిగినా అది వెంటనే గాల్లో కలిసిపోతుంది. ప్రమాద సూచనలు గుర్తించిన వెంటనే ఆటోమేటిక్ షట్‌డౌన్ వ్యవస్థ హైడ్రోజన్ సరఫరాను నిలిపివేస్తుంది.

ఈ రైల్లో బహుళ స్థాయి భద్రతా వ్యవస్థలను ఏర్పాటు చేశారు. హైడ్రోజన్ లీకేజీ, వేడి, మంటలు, పొగ వంటి ప్రమాదాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే సెన్సర్లు అమర్చారు. ఏదైనా సమస్య తలెత్తితే క్షణాల్లోనే హెచ్చరికలు జారీ చేస్తాయి.

భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ లోకో పైలట్ క్యాబిన్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. లోకో పైలట్ ఎదుట ఉన్న డిజిటల్ స్క్రీన్ ద్వారా రైలు పనితీరుకు సంబంధించిన అన్ని వివరాలు ఎప్పటికప్పుడు కనిపించేలా ఏర్పాటు చేశారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999